

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-11-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 296 పేజీలు: 12 వెల: 8.00



26న 'మహా' సిఎం ప్రమాణ స్వీకారం 9

15 రాష్ట్రాల ఉప ఎన్నికల్లో ఎన్డీయేదే హవా 11


## అన్న మెజారిటీని బ్రేక్ చేసిన ప్రియాంక

### వయనాడ్‌లో 4.08 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపు



**వాయనాడు, నవంబరు 23:** ఎన్నికల రాజకీయాల్లోకి ప్రవేశించి అరంగేట్రంలోనే అపూర్వ విజయం సాధించి ప్రియాంక గాంధీ వాద్రా పార్లమెంటులోకి అడుగుపెడుతున్నారు. గాంధీనెహ్రూ కుటుంబం వారసురాలిగా రాజకీయాలకు పరిచయమైన ప్రియాంక తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేసి ఘనవిజయం సాధించారు. నానమ్మ ఇందిరాగాంధీ పోలికలతో నేత చీరల్లోప్రచారకర్తగా ప్రారంభించిన ఆమె రాజకీయ ప్రయాణం

>>2



## ఏక్‌హైతో సేఫ్‌హై

### అదే ఇపుడు దేశంలో మహామంత్రం

### బిజెపి నేతల సంబురాల సభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబరు 23:** దేశవ్యాప్తంగా ఇపుడు మహామంత్రంగా ఏక్‌హైతో సేఫ్‌హై నినాదం పనిచేస్తోందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మహారాష్ట్రలో బిజెపి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో బిజెపి కేంద్ర కార్యాలయంలో జరిగిన ఆనందోత్సాహాల సభకు మోడీ హాజరయ్యారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా అధ్యక్షతన జరిగిన ఈ సభలోమోడీ మాట్లాడుతూ మహారాష్ట్రలో అభివృద్ధి, సుపరిపాలన, నిజమైనసామాజిక న్యాయమే

>>2

# ఎవరిది వారికే



## మహాయుతికే మళ్లీ 'మహా' పట్టం

### మూడింట రెండు వంతుల మెజారిటీతో ఎన్డీయే కూటమి మహా ప్రభంజనం

**బిజెపికి అత్యధికంగా 132 సీట్లు, రెండు, మూడు స్థానాల్లో షిండే శివసేన, అజిత్ ఎన్సీపి.. కాంగ్రెస్ 10 సీట్లకే పరిమితం**

| మహారాష్ట్ర | 288 |
|---|---|
| మహాయుతి | 235 |
| మహావికాస్ అఘాడి | 49 |
| ఇతరులు | 4 |

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో అందరి ఎగ్జిట్‌పోల్స్ అంచనాలకు అనుగుణంగానే మహాయుతి హవా చాటిచెప్పింది. కూటమిలోని అన్ని పార్టీలకంటే బిజెపిఅత్యధిక స్థానాలు గెలిచింది.మొత్తం 288 స్థానాలకుగాను మహారాష్ట్రలో బిజెపి ఆద్వర్యంలోని

>>2



## గిరిజన కోట సోరెన్‌దే

### 56 స్థానాలతో మెజార్టీ మార్కు దాటిన జెఎంఎం కూటమి.. బిజెపి 24 సీట్లకే పరిమితం

### ఎగ్జిట్ పోల్స్‌ను తారుమారు చేసిన ఫలితాలు

**రాంచి, నవంబరు 23:** గిరిజన కోటలో మళ్లీ జార్ఖండ్‌ముక్తిమోర్చా అధినేత జయకేతనం ఎగురవేసారు. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలున్న జార్ఖండ్ రాష్ట్రంలో రెండు విడతలుగా జరిగిన ఎన్నికల్లో జెఎంఎం కూటమి 56 స్థానాల్లో గెలిచి మ్యాజిక్‌మార్కునుసైతం దాటేసింది. బిజెపి కేవలం 24 స్థానాలకే పరిమితం కాగా ఇతరులు ఒక్కస్థానంలో మాత్రమే గెలిచారు. ఎన్నికలకుముందు ఈడీకేసులతో అరెస్టు అయి తర్వాత బెయిల్‌పై వచ్చి మళ్లీ సీఎం పగ్గాలుచేపట్టిన జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్ రాష్ట్రంపై తన పట్టును మరోసారి నిరూపించారు. ఈడీ కేసులు అరెస్టులు తిరుగుబాట్లు, ప్రత్యర్థుల వ్యూహాలు వంటి అనేక సవాళ్లు ఎదుర్కొన్న జెఎంఎం ఎగ్జిట్‌పోల్ అంచనాలను తల్లకిందులుచేసూనత సూపర్‌హిట్‌కొట్టింది. హేమంత్, కల్పనాల జోడీ అనూహ్య విజయం సాధించింది. భాగస్వామ్య ప్రధాన పార్టీ కాంగ్రెస్ ఆశించిన మద్దతు ఇవ్వకున్నా సంక్షేమపథకాలు, ఆదివాసి సెంటిమెంట్‌పైనే విశ్వాసం పెంచుకున్న సోరెన్‌ప్రభుత్వం అనుకూల ఫలితాలుసాధించింది. హేమంత్‌అరెస్టును రాజకీయ ప్రేరేపితచర్యగా ఆరోపించి విజయం సాధించింది. ఆదివాసి సెంటిమెంట్ తనవైపునకు తిప్పుకోవడంతోపాటు మహిళలకు నెలనెలా వెయ్యిరూపాయలు ఇచ్చే ముఖ్యమంత్రి మైయ్యాసమ్మాన్‌యోజన భారీ లాభం చేకూర్చింది. ఈ మొత్తం 2500కు పెంచుతామని సోరెన్‌ప్రకటించింది. సర్నాను ప్రత్యేక మతంగా గుర్తించాలని కేంద్రానికి లేఖరాయడం కూడా కలిసొచ్చింది.

| జార్ఖండ్ | 81 |
|---|---|
| జెఎంఎం + కాంగ్రెస్ | 56 |
| బిజెపి కూటమి | 24 |
| ఇతరులు | 1 |

>>2

# స్వర్ణాంధ్రకు 10 సూత్రాలు

**• రాష్ట్రాన్ని పేదరిక రహితం చేస్తాం • సమ్మిళిత వృద్ధిరేటు, ఉపాధి కల్పన, మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం • కొత్త విజన్‌తో ప్రజలను ముందుకు నడిపిస్తాం • రైతు సంక్షేమమే లక్ష్యం: సిఎం చంద్రబాబు**

**విజయవాడ,నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్రప్రదేశ్-2047 కోసం పది సూత్రాలతో విజన్ రూపొందించామని సిఎం చంద్రబాబు తెలిపారు. పది సూత్రాలపైనే ఎకానమీ, సర్వీసెస్, భవిష్యత్తు ఆధారపడుతుందన్న సిఎం పేదరిక నిర్మూలన, సమ్మిళిత వృద్ధిరేటు, ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ, మానవ వనరుల వృద్ధి, నీటి వనరుల వృద్ధితోపాటు అగ్రిటెక్, ఉత్తమ లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధన వనరుల పెంపు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. "ఎక్స్" వేదికగా పేదరికం లేని రాష్ట్రం కోసం తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. డీప్ టెక్, స్వచ్ఛ ఆంధ్ర, ఉత్పత్తి పెంపుపై దృష్టి పెట్టామన్న సిఎం నిర్దిష్ట కాలపరిమితిలో పేదరిక నిర్మూలనకు చర్యలు చేపడతామని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాలను దూరదృష్టితో ఆలోచిస్తుంది. ఇప్పటి వరకు 5 సార్లు ఈ విజన్ డాక్యుమెంట్‌పై పారిశ్రామిక వేత్తలు, ప్రజలతో మాట్లాడాం. త్వరలోనే దీన్ని ప్రారంభిస్తాం. 464 మండలాలు, 106 మున్సిపాలిటీలు, 1.18 కోట్ల మంది ప్రజలతోమాట్లాడి, 10,078 సమావేశాలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, విద్యార్థులను అందరినీ భాగస్వాములను చేశాం. మొత్తంగా 17 లక్షల మంది విజన్‌కు వారి అభిప్రాయాలు తెలిపారు. అందులో 56 శాతం మంది మహిళలు స్పందించారు. 28 శాతం మంది విద్యార్థులు, యువత, 17 శాతం రైతులు, 5 శాతం సీనియర్ సిటిజన్స్ సూచనలు ఇచ్చారు. దేశంలో ఎన్నో విజన్లు తయారు చేశారు గానీ 17 లక్షల మంది భాగస్వాములు కావడం ఇదేప్రథమం. 10 ప్రధాన సూత్రాలతో ముందుకెళ్తున్నాం. దీనిపైనే మన ఆర్థికవ్యవస్థ, భవిష్యత్ ఆధారపడి ఉంది. పేదరిక నిర్మూలన, ఉద్యోగాలు, స్కిల్స్ మానవ వనరుల అభివృద్ధి, నీటి సంరక్షణ, వ్యవసాయంలో టెక్నాలజీ, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, విద్యుత్‌ఇంధనాల ఖర్చు తగ్గింపు, ఉత్పత్తిని పెంచడం, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్నాలజీ సూత్రాలతో ముందుకెళ్తున్నాం. పేదరిక నిర్మూలనకు ఏంచేయాలో ఆలోచిస్తున్నాం. 1వ తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పించడమే ఈ విజన్ ప్రకారం బాధ్యత తీసుకుంటాం. మానవ వనరుల అభి వృద్ధి జరగాలి. అందరికీ తిండి పెట్టే రైతులు కష్టాల్లో ఉన్నారు. రైతుల పెట్టుబడి వ్యయం తగ్గిస్తాం. అందరిలో గౌరవంగా ఉండేలా చేస్తాం. టెక్నాలజీ ప్రోత్సహించి రైతులను ఆదుకుంటాం. గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్‌లో మన దేశం చేసే వ్యయం 14 శాతంగా ఉంది. భవిష్యత్తులో పెట్రోల్, డీజల్ వాడకం తగ్గుతుంది. ఎలక్ట్రిక్ వెహికల్ వినియోగం పెరుగుతుంది. మన ఉత్పత్తులకు బ్రాండ్ లేకపోవడం వల్ల అదనపు ఆదాయం రావడం లేదు. ఏపీలో తయారయ్యే ప్రతి వస్తువుకు బ్రాండ్ తీసుకొస్తాం. డిసెంబరు 1 నుంచి నేను కూడా గేర్ మార్చుతా. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఉపయోగించుకుని చరిత్ర సృష్టించాలి. మనం స్వర్ణాంధ్ర 2047 నినాదంతో ముందుకెళ్లాలని అన్నారు. ఎమ్మెల్యేలపై బాధ్యత ఉందని, నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలని సూచించారు. 2047 నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలని తెలిపారు. ప్రజలకు సేవ చేస్తే ఏ నియోజకవర్గమైనా గెలిపిస్తారని చంద్రబాబు తెలిపారు.

మాజీ సిఎం జగన్ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు చేయనన్ని తప్పులు చేసారని చంద్రబాబు మండిపడ్డారు. వ్యవస్థలన్నీ పూర్తిగా విధ్వంసం అయ్యాయన్నారు. గతంలోనే విజన్ 2020 అని



తయారు చేసి పాలనలో అమలు చేశామని గుర్తు చేశారు. గడచిన ఐదేళ్లలో వైసీపీ చేసిన విధ్వంసం, అవినీతిని ఇప్పటికే చర్చించామని, ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్‌ను దెబ్బతీసేలా ప్రవర్తించారని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని ప్రస్తావించడానికికూడా ఇబ్బందికరమైన పరిస్థితిని కల్పించారని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోందని, మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తామనిచెప్పారు. మరొకరు ఇలాంటి తప్పులు

>>2

## ఘోర ప్రమాదం

# బస్సు, ఆటో ఢీకొని ఏడుగురు దుర్మరణం

### ఆరుగురికి తీవ్ర గాయాలు

### గార్లదిన్నె మండలంలో ఘటన

### మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

**గార్లదిన్నె, నవంబరు 23 ప్రభాతవార్త:** వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనాస్థలిలో ఇద్దరు మృతి చెందగా హాస్పిటల్‌కు తీసుకెళ్తుండగా మరో ఇద్దరు, చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటన అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తలగాసుపల్లె వద్ద చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.జిల్లాలోని కుట్లూరు మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన 12 మంది వ్యవసాయ కూలీలు ఆటోలో గార్లదిన్నె పని కోసం వచ్చారు. పని ముగించుకుని తిరిగి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మరో ఇద్దరు చికిత్స పొందుతూ మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.మృతులు తాతయ్య (55), చిననాగమ్మ (48), రామాంజనమ్మ (48), పెదనాగమ్మ (60), కొండమ్మ, జయరాముడు, చిననాగన్నగా గుర్తించారు. ఘటనాస్థలిని జిల్లా ఎస్పీ, డిఎస్పీ వెంకటేశ్వరులు పరిశీలించారు. ఆర్టీసీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు

>>2

## 'సత్యసాయి' సేవా ప్రస్థానం

# మానవాళికి ఆదర్శం

### గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసలు



వేదికపై మాట్లాడుతున్న గవర్నర్ అబ్దుల్‌నజీర్

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ పుట్టపర్తి సత్యసాయి మానవీయ సేవలు ప్రపంచ మానవాళికి ఆదర్శమని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. శనివారం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో సత్య సాయి బాబా 99వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా గవర్నర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్య సాయి సమాధిని దర్శించుకున్నారు. అనంతరం సాయి కుల్వంత్ హాలులో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. తొలుత సత్యసాయి మహా సమాధిని రాష్ట్ర గవర్నర్ సందర్శించి, సాయి కుల్వంత్ హాలులో వైభవోపేతంగా నిర్వహించిన బాబా 99వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. గవర్నర్‌తో పాటు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి, ఎమ్మెల్యేలు మడకశిర ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బిజెపి ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవఅని సత్యసాయి ఉద్బోధించారని, మన దేశం బహుళ విశ్వాసాలు గల గొప్ప సాంస్కృతి, సాంప్రదాయాలను కలిగి ఉందన్నారు. మానవాళిని సన్మార్గంలో నడిపించిన ఎందరో ఋషులు, మునులు, సూఫీలు, ఆచార్యులు సాధువులు ఉన్నారని, మన కాలంలో, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సుసంపన్నమైన భారతీయ సంస్కృతిని ప్రతిబింభిస్తూ, లక్షలాది మందిని సేవా మార్గంలో చైతన్యపరుస్తూ ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపిన ఒక అద్భుతమైన ఉదాహరణగా పేర్కొన్నారు. బాబా ఎప్పుడూ ఆధ్యాత్మికతను బోధించినా, ఏ కొత్త మతాన్ని బోధించలేదని, కానీ మతాల శాంతి మరియు సామరస్యాన్ని ప్రోత్సహించారన్నారు. సత్యసాయి ప్రేమధారు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం పూర్తయినట్లు తెలిపారని, మానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు వాతావరణ మార్పుపై బాధ్యతాయుతమైన సంస్థగా సత్యసాయి సెంట్రల్‌ట్రస్ట్, సేవా ఆర్గనైజేషన్, 'శ్రీ సత్య

>>2

## మరాఠా గడ్డపై

# 'పవన్ తుఫాన్'!

### ప్రచారం చేసిన అన్ని సీట్లలో ఎన్డీయె అభ్యర్థులు గెలుపు

### మహారాష్ట్రలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన డిప్యూటీ సిఎం



**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్త ప్రతినిధి:** మహారాష్ట్ర ఎన్నికల్లోనూ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సత్తా చాటారు. మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో బిజెపి తరుపున 5 నియోజకవర్గాల్లో ఆయన ప్రచారం చేశారు. పవన్ ప్రచారం చేసిన ప్రతి నియోజకవర్గంలోనూ బిజెపి విజయం సాధించింది. దీంతో పాటు రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల్లోనూ పవన్ భుజానికెత్తుకున్న సనాతన ధర్మ ప్రచారం ప్రభావం కనిపించింది. దీన్నిబట్టి ఆయన కేవలం తెలుగు ప్రజలకే పరిమితం కాదని తేలిపోయింది. పవన్ కళ్యాణ్ సనాతన వాదిగా యావత్భారతం ఆయన్ను గుండెల్లో పెట్టుకుందని చెప్పాలి. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల ప్రభావాన్ని బట్టి నార్త్‌లోనూ పవన్ హవా నడుస్తోందని.. శనివారం ఉదయం నుంచి సాయంత్రం దాకా జాతీయ మీడియా ఛానెళ్లల్లో చర్చించడం గమనార్హం. మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం వేళ బిజెపి ఏఒక్క అవకాశం వదులుకోలేదు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో ప్రచారం చేయించింది. ఆయన ప్రచారం చేసిన పూణే, బల్లార్ పూర్, షోలాపూర్, డెత్లూర్, లాతూర్ లలో బీజేపీ మహాయుతి అభ్యర్థులు విజయం సాధించారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి నేతృత్వంలోని మహాయుతి కూటమి బంపర్ మెజారిటీ సాధించడంవెనుక పవన్ కల్యాణ్ ప్రభావం ఉన్నట్లు జాతీయ మీడియాలో శనివారం రోజంతా కథనాలు, చర్చలు, విశ్లేషణలు జరిగాయి. పవన్ కల్యాణ్ ప్రచారం చేయడం ద్వారా 70 శాతం కాంగ్రెస్ బలమైన స్థానాలను ఎన్డీఏ ఖాతాలో పడేట్లు చేసారని విశ్లేషకులు చెప్పుకొచ్చారు. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకే దశ ఎన్నికల పోలింగ్ జరుగగా అధికార మహాయుతి కూటమి బీజేపీ, శివసేన,

>>2

## వైఎస్సార్సీకి ఎమ్మెల్సీ వెంకట రమణ రాజీనామా

**విజయవాడ నవంబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీకి మరోషాక్ తగిలింది. ఇప్పటికే పలువురు ముఖ్యనేతలు ఆ పార్టీని వీడగా తాజాగా కైకలూరుకు చెందిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పదవితో పాటు ఆ పార్టీక గుడ్‌బై చెబుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామా లేఖను శాసన మండలి ఛైర్మన్ మోసేనురాజుకు పంపించారు. గతంలో తెలుగుదేశం పార్టీలో కొనసాగిన జయమంగళ వెంకరమణ, ఎన్నికలకు కొద్దిరోజు ముందు వైకాపాలో చేరారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీ ఘోర పరాజయం తర్వాత పార్టీకి ఆయన అంటీ ముట్టనట్లు ఉన్నారు. ఈ క్రమంలో జయమంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. గతంలో టిడిపి తరపున జయమంగళ వెంకటరమణ ఎంఎల్ఏగా గెలుపొందారు. ఈ ఏడాది సార్వత్రిన ఎన్నికలకు ముందు ఆయన వైకాంగ్రెస్‌పార్టీలో చేరి ఎంఎల్‌సీగా గెలిచారు.ఇప్పుడా పదవికి రాజీనామా చేసి.సొంత గూడి టిడిపిలో చేరారు.

## రెవెన్యూ, దేవాదాయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరిక

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రెవెన్యూ, పంచాయతీ, దేవాదాయ శాఖల పరిధిలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలతోపాటు బలవంతపు భూసేకరణ ఘటనలపై తనకు చాలా ఫిర్యాదులు అందుతున్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. బాధితులు, సంబంధిత శాఖలనుంచి ఇలాంటి ఫిర్యాదులు అందిన వెంటనే పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని ఈ మేరకు ఎక్స్(ట్విటరు)లో ఓ పోస్ట్ చేశారు. తనకు వచ్చిన ఫిర్యాదుల్లో గణనీయమైన సంఖ్యలో కాకినాడతో పాటు ఏపీలోని ఇతర ప్రాంతాలనుంచి వచ్చాయని అన్నారు. అన్నిజిల్లాలకలెక్టర్లు, కాకినాడ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలనికోరారు. ఈ నివేదికలకు ప్రాధాన్యమిచ్చి కఠినచర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లు, ఎస్పీలను కోరారు. తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పరిపాలన నాలుగు దశాబ్దాల నాటి ఫ్రేమ్‌వర్క్‌ను సమగ్రంగా మార్చేలా ఉంటుందని పవన్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ గ్రాబింగ్ (నిషేధం) చట్టాన్ని తెచ్చిందని తెలిపారు. ఈ కొత్త చట్టంలో కఠినమైన జరిమానాలు, బాధితులకు పరిహారం, ప్రభుత్వ భూములరక్షణ, ప్రత్యేక కోర్టుల ఏర్పాటు, నివారణ చర్యలు, మెరుగైన భూ రికార్డులు, టైటిల్ వెరిఫికేషన్, సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ ఉంటాయని అన్నారు.

24-11pg2exHMNWJQE.qxd:24-11pg2exHMNWJQE.qxd 01/01/01 10:48 AM Page 1





బిజెపి కూటమి విజయానంతరం శనివారం థానేలో విజయకేతనం చూపుతున్న సిఎం ఏక్‌నాథ్ షిండే

# మళ్లీ 'మహా' పట్టం

>> మహాయుతి కూటమి 234 స్థానాలు గెలుచుకుని ప్రభుత్వం ఏర్పాటుచేసే మ్యాజిక్‌మార్కు 145 స్థానాలను దాటేసింది. వాటిలో 132 స్థానాల్లో బిజెపి గెలుపుసాధించింది. షిండే శివసేన 57 స్థానాల్లో గెలిస్తే అజిత్‌పవార్ ఎన్సీపీ 41స్థానాల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటుదిశగా కదిలాయి. గత పార్లమెంటు ఎన్నికల్లో శరద్‌పవార్ కూటమి ఎంవిఎకు అత్యధిక స్థానాలు కట్టబెట్టిన మరాఠా ప్రజలు ఈసారి ఆదరించలేదు. అదేవిధంగా శివసేన థాకరేకు కూడా మొండిచెయ్యిచూపించారు. ఉద్ధవ్‌థాకరే సేన కేవలం 20 స్థానాలకే సరిపెట్టుకుంది. కాంగ్రెస్ పార్టీకి 16 స్థానాలు మాత్రమే లభించాయి. శరద్‌పవార్ నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీకి 10స్థానాలు లభించాయి. సమాజ్‌వాదిపార్టీకి రెండు,జనసురాజ్యశక్తిజెఎస్‌ఎస్ పార్టీకి రెండు, రాష్ట్రీయ యువ స్వాభిమాన్ పార్టీకి ఒకస్థానం చొప్పున లభించాయి. ఇవన్నీ కూడా బిజెపి మహాయుతికి మద్దతు పలికే పార్టీలుగానే గెలిచాయి. అలాగే మజ్లిస్ పార్టీ ఒకస్థానం, సిపిఐ ఒకస్థానం, రాజర్షి షాహువికాస్ అగాఢి ఒకస్థానంలో గెలిస్తే స్వతంత్రులు నాలుగుస్థానాలకే పరిమితం అయ్యారు. మొత్తం 288 స్థానాల్లో బిజెపి కూటమి 234 స్థానాలు సాధించింది. ఇక శివసేన థాకరే ఆధ్వర్యంలోనిమహా వికాస్ అగాఢి 52 స్థానాలకే పరిమితం అయింది. రాజ్‌థాకరే స్థాపించిన ఎంఎన్‌ఎస్ ఒక్కస్థానంలో కూడా గెలవలేకపోయింది. స్వతంత్రులు నలుగురు గెలిచారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎంవిఎ కూటమికి అత్యధిక స్థానాలు కట్టబెట్టిన మహారాష్ట్ర ఓటర్లు ఈసారి దేవేంద్రఫడ్నవిస్ ఆద్వర్యంలోని మహాయుతికే పట్టం కట్టారు.

అయితే శివసేనను చీల్చి మరోసారి తన పట్టునునిరూపించుకున్న షిండే మెజార్టీస్థానాలు దక్కించుకోగలిగారు. అలాగే అజిత్‌పవార్‌సైతం తాను అనుకున్న లక్ష్యాలు సాధించడంతో ఇపుడు మహారాష్ట్ర సీఎం రేసులో ఈ ముగ్గురునేతలున్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ రానురాను పతనావస్థకు చేరుకుంటున్నది. రాష్ట్రం ఆవిర్భవించినప్పటినుంచి ఇప్పటివరకూ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేయలేకపోయింది. శరద్‌పవార్ సాయంతోనే ప్రభుత్వం ఏర్పాటుచేస్తూ వచ్చింది. ఇపుడు పవార్ ప్రాభవం కూడా మహారాష్ట్రలోమసకబారుతోంది.

# గిరిజన కోట సోరెన్‌దే

>> సోరెన్ దంపతులిద్దరూ రాష్ట్రంలోసుమారు 200కిపైగా సభల్లో ప్రచారంచేసారు. బంటీ ఔర్ బబ్లీగా పేరుపొందిన వీరి జోడీ రాష్ట్రరాజకీయాల్లో ప్రధాన ఆకర్షణగా మారింది. 81స్థానాల్లో 43 చోట్లపోటీ చేసిన జెఎంఎం 33 స్థానాల్లో విజయం సాధించింది. 30చోట్ల పోటీచేసిన కాంగ్రెస్ 16 స్థానా లకే పరిమితం అయింది. ఆర్జెడి,సిపిఐఎంఎల్ పార్టీలు అంతగానెగ్గుకు రాలేకపోయాయి. సోరెన్ అరెస్టు తర్వాత బెయిల్‌పై విడుదలయి వచ్చినతర్వాత సీఎంగా ఉన్న చంపయిసోరెన్ రాజీనామాచేయడంతో తీవ్ర అసంతృప్తికి లోనయి బిజెపిలో చేరారు. హేమంత్ వదిన సీతా సోరెన్ కూడా కాషాయ కండువా కప్పుకోవడం జెఎంఎంకు ఎదురుదెబ్బగా మిగిలింది. ఆదివాసీ ప్రాంతాల్లో చంపయికి ఉన్న ప్రజాదరణ ఆవర్గం ఓట్లను చీలుస్తుందని జెఎంఎం కాంగ్రెస్‌కూటమికి విఘాతం కలుగుతుందని భావించినా ఫలితాలు ప్రతికూలంగా రావడం విశేషం. మొత్తం రాష్ట్రంగా ఆవిర్భవించినప్పటినుంచి రాజకీయ అస్థిరతకు కేరాఫ్‌గా నిలిచిన జార్ఖండ్‌లోమరోసారి స్పష్టమైన మెజార్టీసాధించి సుస్థిర పాలన అందించేది మేమే అని జార్ఖండ్‌ముక్తిమోర్చా అధినేత ప్రజలకు చాటిచెప్పారు.

# ఏక్‌హైతో సేఫ్‌హై

>> గెలిచాయని అబద్ధాలు మోసం ఘోరంగా ఓడిపోయాయయన్నారు. మహారాష్ట్ర అన్ని రికార్డులను బ్రేక్‌చేసిందన్న ప్రధానిమోడీ గత 50 ఏళ్లలో ఏపార్టీకానీ ఎన్నికల ముందు ఏర్పాటయిన కూటమిగాని ఇంతటిఘన విజయం సాధించలేదన్నారు. వరుసగామూడుసార్లు బిజెపి అధికారం అందించిన ఆరోరాష్ట్రంగా మహారాష్ట్ర నిలిచిందని తెలిపారు. హర్యానా ఎన్నికల తర్వాత మహారాష్ట్రనుంచి వచ్చిన అతిపెద్ద సందేశం ఐక్యతేనని పేర్కొన్నారు. ఐక్యంగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం అనేదే ఇపుడు దేశానికి మహామంత్రంగా పనిచేస్తోందన్నారు. కాంగ్రెస్ అర్బన్ నక్సలిజం దేశానికి సవాలుగా మారిందని, దాని రిమోట్ కంట్రోల్ దేశం వెలుపల ఉందని విమర్శించారు. అధికారం కోసం దురాశతో కులతత్వం అనే విషాన్ని వ్యాపింపచేస్తోందని మండిపడ్డారు. మహారాష్ట్రలో అస్థిరతను సృష్టించేందుకు యత్నించిన ద్రోహానికి పాల్పడిన కొందరిని ఓటర్లే శిక్షించారని ప్రధాని అన్నారు. దేశానికి ప్రథమ స్థానం ఇచ్చేవారితోనే తప్ప కుర్చీకి ప్రాధాన్యం ఇచ్చే వాళ్లతో ఓటర్లు ఉండరని గుర్తుచేసారు. దేశ ప్రజల ఆకాంక్షలు ఇండియా కూటమికి అర్థం కాలేదన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ మాత్రమేప్రజలకు ఆమోదనీయమైందని, ప్రపంచంలోని ఏశక్తి 370వ అధికరణం పునరుద్ధరించలేదని వక్కాణించారు. కాంగ్రెస్ ప్రకాశం తగ్గిపోతోందని, సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేయలేని స్థితిలో ఉందన్నారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు వక్ఫ్‌బోర్డే ప్రత్యక్ష నిదర్శనం అన్నారు.

# అన్న మెజారిటీని బ్రేక్ చేసిన ప్రియాంక

>> అప్రతిహతంగా కొనసాగింది. వాయనాడులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన ఆమె తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64 లక్షల మెజార్టీనిసైతం అధిగమించి రికార్డుసాధించారు. వాయనాడు ఉప ఎన్నికల్లో ఎంతో ధృఢవిశ్వాసంతోముందుకు దూసుకునిపోయారు. తన నానమ్మ ఇందిరాగాంధీ లాగనే అట్టడుగు ప్రజలతో సంభాషిస్తూ వారితో మమేకం అయ్యారు. అందుకే వాయనాడుప్రజలు ఆమెకు అపూర్వ విజయం అందించారు. తన సమీప ప్రత్యర్థి సిపిఐ అభ్యర్థి సత్యన్ మెకూఏరిపై 4,08,036 ఓట్ల ఆధిక్యంతో ఆమె భారీ విజయం సొంతంచేసుకున్నారు. అతిక్లిష్టమైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపంలా వెలుగులు పంచారు. పార్టీ కార్యకర్తలకు చుక్కానిలా నిలిచారు. తల్లిసోనియా సోదరుడు రాహుల్‌తోపాటు పార్టీ దిగ్గజాలకు అండగా నిలిచారు. భారత్‌జోడోయాత్ర, వివిధ రాష్ట్రాల పార్లమెంటు ఎన్నికల్లో ప్రియాంక గాంధీ పాత్ర కాంగ్రెస్ పార్టీకి జీవం పోసిందనే చెప్పాలి. ఇపుడు ఇక పార్లమెంటులో వాయనాడు ప్రజల గొంతుకనే ఉంటానని ప్రియాంక ప్రకటించారు. తల్లి సోనియా గాంధీతోకలిసి తమిళనాడులోని ఎన్నికల ప్రచారంనుంచి తన రాజకీయ జీవితం ప్రారంభించారు. ఆనాడు తమిళంలో అందరూ కాంగ్రెస్‌కు ఓటేయండి అంటూ తమిళంలో చెప్పి అందరినీ ఆకర్షించారు.

# 'మహా'ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు హర్షం

**విజయవాడ నవంబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై సిఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఘనవిజయం దిశగా దూసుకెళ్తున్న మహా యుతి కూటమికి ఆయన శుభాకాం క్షలు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, మహా రాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ శిందే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు ఆయన ఫోన్ చేశారు. ఎన్నికల్లో ప్రజలు అపూర్వవిజయం కట్టబెడు తున్నారంటూ శుభాకాంక్షలు చెప్పారు. మహాయుతి కూటమి అధికారంలోకి రావడం ఖాయం కావడంతో చంద్రబాబు శుభాకాం క్షలు తెలిపారు.

# భారీ వర్షసూచన

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీ వర్షాలు పొంచి ఉన్నాయి, తాజాగా రాష్ట్రానికి మరోసారి వర్ష సూచన వెలువడింది. తూర్పు హిందూ మహాసము ద్రాన్ని ఆనుకుని ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇదిపశ్చిమవాయవ్య దిశగా పయనిస్తూ... దక్షిణ బంగాళా ఖాతంలోకి ప్రవేశించి ఈ నెల 25న వాయు గుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడిం చింది. అనంతరం.. వాయవ్య దిశగా కదులుతూ తమిళనాడు, శ్రీలంక తీరాలకు చేరువగా వెళుతుందని వివరించింది. దీని ప్రభావంతో ఈ నెల 27, 28, 29 తేదీల్లో కోస్తాంధ్ర, రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎపిఎస్డీఎంఎ వివరించింది.



శనివారం బాబా మహాసమాధిపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

# ఘనంగా భగవాన్ సత్యసాయి 99వ జయంతి ఉత్సవాలు

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మికతను మానవీయత వైపు మళ్ళించి.. సామాజిక సేవలతో అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిన భగవాన్ పుట్టపర్తి సత్యసాయి బాబా 99వ జయంతి ఉత్సవాలు సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సాయి కుల్వంత్ హాలులో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎం.ఎస్ రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు బాబా సమాధిని దర్శించుకున్నారు. దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులతో పుట్టపర్తి వీధులు క్రిక్కిరిసిపోయాయి. ప్రశాంతి నిలయంలో ఈ సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయి కుల్వంత్ హాలుతో పాటు సత్యసాయి విద్యాలయ భవనాలను, ప్రశాంతి నిలయంలోకి వెళ్లే రహదారులను రంగు రంగుల విద్యుత్ దీపాలు, రంగవల్లులతో అందంగా అలంకరించారు. శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవాదళ్ వాలంటీర్లు భక్తులకు వారం రోజులుగా అన్నదానం, ప్రసాద వితరణ మొదలైన సేవలు అందించారు.

# స్వర్ణాంధ్రకు 10 సూత్రాలు

>>చేయకుండా అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీటును అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు

**సిఎం చంద్రబాబు నేతృత్వంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం**

సోమవారం నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాత్రి చంద్రబాబు తన నివాసంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. అదానీలపై అమెరికా కోర్టులో కేసులు నమోదైన నేపథ్యంలో పార్లమెంటు సమావేశాల్లో టిడిపి వైఖరి ఎలా ఉండాలో వారికి ఆయన సూచనలు చేశారు. జగన్ అవినీతిని, ముడుపుల వ్యవహారాన్ని బలంగా ఎండగట్టాలి. అదే సమయంలో బిజెపి ఇబ్బంది పడకుండా చూడాలి. పార్లమెంటులో తలెత్తే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వ్యవహరించండి అని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. కేంద్రం తీసుకురానున్న వక్ఫ్ బిల్లుపై ముస్లిం వర్గాల మనోభావాలను తాను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ పెద్దలకు వివరించానని, వాళ్లు కూడా తొందరపడే ఉద్దేశంలో లేరనే అనుకుంటున్నానని చంద్రబాబు చెప్పారు. ఒకవేళ బిల్లు పార్లమెంటు ముందుకు వస్తే ఏం చేయాలో అప్పుడు ఆలోచించుకుందామని వ్యాఖ్యానించారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలతో ఎంపీలు సమన్వయం చేసుకుని వెళ్లాలని, సమస్యలు రాకుండా చూసుకోవాలని ఆయన ఎంపీలకు సూచించారు. కేంద్రం నుంచి నిధుల సాధనలో రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాలను దృష్టిలో ఉంచుకోవాలని.. ప్రతి శాఖ పరిధిలో రాష్ట్రానికి తేగలిగే ప్రాజెక్టులపై అధ్యయనం చేసి పని చేయాలని చెప్పారు.

# ఏడుగురు దుర్మరణం

>>చేస్తున్నట్లు వెల్లడించారు. కలెక్టర్ వినోద్ కుమార్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారం ప్రకటించారు.

**సిఎం చంద్రబాబు విచారం**

ఈ రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృత్యువాత పడటంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళ్లొస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చిన సిఎం ఒక్కో మృతుని కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# మరాఠా గడ్డపై 'పవన్ తుఫాన్'!

>> ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) మధ్యాహ్నానికే మ్యాజిక్ ఫిగర్ దాటి 215 స్థానాల్లో ఆధిక్యాన్ని కనబరిచింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (లీజుతి) కాంగ్రెస్, శివసేన(గీతీగి), విదిశి (శరద్ పవార్ వర్గం) కేవలం 58 స్థానాల్లో ఆధిక్యాన్ని కనబరిచి.. సాయంత్రానికి తుది ఫలితాల వెల్లడిలో ఎన్డీఏ కూటమి 224 స్థానాలతో అధికార పగ్గాలు చేజిక్కించుకుంది. కాగా 2019 ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు 105 విజయం సాధించగా ఇప్పుడు 2024లో ఆ సంఖ్య 224కి చేరింది. ఇది ఖచ్చితంగా పవన్ కల్యాణ్ ప్రభావం అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.సనాతనవాదిగా పవన్ అందరివాడని నిరూపించారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ, తెలుగుదేశం, జనసేన కూటమి విజయం తరువాత ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక్కసారిగా సనాతన ధర్మాన్ని భుజానికెత్తుకున్నారు. సనాతనవాదిగా పవన్ కల్యాణ్ తన మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కూడా అవే అంశాలు వల్లెవేశారు. పవన్ కళ్యాణ్ ఎప్పుడు ఏం మాట్లాడాలనేది ఎవరూ సూచన చేయకుండానే.. ఆయన దేశంలోని పలు కీలక అంశాల్ని తన ఎన్నికల ప్రచారంలో వాడారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, సనాతన ధర్మం, అయోధ్య రామాలయం వంటి అంశాల్ని బీజేపీ నేతలు ప్రస్తావించుకున్నా.. వాళ్ళకు మించి పవన్ కల్యాణ్ ప్రచారం చేశారు. పవన్ కల్యాణ్ తన ప్రచారంలో ప్రధానంగా మహారాష్ట్ర గడ్డ ఛత్రపతి శివాజీ నేలగా అభివర్ణించారు. మరాఠా ప్రజల భవిష్యత్ కావాలంటే బీజేపీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. తనకు బాలా సాహెబ్ థాక్రే పైన ఉన్న అభిమానం చాటుకున్నారు. శివసేన, జనసేన మధ్య సారూప్యత వివరించారు. పోలీసులు 15 నిమిషాలు కళ్లు మూసుకుంటే హిందువులకు తామేంటో చూపిస్తామని హైదరాబాద్‌లో కొందరు నేతలు అంటున్నారని ఎంఐఎం నేతలను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. అలాంటి ప్రభుత్వాలు వద్దని తెలిపారు. ఈ ఎన్నికల్లో విడిపోయి బలహీనపడదామా.. కలిసి బలంగా నిలబడదామా అని ప్రశ్నించారు. విడిపోయి హిందువుల అస్తిత్వాన్ని ప్రమాదంలోకి నెట్టేద్దామా.. కలిసి బంగారు భవిష్యత్తు నిర్మించుకుందామా అంటూ పవన్ కళ్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఎన్నికల వాతావరణంలో సర్వత్రా చర్చకు తెరలేపాయి. మోదీ అన్నట్లుగా సూపర్ ఆంధీ పవన్ ప్రధానమంత్రి మోదీ అన్నట్లుగానే ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సూపర్ తుఫాన్ ప్రభంజనం మహారాష్ట్రలోనూ పనిచేసింది. ఈక్రమంలో పవన్ కళ్యాణ్ , మోదీ ఒకే ఎజెండాతో ముందుకెళ్లాల్సిన పరిస్థితుల్లో ఎన్డీఏ కూటమికి బ్రాండ్ అంబాసిడర్ లభించినట్టేనని..ఏపీ, తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోనూ పవన్ కళ్యాణ్‌ను కీలకస్థానంలో నిలబెడతారని జాతీతస్థాయిలో విశ్లేషకులు చర్చిస్తున్నారు.

# మానవాళికి ఆదర్శం

>>సాయి ప్రేమ తరు' పేరుతో చెట్ల పెంపకం ద్వారా సాయి భక్తులందరూ 10 మిలియన్లకు పైగా చెట్లను నాటడానికి మరియు పెంచడానికి కట్టుబడి ఉన్నారని, రాబోయే రెండు సంవత్సరాలలో ఈ కార్యక్రమం అంతా విజయవంతం కావాలనికోరుకుంటున్నానన్నారు. సుమారు 44,000 పాఠశాలల్లో చదువుతున్న 33 లక్షల మంది విద్యార్థులకు పోషకాహారం సమృద్ధిగా ఉండే రాగి మాల్ట్‌ను అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమంలో ట్రస్ట్ భాగస్వామ్యం గురించి ప్రస్తావించారు. రాష్ట్ర వ్యాప్తంగా భగవాన్ సత్యసాయి బాబా మార్గదర్శకత్వంలో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపట్టిన విద్య, ఆరోగ్య సంరక్షణ, సురక్షితమైన తాగునీటిని అందించడం మరియు ఇతర ఉచిత సేవలను ప్రపంచ వ్యాప్తంగా బాబా తన దూరదృష్టితో చేపట్టారని, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని దీర్ఘకాలిక కరువు పీడిత ప్రాంతాలలో కూడా ఏడాది పొడవునా వేలాది గ్రామాలకు ఉచిత తాగునీరు అందేలా చూశారు. 1600 గ్రామాలకు సురక్షితమైన తాగునీటిని అందించడం వల్ల మూడు మిలియన్ల జనాభాకు దాదాపు రూ. 550 కోట్లు. తమిళనాడు రాష్ట్రంలో, ట్రస్ట్ ద్వారా తెలుగు గంగ కాలువ ఆధునికీకరణ రూ. 250 కోట్లతో చెన్నై నగరానికి తాగునీరు అందేలా చేసిందన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఒడిశా రాష్ట్రంలో వరద బాధిత కుటుంబాల పునరావాసం కోసం 1000 ఇళ్లను కూడా నిర్మించిందని, ట్రస్ట్ అనేక విపత్తు సహాయక చర్యలను కూడా చేపట్టిందన్నారు. సత్యసాయి మిత్ర సోలార్ పవర్ ప్రాజెక్ట్ 6100 కెడబ్ల్యూ సోలార్ పవర్ ప్లాంట్, సత్యసాయి అనుబంధ సంస్థల యొక్క విద్యుత్ అవసరాలను తీర్చడానికి భారతదేశంలో ఒక ఎన్‌జిఓ ద్వారా అటువంటి అతిపెద్ద ప్రాజెక్ట్‌ను చేపట్టడం జరిగిందన్నారు. సత్యసాయి బాబా స్థాపించిన శ్రీ సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ 120 కంటే ఎక్కువ దేశాలలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారని, "శ్రీ సత్యసాయి జిల్లా" పేరుతో కొత్త జిల్లా ఏర్పాటు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా భగవాన్ సత్యసాయి యొక్క గొప్ప కృషికి స్పష్టమైన గుర్తింపని,భగవాన్ సత్యసాయిబాబా జన్మ శతజయంతి ఉత్సవాలు ఏడాది పొడవునా ప్రారంభం కావడం మన జీవితంలో ఒక అరుదైన సందర్భమన్నారు. నవంబరు 2025 వరకు జరిగే గొప్ప ఉత్సవాలు విజయవంతం కావాలని బాబా భక్తులందరితో ప్రార్థిస్తున్నాన్నారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ 1990 చివరిలో తాను సత్య సాయి బాబా ఆశీస్సులు కోరుతూ ప్రశాంతి నిలయానికి వచ్చిన ఏకైక పర్యటనను గుర్తు చేసుకున్నారు. భగవాన్ సేవా సాధనా విధానాన్ని స్పృశిస్తూ, మంత్రి సత్య సాయి సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి నాగానంద్, నిమిష్ పాండ్యా, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**తేది : 24-11-2024, ఆదివారం**
**శ్రీ క్రోధి నామ సంవత్సరం,**
**కార్తీకమాసం, దక్షిణాయనం,**
**శరదృతువు, కృష్ణపక్షం,**
నవమి రా.10.20
పుబ్బ రా.10.16
వర్జ్యం : లేదు
దు.సా.4.05-4.50
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటు చేసుకుంటాయి. సహనానికి పరీక్షలు.

**వృషభం:** క్రయ విక్రయాలను సాగిస్తారు. స్థిరాస్తులను కొనుగోలు చేయాలనే ఆలోచనలు బలపడతాయి.

**మిథునం:** సోదర వర్గం వలన లబ్ధి పొందుతారు. ఎక్కువగా ఇతరుల నుండి సలహాలను, సూచనలను పాటిస్తారు.

**కర్కాటకం :** ఋణాలు ఇవ్వడం తీసుకోవడం రెండూ అనుకూలంగా పరిణమించవు. పనులు నిదానంగా పూర్తి.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**కన్య :** పనులలో పురోగతి ప్రయత్న కార్యసిద్ధి లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**తుల :** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఋణబాధలు చాలా వరకు తీరుతాయి.

**వృశ్చికం:** కొత్త బాంధవ్యాలు ఏర్పడతాయి. శత్రువులు ప్రయోజనాలను ఆశించి మీతో తాత్కాలికంగా రాజీయత్నాలను సాగిస్తారు.

**ధనుస్సు:** వ్యాపారస్తులకు రొటేషన్లు బాగుంటాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. పనులు సకాలంలో పూర్తి.

**మకరం:** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:**జీవిత భాగస్వామి నుండి సహాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**మీనం :** ఉద్యోగాలలో మంచి మార్పులు వుంటాయి. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND
Results of 23/11/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 090835
2nd Prize Rs.7000/- 35400
3rd Prize Rs.3500/-
12997 24545 57738 59707 64916
82804 95331 95596 97541 97998
4th Prize Rs.200/-
1229 1346 2995 3144 4861
5809 7557 7583 8094 8303
5th Prize Rs.100/-
0612 0679 0789 3057 4347
5130 5378 9635 9689 9864
6th Prize Rs.50/-
0048 1685 3464 5036 6584 8542
0147 1710 3776 5041 6736 8620
0193 1736 3978 5079 6867 8700
0300 1775 4014 5251 6966 8963
0327 1829 4066 5282 7114 9000
0519 2064 4156 5385 7301 9089
0680 2354 4222 5454 7440 9113
0859 2374 4240 5496 7487 9160
0942 2457 4403 5698 7523 9332
0969 2565 4456 5735 7527 9393
1120 2673 4608 5757 7681 9489
1369 2682 4642 5872 8078 9522
1437 2916 4673 5999 8233 9593
1443 3026 4927 6156 8247 9734
1446 3042 4944 6339 8405 9947
1491 3099 4979 6360 8429
1652 3234 4987 6550 8535

**SINGAM SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 705784
2nd Prize Rs.7000/- 33624
3rd Prize Rs.3500/-
05724 13265 14911 19998 29226
42737 45586 68776 69376 86438
4th Prize Rs.200/-
1160 2177 4582 4616 6004
7162 7649 9471 9607 9773
5th Prize Rs.100/-
0526 1560 2735 4236 4499
5896 6193 6473 9534 9860
6th Prize Rs.50/-
0081 1534 3330 4766 6960 8792
0110 1661 3464 4830 6982 8867
0327 1697 3474 5007 7188 8895
0362 1725 3570 5154 7388 8898
0440 1735 3781 5208 7566 9030
0471 1955 3817 5615 7567 9095
0473 2207 3857 5746 7712 9127
0530 2284 4059 5768 7839 9151
0823 2298 4117 5769 7875 9164
0838 2466 4150 5779 7906 9240
0850 2480 4206 5867 7983 9302
1005 2602 4344 5988 8106 9319
1021 2915 4349 6132 8115 9475
1110 2939 4363 6412 8251 9854
1282 3124 4566 6425 8376 9896
1366 3286 4653 6774 8551
1422 3308 4713 6811 8565

**KUIL SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 325992
2nd Prize Rs.7000/- 53345
3rd Prize Rs.3500/-
21745 21770 31355 34983 38166
44480 55891 65204 65368 68926
4th Prize Rs.200/-
0274 3522 3732 5172 5778
6058 8118 8584 8979 9620
5th Prize Rs.100/-
0438 2068 2993 3409 4323
5997 6925 7832 9514 9579
6th Prize Rs.50/-
0046 1710 3483 5664 7037 8518
0125 1800 4001 5722 7053 8613
0196 2146 4041 5737 7125 8620
0215 2221 4130 5777 7170 8772
0253 2409 4147 5839 7221 8809
0288 2520 4486 6167 7260 8917
0519 2561 4616 6240 7383 9144
0587 2620 4686 6303 7738 9179
0589 2683 4850 6429 7831 9250
0592 2954 4889 6437 7864 9332
0691 3148 4924 6544 8066 9575
0815 3243 4974 6578 8223 9621
0876 3279 5028 6626 8306 9748
0888 3297 5082 6688 8414 9822
0931 3306 5283 6869 8430 9998
1086 3329 5417 6953 8492
1255 3461 5613 7006 8506

**ROSA SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 253304
2nd Prize Rs.7000/- 37179
3rd Prize Rs.3500/-
00213 09156 26081 35471 37589
40943 59934 71072 87209 88742
4th Prize Rs.200/-
0317 0759 3124 3474 6016
6507 7623 7826 7955 9691
5th Prize Rs.100/-
0642 1803 2028 3734 4994
5005 5360 7615 9017 9109
6th Prize Rs.50/-
0080 1521 2957 4652 7262 8835
0120 1821 3003 5029 7377 8884
0130 1845 3158 5244 7384 9020
0260 1857 3309 5419 7518 9032
0314 1889 3500 5424 7526 9052
0330 1934 3518 5504 7560 9116
0355 1989 3703 5513 7664 9147
0397 2112 3841 5660 7856 9192
0400 2163 3863 5989 7935 9428
0420 2199 3910 6220 8191 9568
0441 2338 3911 6228 8209 9590
0501 2395 3924 7031 8489 9741
0585 2404 4039 7043 8553 9767
0971 2475 4297 7072 8561 9928
1121 2723 4331 7107 8579 9964
1129 2805 4338 7122 8635
1461 2933 4628 7135 8799

**KUMARAN SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 962409
2nd Prize Rs.7000/- 17277
3rd Prize Rs.3500/-
05440 06954 09873 31533 39042
40542 49839 55172 56741 85221
4th Prize Rs.200/-
0018 0508 2181 2338 3043
3184 4177 6586 7454 8405
5th Prize Rs.100/-
0524 0730 1214 1232 1419
2564 4527 5610 6067 8685
6th Prize Rs.50/-
0038 2252 4447 5722 6809 8342
0068 2303 4470 5754 6814 8506
0118 2304 4474 5823 6922 8531
0146 2389 4536 5930 6936 8555
0262 2525 4592 5943 6942 8878
0301 2701 4603 5953 6949 9221
0354 2819 4610 6153 7059 9285
0368 2876 4694 6163 7064 9473
0605 2922 4696 6164 7116 9654
0724 3303 4763 6191 7209 9739
0793 3472 4814 6298 7236 9786
1117 3568 4930 6318 7321 9815
1168 3612 4946 6347 7466 9821
1625 3627 5038 6379 7545 9916
1648 3698 5159 6721 7577 9940
2202 4168 5277 6769 7669
2240 4334 5387 6798 7995

**VISHNU SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 374351
2nd Prize Rs.7000/- 65264
3rd Prize Rs.3500/-
23211 39528 41358 43056 54630
61389 70741 71142 87055 88010
4th Prize Rs.200/-
2982 2988 4436 5213 6981
7684 7799 8124 8942 9289
5th Prize Rs.100/-
0412 0854 4557 4851 7381
7621 7726 7746 8493 8845
6th Prize Rs.50/-
0279 2210 3807 4968 7012 8076
0280 2529 3868 5039 7043 8081
0329 2616 3873 5116 7223 8094
0431 2653 3879 5380 7330 8098
0472 2707 3971 5475 7555 8329
0534 2809 4000 5496 7620 8336
0538 2817 4096 5587 7685 8726
0760 2836 4104 5963 7751 8899
1243 2860 4130 6023 7844 9252
1359 3046 4132 6472 7850 9256
1610 3069 4361 6669 7853 9585
1685 3152 4439 6674 7899 9611
1816 3179 4542 6781 7920 9659
1856 3189 4634 6800 7974 9923
1894 3394 4698 6908 7975 9945
1969 3395 4780 6944 8048
2139 3703 4788 6999 8063

## THE GOVERNMENT OF BODOLAND
Results of 23/11/2024
M.R.P. ₹.2/-

**DEAR SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 574663
2nd Prize Rs.7000/- 78973
3rd Prize Rs.3500/-
00619 02545 08073 21988 48094
48760 51135 71311 79056 90109
4th Prize Rs.200/-
0054 1450 2397 5331 6208
6418 7473 7671 9529 9891
5th Prize Rs.100/-
0778 0862 1226 1919 2336
2522 4389 5238 6316 6410
6th Prize Rs.50/-
0047 1442 3197 5337 7303 8550
0104 1625 3641 5629 7357 8592
0133 1662 3650 5711 7383 8708
0182 1809 3740 5816 7494 8775
0348 1869 3817 5827 7563 8837
0506 1907 3930 6080 7763 8870
0630 2022 4160 6110 7827 8958
0648 2475 4200 6164 7937 9204
0740 2705 4362 6372 7986 9399
0752 2735 4469 6476 8091 9419
0797 2768 4483 6493 8100 9558
0870 2828 4537 6504 8180 9612
1084 2836 4717 6541 8184 9703
1087 2888 4719 6589 8211 9780
1169 2902 4867 6660 8441 9867
1222 3055 4990 6798 8460
1429 3140 5068 6822 8518

**THANGAM SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 738119
2nd Prize Rs.7000/- 92601
3rd Prize Rs.3500/-
01655 02178 12804 15181 20204
23023 29093 31459 36402 48789
4th Prize Rs.200/-
0146 0331 1075 1749 1798
1916 6177 7041 8567 9167
5th Prize Rs.100/-
0475 1119 1811 4036 4179
4474 5135 5798 5906 6800
6th Prize Rs.50/-
0046 1619 3469 5414 6557 8583
0167 1801 3556 5584 6649 8672
0327 1892 3563 5615 6654 8710
0494 1975 3564 5618 6714 8797
0685 2010 3580 5779 7104 9183
0897 2011 3581 5785 7240 9244
0933 2056 3706 5789 7315 9253
0934 2118 3735 5924 7399 9360
1111 2148 3816 6101 7446 9391
1116 2250 4229 6178 7548 9705
1188 2293 4271 6321 7639 9744
1250 2626 4465 6355 7906 9860
1335 2670 4821 6363 8043 9939
1416 2953 5081 6387 8230 9956
1429 3047 5224 6441 8353 9975
1438 3156 5282 6458 8471
1606 3267 5310 6492 8572

**ABBLE SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 295247
2nd Prize Rs.7000/- 07205
3rd Prize Rs.3500/-
24491 32013 44132 46092 59766
77334 79425 86290 93115 98690
4th Prize Rs.200/-
0601 2116 2543 4071 4146
5229 5877 7086 8782 9803
5th Prize Rs.100/-
0825 4085 5917 6052 7967
8074 8110 8113 8988 9011
6th Prize Rs.50/-
0062 1715 3220 5351 6718 8370
0346 1726 3291 5374 6769 8407
0394 1850 3679 5529 6839 8547
0414 2040 3798 5639 6871 8820
0680 2118 3936 5738 6910 8892
0728 2126 4002 5785 6987 9140
0752 2260 4044 5837 7210 9145
0902 2289 4078 5854 7214 9189
0911 2300 4165 5866 7279 9245
0948 2340 4436 5882 7292 9370
1093 2594 4488 5949 7325 9395
1270 2652 4853 6064 7340 9411
1278 2681 4905 6225 7410 9560
1447 2832 4913 6265 7417 9923
1521 3051 5058 6315 7432 9980
1576 3081 5142 6425 7521
1594 3177 5332 6528 8149

**NALLANERAM SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 854843
2nd Prize Rs.7000/- 68762
3rd Prize Rs.3500/-
06710 08394 15608 42714 49098
57806 72774 86589 90670 99138
4th Prize Rs.200/-
0142 0877 0943 2847 3699
3918 4649 7016 7270 8294
5th Prize Rs.100/-
0250 1038 1477 2142 2456
3126 7231 7536 8502 8712
6th Prize Rs.50/-
0020 1454 2867 5101 6336 8137
0049 1468 2907 5233 6363 8189
0131 1485 2999 5439 6524 8220
0224 1516 3080 5630 6544 8700
0281 1601 3222 5660 6547 8701
0304 1616 3595 5665 6683 8742
0314 1802 3696 5715 6853 8760
0396 1995 3736 5725 6987 8814
0403 2246 4028 5736 7305 9249
0489 2266 4054 5905 7326 9311
0499 2473 4219 5973 7409 9428
0723 2543 4322 6042 7601 9461
0735 2551 4337 6067 7662 9466
0836 2640 4564 6071 7725 9597
1026 2679 4695 6072 7882 9604
1134 2693 4958 6206 7981
1177 2778 4997 6300 8026

**SWARNALAXMI SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 742942
2nd Prize Rs.7000/- 86131
3rd Prize Rs.3500/-
18513 29160 29766 31210 42216
53793 64512 75269 86604 97248
4th Prize Rs.200/-
0683 0873 1707 2151 7011
7418 7697 8960 8982 9392
5th Prize Rs.100/-
0247 0867 1460 2029 2938
3001 4178 4467 4542 5320
6th Prize Rs.50/-
0033 1454 2902 4278 5961 8420
0112 1559 2985 4555 6013 8433
0254 1625 3202 4592 6188 8434
0309 1653 3368 4626 6323 8521
0636 1885 3396 4649 6548 8525
0671 1891 3495 4680 6562 8620
0699 2271 3709 4779 6785 8656
0700 2292 3763 4917 7079 8908
0714 2406 3794 4932 7110 8919
0869 2449 3938 4988 7198 9167
1038 2486 4024 5046 7304 9187
1072 2518 4077 5406 7509 9285
1105 2534 4114 5606 7600 9376
1227 2562 4121 5627 7981 9405
1253 2573 4164 5706 8336 9973
1301 2789 4173 5716 8351
1347 2887 4190 5771 8371

**LION SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 139225
2nd Prize Rs.7000/- 41359
3rd Prize Rs.3500/-
17502 28333 39970 41999 52449
63221 74549 85298 85679 96409
4th Prize Rs.200/-
0155 1948 2593 3513 3745
3774 5028 6451 8702 9381
5th Prize Rs.100/-
0291 3204 3722 3814 4012
4301 4374 4650 9125 9717
6th Prize Rs.50/-
0087 2691 4071 5916 7154 8608
0158 2769 4141 5967 7210 8622
0464 2857 4147 6079 7233 8732
0580 2898 4305 6112 7249 8788
0993 2997 4315 6141 7330 9136
1249 3115 4380 6183 7451 9201
1380 3241 4383 6358 7480 9278
1704 3269 4993 6422 7501 9353
1789 3304 5021 6428 7513 9487
1896 3377 5051 6430 7581 9490
1927 3408 5071 6554 7589 9581
1961 3619 5263 6567 7633 9606
2205 3698 5308 6595 7996 9780
2234 3770 5464 6607 8157 9841
2307 3812 5619 6609 8184 9888
2508 3916 5793 6806 8342
2572 4019 5822 7131 8448

## చంద్రబాబు పై రాళ్ల దాడి కేసు

### పోలీసుల అదుపులో ముగ్గురు

**విజయవాడ నవంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు పై ఎన్టీఆర్ జిల్లా నందిగామలో జరిగిన రాళ్ల దాడి కేసులో పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. 2022 నవంబర్ 5న చంద్రబాబు నందిగామలో పర్యటించారు. వాహనంపూ అభివాదం చేస్తూ చంద్రబాబు వస్తుండగా వీధి లైట్లు ఆర్పివేసి రాళ్ల దాడి చేశారు. స్థానిక రైతు బజార్ వద్ద చందర్లపాడు రోడ్డులో ఈ ఘటన జరిగింది. ఇందులో చంద్రబాబు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుసూదనరావుకు గాయాలయ్యాయి. దీనిపై కేసు నమోదైనా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా పోలీసులు ఈ కేసులో పురోగతి సాధించారు. నందిగామకు చెందిన సజ్జన్ రావు, బెజవాడ కార్తీక్ పరిమి కిశోర్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

## నేటి నుంచి ఆర్ఆర్‌బి పరీక్షలు

### - ఎఎల్‌పి ఖాళీలు 1,863
### - హాజరయ్యే అభ్యర్థులు 1,69,818

**గుంతకల్లు రైల్వే,నవంబరు 23,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలో ఖాళీగా ఉన్న రైల్వే ఏఎల్‌పి(సహాయ లోకో పైలట్) పోస్టుల భర్తీకి వ్రాత పరీక్షలు నిర్వహించేందుకు రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు అన్ని ఏరా ్వట్లు పూర్తి చేసింది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 1,863 పోస్టులు ఖాళీలు ఉండగా 1,69,818మంది అభ్యర్థులు వ్రాత పరీక్షలకు అర్హత పొందారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 27కేంద్రాలలో ఈ నెల 25నుంచి 29వ తేదీ వరకు రోజుకు మూడు షిప్ ్టలలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా అభ్యర్థుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఇప్పటికే మహారాష్ట్ర,కర్ణాటక,తెలంగాణ,ఏపి రాష్ట్రాలలో ఆర్ఆర్‌బి పరీక్షలు జరిగే కేంద్రాలకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్న విషయం పాఠకులకు విధితమే.

### ముఖ్యమంత్రి సహాయ నిధికి పలువురు దాతలు విరాళం

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబును కలసి దాతలు చెక్కులు అందించారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలెప్మెంట్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు గద్దె చక్రధర్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు పరుచూరి కిరణ్ కుమార్, యాగంటి దుర్గా ప్రసాద్, శివాజీ, సభ్యులు కలిసి రూ.75 లక్షలు, ఏపీ హోటల్స్ అసోసియేషన్ సభ్యులు రూ.25 లక్షలు అందించారు. వీరిని సీఎం చంద్రబాబు అభినందించారు.సీఎంకు చెక్కు అందిస్తున్న నరెడ్కో రాష్ట్ర అధ్యక్షులు గద్దె చక్రధర్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు పరుచూరి కిరణ్ కుమార్, యాగంటి దుర్గా ప్రసాద్, శివాజీ, జనరల్ సెక్రటరీ సీతారామయ్య, కోశాధికారి చావా రమేష్ బాబు, పట్టాభిరామ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## తిరుపతిలోనే 'సిబిఐ సిట్' అధికారులు కూపీ

### కార్యాలయంలో ఫైళ్లు పరిశీలన ముఖ్యసమాచారం సేకరణ

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి పవిత్రమైన లడ్డూప్రసాదం తయారీలో కీలకమైన నెయ్యి కల్తీచేశారనే ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలతో నియామకమైన సిబిఐ సిట్ అధికారులు తిరుపతికి చేరారు. శనివారం ఉదయం సిబిఐసిట్‌కోసం కేటాయించిన తిరుపతి అలిపిరిలోని భూదేవికాంప్లెక్స్ లో ఉన్న కార్యాలయంలోనే నలుగురు డిఎస్పీల బృందం పలు అంశాలపై కూపీ లాగింది. ఇదివరకు కల్తీనెయ్యి వివాదం, బాగోతంపై రాష్ట్రప్రభుత్వ సిట్ విచారణ, తిరుమల లడ్డూపోటు అధికారులు, మార్కెటింగ్ విభాగం అధికారులు ఇచ్చిన సమాచారం. టిటిడి మార్కెటింగ్ ప్రొక్యూర్‌మెంట్ జిఎం మురళీకృష్ణ ఈస్టు పోలీసులకుచేసిన ఫిర్యాదు తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించారు.తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు గతంలో సిట్ బృందంలో సభ్యుడు కావడంతో ఆయన వద్ద కొంత సమాచారం ఉంది. అయినా సిబిఐ సిట్ అధికారుల బృందం పూర్తిస్థాయిలో ఏర్పాటు కావలసి ఉండటంతో శనివారం కేవలం అవగాహన కలిగించుకునే పనిలో ఉన్నారు. కల్తీనెయ్యి వివాదం ఎవరి మెడకు చుట్టుకోనుందనే విషయం టిటిడి ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోంది. పవిత్రమైన దేవుని లడ్డూల తయారీలో గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని గత టిటిడి ధర్మకర్తలమండలి తక్కువ రేటుకు టెండర్ కేటాయించి నాణ్యత లేని, కల్తీనెయ్యి సరఫరా జరిగిందనే విషయం ఇప్పటికే తిరుమల పోటులోని శ్రీవైష్ణవబ్రాహ్మణులు ప్రస్తుత టిటిడి ఇఒ జె.శ్యామలరావుకు మూడు నెలల క్రిందటే ఫిర్యాదు చేసిన విషయం విదితమే. లడ్డూ రుచికరంగా, నాణ్యత తీసికట్టుగా తయారవడం వెనుక నాణ్యతలేని నెయ్యి ,నాసిరకం ముడి సరుకులు వినియోగించారనే సమాచారం పోటులోని వైష్ణవబ్రాహ్మణులు,కార్మికులు టిటిడి అధికారుల దృష్టికి తీసుక ు వ చ్చారు. దీనిపై ఆవు నెయ్యిలో జంతువుల కొవ్వునూనె, చేప నూనెతో బాటు ఇతర శాఖాహార పదార్థాల నూనె వాడారనే ఆధారాలతో స్పష్టతకు వచ్చారు. ఆ తరువాత ఈ విషయాన్ని టిటిడి అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలియ జేశారు. పవిత్రమైన దేవుని లడ్డూలో జంతువుల కొవ్వునూనె వాడారనే కల్తీనెయ్యి విషయం బయటకు వచ్చింది. గత పదిరోజులుగా దేశవ్యాప్తంగానేగాక ప్రపంచంలోని హిందు భక్తుల్లో అలజడి రేకెత్తించింది. నెయ్యి కల్తీ విషయం భక్తుల్లోనూ సంచలనంగా మారింది. భక్తుల విశ్వాసాలతో ముడిపడిన అంశం కావడంతో సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా దర్యాప్తుచేయాలని ఆదేశించింది. సిబిఐ సిట్‌ఏర్పాటులోని ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, విశాఖపట్నంలోని సిబిఐ శాఖనుండి ఎస్‌పి మురళీరాంభాతో బాటు ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ నుండి గుంటూరు రేంజి డిఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, విశాఖపట్నం రేంజి డిఐజి గోపీనాథజెట్టీ, కేంద్ర ఆహారభద్రత విభాగం నుండి సలహాదారుడు డాక్టర్ సత్యేకుమార్ ఉన్నారు. అయితే శనివారం వరకు నలుగురు డిఎస్పీలు మాత్రమే తిరుపతికి చేరారు. సిట్ బృందం దర్యాప్తుకు శనివారం ప్రత్యేక కార్యాలయంలో లడ్డూల తయారీ, కల్తీనెయ్యి సరఫరాకు టెండర్లు పిలిచిన టిటిడి కొనుగోలుకమిటీలో సభ్యులు సమాచారం సేకరించారు. దీనికి సంబంధించి కొన్ని రికార్డులు కూడా పరిశీలిస్తున్నారు. తమిళనాడులోని ఏఆర్ పుడ్స్ డైరీని తనిఖీ చేయనున్నారు.

## తిరుమల సమాచారం

### ఆధ్యాత్మికభావం నింపిన శ్రీమన్నారాయణీయ సహస్రగళార్చన

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో దైవనామస్మరణ, ఆధ్యాత్మిక భావన ప్రజలకు ఎంతో అవసరమని, మానసిక దృఢత్వం కూడా ముఖ్యమని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. భక్తితో కూడిన అఖండ పారాయణాలు, సహస్రగళార్చన వంటి సామూహిక పారాయణం వల్ల మానవులకు మానసిక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. కలియుగవైకుంఠం తిరుమలలో ఆస్థానమండపం వేదికగా శ్రీమన్నారాయణభక్తబృందం ఆధ్వర్యంలో తెలుగురాష్ట్రాల్లోనే తొలిసారిగా శ్రీమన్నారాయణీయం సహస్రగళార్చన నిర్వహించారు. గళార్చనతో సప్తగిరులు పులకించాయి. శనివారం ఉదయం 10.30గంటలకు మొదలైన ఈ కార్యక్రమం సాయంత్రం 6గంటలవరకు నిరాటంకంగా కొనసాగింది. 1,036 శ్లోకాలతో ఉన్న శ్రీమన్నారాయణీయం కేరళ రాష్ట్రంలో సుప్రభాత పారాయణంగా ప్రాచుర్యంలోఉంది. తమిళనాడులోనూ ఈ పారాయణ చేస్తున్న భక్తులు అనేకమంది ఉన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సన్నిధిలో తెలుగురాష్ట్రాల్లోనే తొలిసారిగా ఈ పారాయణం ఏర్పాటు చేశారు. సుమారు 1,200మందికి పైగా సాధకులు స్తోత్రసమర్పణ చేశారు. అగ్రేపశ్యామి, సాంద్రాయనం బృందాలు గత రెండేళ్ళుగా పారాయణంపై సాధకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వచ్చాయి. శ్రీమన్నారాయణీయ పారాయణం అభ్యసించిన వారంతా తిరుమలక్షేత్రంలో గళార్చనలో పాల్గొని నృసింహ భజన, హనుమాన్‌ఛాలీసా,జయజనార్థన భజన గోవిందనామాలు ,రాధేభజన ,పంచరత్నస్తోత్రాలను పారాయణం చేశారు.ఈ కార్యక్రమానికి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీమన్నారాయణీయ సహస్రగళార్చనలో పాల్గొనడం ఎంతో అదృష్టమన్నారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సాధారణమైన విషయం కాదని, ఇందుకు కృషి చేసిన అరుణ, టిటిడి డిఇ చంద్రశేఖర్‌లను ఆయన అభినందించారు.



## టిటిడి పథకాలకు రూ.2.02కోట్లు విరాళం



**తిరుమల,నవంబర్ 23ప్ర భాతవార్త ప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం విద్యవైద్య రంగాల్లో విశేషసేవలకు అవసరమైన పథకాలను నిర్వహిస్తోంది. ఈ పథకాలకు దాతలు విరాళాలను అందిస్తున్నారు. శని వారం ఉదయం చెన్నైకు చెందిన వర్ధమాన్‌జైన్ టిటిడి ఎస్వీ అన్నప్రసాదం కు 1.01కోట్లు, ప్రాణదాన ట్రస్ట్‌కు 1.01కోట్లు రూపాయలు డిడిలను విరాళాల రూపంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమం లో వ్యాసరాజమఠాధిపతి విద్యాశ్రీశ తీర్థ స్వామి పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవనోపాధులకు భరోసా

### - ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబచు23,ప్రభాతవార్తప్రతినిధి:** మత్స్యకారుల జీవనోపాధులకు భరోసా ఇస్తామని ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మత్స్యకార ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పవన్ కళా సమావేశమయ్యారు.మత్స్యకార ప్రతినిధులతో సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ప్రవన్ కళ్యాణ్ పలు అంశాలపై సమీక్షించారు. పర్యావరణాన్ని పరిరక్షించుకొంటూనే పారిశ్రామిక అభివృద్ధి సాధించాలన్నారు. ఈ క్రమంలో మత్స్యకారుల జీవనోపాధులకు ఇబ్బందులకు లేకుండా చూస్తామని పవన్ కళ్యాణ్ తెలిపారు. సముద్ర తీరం వెంబడి ఉన్న పరిశ్రమలు వ్యర్థాలను శుద్ధి చేసి, నిర్దేశిత ప్రాంతంలోనే వాటిని వదిలేలా చూడటం ద్వారా మత్స్య సంపదకు విఘాతం కలగకుండా చర్యలు చేపడతామన్నారు. శుక్రవారం సాయంత్రం . మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. చమురు సంస్థలు సహజ వాయు నిక్షేపాల కోసం సాగిస్తున్న తవ్వకాల మూలంగా చేపల వేటకు ఇబ్బందులు వస్తున్నాయని, మత్స్య సంపద దెబ్బ తింటుందనీ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పరిహారం ఇచ్చారని... మరికొన్ని చోట్ల ఇవ్వలేదని ఉప ముఖ్య మంత్రివర్యుల దృష్టికి తీసుకు వచ్చారు. మత్స్య కారులకు గత ప్రభుత్వంలో సబ్సిడీలు కూడా సక్రమంగా అందలేదని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు మత్స్య కార ప్రతినిధులు తెలిపిన సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం తగిన కార్యాచరణ సిద్ధం చేస్తుందన్నారు. చమురు కంపెనీలు నుంచి ప్రభావిత ప్రాంతాలు అన్నింటా పరిహారం అందేలా చూస్తామని, అధికారులతో సమీక్ష చేపడతామని తెలిపారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలోని ఓషనోగ్రఫీ ప్రొఫెసర్లు, మత్స్యశాస్త్ర నిపుణులు, సంబంధిత అధికారులతో అధ్యయనం చేయించడంతోపాటు, ఫిషరీస్, ఇండస్ట్రీస్, పీసీబీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ శ్రీ బొమ్మిడి నాయకర్, పుదుచ్చేరి మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, దాట్ల బుచ్చిబాబు, పంతం నానాజీ, ఎమ్మెల్సీ పిడుగు హరిప్ర సాద్, మత్స్యకార ప్రతినిధులు పాల్గొన్నారు



ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మత్స్యకార ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులులతో పవన్ కళ్యాణ్



## వలస కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా

### - కూలీ మృతి.. 8 మందికి గాయాలు

**కోవూరు,(నెల్లూరు )నవంబం23 ప్రభాతవార్త :** సుదూర తీర ప్రాంతాల నుంచి పొట్ట కూటి కోసం బెంగాల్ నుంచి వచ్చిన వలస కూలీల్లో ఉపాధి కోసం వెళ్తూ అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో ఉత్తరప్రదేశ్‌లో పిలివి ప్రాంతానికి చెందిన సుసిన్ సర్దార్ (30) మృతిచెందగా.. ఆ ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న 18 మంది కూలీల్లో మరో 8 మందికి గాయాలయ్యాయి. ఈ మేరకు ప్రమాద సంఘటనను తెలుసుకున్న కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్, కాన్పూర్, వెస్ట్ బెంగాల్, తదితర ప్రాంతాల నుంచి వలస కూలీలు కోవూరు ప్రాంతంలో వరినాట్లు వేసేందుకు వచ్చారు. ఈ ప్రాంతంలో ఓ రైతుకు చెందిన పొలంలో వరి నాట్లు వేసేందుకు శనివారం ఉదయం 18 కూలీలతో ట్రాక్టర్ కోవూరు నుంచి కొత్తూరు వైపుకు బయలుదేరింది. ఈ నేపథ్యంలో రహదారి టర్నింగ్ ప్రాంతంలో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి పక్కనే ఉన్న కాలువలో ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో సుసిన్ సర్దార్ అక్కడిక్కడే మరణించగా.. ఉత్తరామ్ , తపస్‌డాలీ, రబియా, నారాయణ మెండల్, విక్రమ్ మెండల్, ఆసీ మెండల్, గురుదాస్, నేపాల్, దీపాంకర్‌లకు గాయాలు కాగా.. ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ఉత్తరప్రదేశ్‌కు తరలించేందుకు ఏర్పాటు చేశారు.

## కోటి మొక్కలు పెంపకం లక్ష్యం : అనుమతులు లేని క్వారీలపై ప్రత్యేక దృష్టి : సిసిఎఫ్‌ఒ బి.బి.ఎన్.మూర్తి



చెరుకుంపాలెంలో టేకుప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న సిసిఎఫ్‌ఓ

**రాజవొమ్మంగి, నవంబరు 23, ప్రభాతవార్త** కోటి మొక్కలు పెంపక లక్ష్యంగా పనులు జరుగుతున్నట్లు రాజమండ్రి (సర్కిల్) సిసిఎఫ్‌ఒ బి.బి.ఎన్.మూర్తి అన్నారు. శనివారం రాజ వొమ్మంగి అటవీశాఖ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం పాత్రికేయులుతో ఆయన మాట్లాడుతూ ఎనిమిది జిల్లాలపరిధిలో 35 అటవీ నర్సరీలు ఉన్నాయన్నారు. ఈఏడాది అన్ని ప్రభుత్వ సంస్థలు,రైతులకు కలిపి కోటి మొక్కలను అందించి పర్యావరణ అభివృద్ధికికృషి చేస్తున్నామన్నారు. అటవీశాఖ అనుమతులు లేకుండా కొనసాగుతున్న మూడు క్వారీలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఐదు క్వారీలు అనుమతులుతో కొనసాగుతున్నాయని అన్నారు. 8జిల్లాలు పరిధిలో 21 లక్షల ఎకరాల్లో విస్తరించి ఉన్న అడవుల సంరక్షణకు సిబ్బంది కొరత వెంటాడుతోందన్నారు. 400 మంది ఫ్రంట్‌లైన్ వర్కర్ల భర్తీపై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికను పంపామన్నారు. 350 హెక్టార్లలో అడవుల అభివృద్ధికి వనాలు పెంచుతున్నట్లుఆయన వివరించారు. అడవుల్లో భూసార పరిరక్షణకు చెక్‌డ్యామ్‌లు, నీటిగుంటలు వంటి పనులను చేపడుతున్నట్లు వెల్లడించారు. వేసవిలో అగ్నిప్రమాదాలు బారిన అడవులు గురికాకుండా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసామన్నారు. మండలంలో జరుగుతున్న 516 ఈజాతీయ రహదారి పనుల్లో అడవులకు ప్రత్యామ్నాయ అడవులను ఇవ్వని కారణంగా పనులు ఆగాయన్నారు. చెరుకుంపాలెం టేకు ప్లాంటేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈకార్యక్రమంలో రంప చోడవరం డిఎఫ్‌ఒ రవీంద్రధామా, సబ్‌డిఎఫ్ఏ జె.వి.సుబ్బారెడ్డి, రాజవొమ్మంగి రేంజర్ జి.ఉషారాణి, అడ్డతీగల రేంజర్ షెహన్‌షా, సెక్షన్ ఆపీసర్లు రాము, సుబ్బయ్యమ్మ, అర్జున్, మధు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే లక్ష్యంగా సంస్కరణలు

### ఆలయ పరిసరాల్లో పలు మార్పులు చేర్పులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 23 ప్రభాతవార్త** పురాణ ప్రసిద్ధి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. అలాంటి దివ్యక్షేత్రానికి వచ్చిన వారు 'ఇదేమి వ్యాపార రంగంగా ఉంది అనే భావం' లేకుండా ఆధ్యాత్మిక వాతావరణం కల్పించటమే లక్ష్యంగా సంస్కరణలు చేపడుతున్నామని ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి వివరించారు.శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆలయానికి వచ్చిన వారు ఆధ్యాత్మిక చింతనతో తన్మయత్వం పొందేలా పరిసరాలను తీర్చి దిద్దటమే లక్ష్యంగా పరిసరాలను మార్పులు చేర్పులు చేపడుతున్నట్లు ఇవో వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన వారు మళ్ళీ మళ్లీ వచ్చే విధంగా దళారి వ్యవస్త లేకుండా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకుంటున్నామని ఇఓ తెలిపారు.

**ఆక్రమణల తొలగింపుతో శ్రీకారం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి గతంలో మాస్టర్‌ప్లాన్ కోసం రూ.వంద కోట్లు వెచ్చించినట్లు రికార్డులు చెబుతున్నాయి. అయితే ఆలయానికి చుట్టు ఉన్న నివాసాలను కొనుగోలు చేసామని అయితే సన్నిధి వీధిలో కొందరు వ్యాపారులు రోడ్డును కూడా ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకుంటూ ఆలయ వాతావరణానికి విఘాతం కల్పిస్తున్నారు. ఈ వాతావరణంలో మార్పు తీసుకురావటానికి మొదటి దశగా రోడ్డు వెడల్పు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. జలవినాయక ఆలయం వరకు 56 అడుగుల రోడ్డు,మధ్యలో డివైడర్లు అందమైన లైటింగ్ ఉందన్నారు. అక్కడ నుంచి లోబావి వరకు ఆలయ 4వ గేటు వద్ద దుకాణదారులు రోడ్డు మీదకు విస్తరించి వ్యాపార రంగంగా మారిందన్నారు.అందుకే మొదటి దశగా ఆక్రమణలను తొలగించామన్నారు. ఇక్కడ కనీసం 40 అడుగుల రోడ్డు నిర్మాణానికి ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించామన్నారు. ప్రస్తుతం తొలగించిన రోడ్డు హద్దుల్లో ఇనుప రాడ్‌లు నాటుతున్నట్లు ఇఓ వివరించారు.



సన్నిధివీధిలో ఆక్రమణలను తొలగింపును పరిశీలిస్తున్న ఇఓ బాపిరెడ్డి

**నాల్గవ గేట్ నుంచి వాహనాలే రాకుండా చర్యలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే విఐపిల వాహనాలు కూడా నాల్గవ గేట్ నుంచి లోపలకు రాకుండా కట్టుదిట్టమైన

చర్యలు మార్పులు చేర్పులు చేపడుతున్నట్లు ఇఓ బాపిరెడ్డి వివరించారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

PUB/1172

ప్రొఫార్మా 10-1
బహిరంగ ప్రకటన

గుర్తింపు పొందిన సెక్షన్ క్రింద. పూర్తి అయిన సెక్షన్‌పై వున్న రైల్వే లైన్‌లు మరియు ప్రాంగణాలు వినియోగించుకొనే వారందరికీ ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా:
సెక్షన్: విజయవాడ డివిజన్-రాయనపాడు (BZA-KZJ లైన్‌పై) మరియు ముస్తాబాద (BZA-VSKP లైన్‌పై) స్టేషన్‌లు కనక్టింగ్ ఎండ్స్ వద్ద రైల్ ఓవర్ రైల్ (ROR) పై ఓవర్లతో విద్యుద్దీకరణతో విజయవాడ బై పాస్ లైన్ యొక్క నిర్మాణం- ప్రయాణీకుల యొక్క పబ్లిక్ క్యారేజ్ కొరకు ముస్తాబాద యార్డ్ (MBD) వద్ద ప్రస్తుత OHEకు మార్పుకలిపి, విద్యుద్దీకరణతో అదనపు లూప్‌లైన్‌లను తెరచుట. ప్రయాణీకుల యొక్క పబ్లిక్ క్యారేజ్ కొరకు ముస్తాబాద (MBD) యార్డ్ వద్ద (కిమీ/Ch.442/15.20) OHE మాస్ట్ Loc. 442/02 కు (కిమీ/Ch.439/902.25) OHE మాస్ట్ Loc. 439/29 నుండి.
10-12-2024న లేదా తర్వాత దక్షిణ మధ్య రైల్వే యొక్క 25000Volt, 50Hz, ac ఓవర్ హెడ్ ట్రాక్షన్ వైర్‌లు పై సెక్షన్‌లో విద్యుత్ శక్తి లైవ్‌గా ఇవ్వబడతాయి. ఆపై మరియు అదే తేదీ నుండి ఓవర్ హెడ్ ట్రాక్షన్ లైన్‌లు అన్ని వేళలా లైవ్‌గా పరిగణించబడతాయి. అందువలన ఏ అనధికార వ్యక్తీ వాటిని సమీపించకూడదు మరియు లేదా సదరు ఓవర్ హెడ్ లైన్ పరిసరాలలో పని చేయకూడదని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ప్రొఫార్మా 10-2
ac 25kV ట్రాక్షన్ యొక్క ఇంట్రడక్షన్
"రోడ్ వినియోగదారులకు వార్నింగ్"

సాధారణ ప్రజానీకానికి సమాచారం నిమిత్తం ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా గుర్తింపు పొందిన సెక్షన్ రకింద దానిపై 25kV ac విద్యుత్ ట్రాక్షన్ యొక్క ఇంట్రడక్షన్‌కు సంబంధించి హెచ్చరించడమైనది.
సెక్షన్: విజయవాడ డివిజన్-రాయనపాడు (BZA-KZJ లైన్‌పై) మరియు ముస్తాబాద (BZA-VSKP లైన్‌పై) స్టేషన్‌లు కనక్టింగ్ ఎండ్స్ వద్ద రైల్ ఓవర్ రైల్ (ROR) పై ఓవర్‌తో విద్యుద్దీకరణతో విజయవాడ బైపాస్ లైన్ యొక్క నిర్మాణం-ప్రయాణీకుల యొక్క పబ్లిక్ క్యారేజ్ కొరకు ముస్తాబాద యార్డ్ (MBD) వద్ద ప్రస్తుత OHE కు మార్పుతో సహా, విద్యుద్దీకరణతో అదనంగా లూప్‌లైన్‌లను తెరచుట. ప్రయాణీకుల యొక్క పబ్లిక్ క్యారేజ్ కొరకు ముస్తాబాద (MBD) యార్డ్ వద్ద (కిమీ/Ch.442/15.20) OHE మాస్ట్ Loc. 442/02 కు (కిమీ/Ch.439/902.25) OHE మాస్ట్ Loc. 439/29 నుండి.
అన్ని లెవెల్ క్రాసింగ్‌ల వద్ద రైల్ లెవెల్ పైన కనిష్టంగా 5.5m యొక్క ఎత్తు క్లియర్‌గా వద్ద వుండే విధంగా లైవ్ ట్రాక్షన్ వైర్ (కాంట్రాక్ట్ వైర్)కు పరిసరాల ప్రమాదం లేదా కాంటాక్ట్‌లోకి రాకుండా, వచ్చే అధికమైన ఎత్తులోడ్‌లకు ప్రమాదం నిరోధింపు దృష్ట్యా రోడ్ లెవెల్‌పై 4.78m యొక్క గరిష్టంగా ఎత్తు ఉండే క్లియర్‌తో అన్ని లెవెల్ క్రాసింగ్‌ల వద్ద దక్షిణ మధ్య రైల్వే హైట్‌గాజ్‌లు నెలకొల్పే ఏర్పాటు చేయబడింది.
ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా లోడింగ్ వాహనాలపై నిర్దేశిత ఎత్తును పరిశీలించుకోవాలి మరియు ఎటువంటి పరిస్థితులలోను రోడ్ వాహనాల పైన వున్న లోడ్స్ హైట్‌గాజ్‌ల పై ఎత్తును అతిక్రమించే పరిస్థితి రాకూడదు. లోడ్ అత్యధిక ఎత్తునవుంటే సంభవించే ప్రమాదాలు ఇవి.
i) హైట్ గాజ్‌కు ప్రమాదం మరియు రైల్వే లైన్, రోడ్ లైన్‌లపై తత్ఫలితంగా తీవ్ర ప్రమాద అవరోధాలు.
ii) వాహనంపై తీసుకువెళ్తున్న మెటీరియల్స్ లేదా సామగ్రికి లేదా వాహనానికి ప్రమాదం
iii) కండక్టర్‌కు ప్రమాద పరిసరాలు, లేదా తాకిడి కారణంగా కాంటాక్ట్ వలన తీవ్ర అగ్ని ప్రమాదాలు మరియు మనుగడకే ప్రాణాపాయాలు.
A1501 డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్/విజయవాడ.

सी डैक CDAC
इलेक्ट्रॉनिकी एवं सूचना प्रौद्योगिकी मंत्रालय
MINISTRY OF ELECTRONICS AND INFORMATION TECHNOLOGY
सत्यमेव जयते
विकसित भारत अभियान 1947 TO 2047

మీ R&D సామర్థ్యాలను ఒక సంవత్సరానికి నెలకు రూ.25000 ఉపకార వేతనంతో పెంపు చేసుకోండి

CDAC, నోయిడా ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌ల (SC/ST/ఈశాన్య ప్రాంత కమ్యూనిటీలు) నుండి ఎలక్ట్రానిక్ ఆటల పరికరాల పరిశ్రమ సొల్యూషన్‌ల అభివృద్ధి సంబంధితంగా ఒక సంవత్సర R&D చొరవ కార్యకలాపాల నిమిత్తం దరఖాస్తులు కోరుతోంది.

**అర్హత:** ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, అప్లైడ్ ఎలక్ట్రానిక్స్, మరియు ఇన్‌స్ట్రుమెంటేషన్, రొబొటిక్స్ & ఆటోమేషన్, CSE & CSE యొక్క అనుబంధ శాఖలు (AI, ML, IT, IoT వగైరా)లో 2025లో ఉత్తీర్ణత సాధించిన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌లు

**ఎంపిక విధానం:** ఇంటర్వ్యూలో అభ్యర్థుల నిర్వహణ మరియు సమస్య-పరిష్కార మెలకువలుపై ఆధారపడి అర్హతా ప్రమాణాన్ని సాధించిన అభ్యర్థుల ఎంపికైన జాబితా ఉంటుంది.

**ముఖ్యమైన తేదీలు:**
రిజిస్ట్రేషన్ యొక్క చివరి తేది: శనివారం, 14 డిసెంబర్ 2024
సమస్యల అసైన్‌మెంట్: శుక్రవారం, 20 డిసెంబర్ 2024
సొల్యూషన్ షేరింగ్‌కు చివరి తేది: శనివారం, 28 డిసెంబర్ 2024
ఇంటర్వ్యూ తేదీలు: సోమవారం-బుధవారం, 6-8 జనవరి 2025
ఎంపికైన అభ్యర్థుల ప్రకటన: శుక్రవారం, 10 జనవరి 2025
బ్యాచ్ ప్రారంభ తేది: సోమవారం, 27 జనవరి 2025

రిజిస్ట్రేషన్ కొరకు స్కాన్ చేయండి

ఆసక్తి గల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ఫారం నింపడానికి: https://forms.gle/E2hJWdT88fqknnG6A. బాలురకు మరియు బాలికలకు వేర్వేరు వసతి గృహాల సౌకర్యం. విచారణలకు ఇ-మెయిల్ వద్ద: toyproject@cdac.in.
CBC 06130/12/0003/2425

ఆర్థిక మంత్రి సమావేశంలో కీలకంగా ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ ఖరారు చేసిన లెక్కలు ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను రెవెన్యూలోటు రూ.43,488కోట్లు ,ద్రవ్యలోటు రూ.52,509 కోట్లుగా చెప్పడం జరిగింది. రెవెన్యూలోటు, ద్రవ్యలోటు వరుసగా3.3శాతంగాను, 3.98 శాతంగాను ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి, రూ.2,94,427.25కోట్లు కి ప్రతిపాదించారు. ఇందులో రెవెన్యూ వ్యయం అంచనా రూ.2,35,916 రెట్లుగా, మూలధన వ్యయం అంచనా 32,712,84 కోట్లు గాను, రెవెన్యూలోటు రూ.34,743,38 కోట్లు, ద్రవ్యలోటు 68,742.65 కోట్లుగా ప్రతిపాదించారు, ఈ క్రమంలో ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉందని, అయినా ఏ అభివృద్ధిపని ఆగదని స్పష్టంచేసారు.సీఎం చంద్రబాబు తన దగ్గర దబ్బులేదని,సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రహదారుల అభివృద్ధి,అమరావతి,పోలవరం నిర్మాణం కేంద్ర సహాయంతో నిర్మిస్తామన్నారు. అభివృద్ధిపనుల్లో ప్రజాభాగస్వామ్యం పెరుగుతుందన్నారు.ఆర్థికంగా గత ప్రభుత్వంఎంతగా రాష్ట్రాన్ని విధ్వంసంచేసింది సభలో వివరించారు.మొత్తమ్మీద 16వ అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం సంకల్పబలాన్ని స్పష్టం చేసింది. మెగా డీఎస్సీ నిర్వహణ,అమరావతి పునర్ నిర్మాణానికి కట్టుబడి ఉంటామన్నారు. 10 రోజుల సభానిర్వహణా నేపథ్యంలో డిప్యూటీ స్పీకరుగా కనుమూరు రామకృష్ణంరాజు ఎన్నికయ్యారు.చీఫ్ విప్,విప్‌లు ఎన్నికలు జరిగాయి.చివరి రోజున ఈ పర్యాయం తొలిసారిగా పీఏసీ సభ్యులకు ఎన్నిక జరుగింది.అధికార పక్షానికే పద్దుల కమిటీ ఛైర్మన్ పదవి దక్కింది.శాసనసభా నిర్వహణలోసభా సమయాన్ని వృధాకాకుండా సమయస్ఫూర్తిగా వ్యవహరించారు.ఉభయ సభల్లోనూ ఉపముఖ్యమంత్రి పవన్ తనదైన శైలికిభిన్నంగా హుందగావ్యవహరించారు. గ్రామీణాభివృద్ధి,ఇంటింటికిమంచి నీరు తదితరంశాలపై ఆయన వివరించారు.

# సంపద సృష్టిపైనే 'బడ్జెట్‌సభ'లో కీలక చర్చ

**ఘంటా విజయకుమార్**

ఏపీ 16వ అసెంబ్లీ రెండవ సమావేశాలు అత్యంత రసవత్తరంగా జరిగాయి, 2024-25ఆర్థిక ప్రణాళిక (నాలుగునెలలు)కు ఆమోదం,వివిధ కీలకమైన బిల్లుల సవరణ,సూపర్ సిక్స్ హామీలపై చర్చ.సంబంధిత బిల్లుల ఆమోదం లక్ష్యంగా ఈ సమావేశాలు జరిగాయి.ఈ నెల 11 నుంచి ఈ నెల22 వరకు మధ్యలో నూత ఎంఎల్‌ఏలకు శిక్షణా తరగతుల నిర్వహణ కోసం ఇచ్చిన సెలవు మినహా శాసనసభ నిరాటంకంగా జరిగింది.అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేది లేదని సమావేశాలకు ముందే వైకాంగ్రెస్ పార్టీ నేత వైస్‌జగన్ ప్రకటించారు.తమకు ప్రతిపక్షనేత హోదా,తమ సభ్యులకు మాట్లాడే సమయం అధికంగా ఇవ్వడం తదితర అంశాలకు సంబంధించి ఆయన సభకు రావడానికి డిమాండ్ పెట్టారు.దీంతో ఎన్డీఏకుచెందిన 164మంది సభ్యులుమాత్రమే హాజరయ్యారు. ఈ సందర్భంలో ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలపై చర్చించేందుకైనా దమ్ముంటే ఎమ్మెల్యే జగన్ అసెంబ్లీకి రావాలంటూ ఆ పార్టీ నేతలు సవాల్‌చేశారు. ఇదే సందర్భంలో సంఖ్యాబలపరంగా అధికంగా ఉన్న శాసనమండలిలో వైకాంగ్రెస్ పార్టీ అధికారపక్షంపై విరుచుకుని పడింది.పీడీఎఫ్ ఎంఎల్‌సీలు కొన్ని సందర్భాల్లో వారికి సహకరించడంతో అధికార పక్షం కొద్దిగా ఇబ్బంది పడినా,విపక్షాలను దీటుగానే ఎదుర్కొంది.అధికార పక్షం మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ,కింజరపు అచ్చెన్నాయుడు దాదాపు విపక్షాలపై యుద్ధమే చేసారు.అచ్చెన్నాయుడు,నారా లోకేష్‌ల నడుమ ఒక దశలో వాడి,వేడి చర్చలు జరిగాయి. ఎవ్వరు తగ్గని పరిస్థితి. ఈదశలో మండలి ఛైర్మన్ మోషేన్ రాజు సమయస్ఫూర్తిగానే వ్యవహరించారు. ఒక్కవైపు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారనే అధికార పక్షం ఆరోపణల నడుమ ఆయన చాలా సమన్వయంతో వ్యహరించి కౌన్సిల్‌ను నడిపించారు. రెండు అంశాల విషయంలో మండలి నుంచి వైకాంగ్రెస్ సభ్యులు వాకౌట్ చేసారు. సాధారణంగా శాసనసభలో ఆమోదితమైన బిల్లులను విపక్ష సభ్యులు అధికంగా ఉన్న కౌన్సిల్ లో మోదించడం అరుదు. అయితే శాసనమండలిలో బిల్లు విషయంలోకాక పెట్టించే చర్చ జరిగినా ప్రభుత్వం పెట్టినఅన్ని బిల్లులను ఆమోదించారు. ఒక సభ కీలకంగా బడ్జెట్‌పై జరిగింది.24-25 ఆర్థిక సంవత్సరం రెండు ఓటాన్ అకౌంట్‌లను ప్రభుత్వం కొనసాగించింది. ఈ సమావేశంలో ఆర్థిక సంవత్సరం నాలుగు నెలలే ఉన్నా, పూర్తి స్థాయి ఏపీ వార్షిక ఆర్థిక ప్రణాళికను ప్రవేశపెట్టారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టే సందర్భంగా మంత్రిపయ్యావుల దేవుని చిత్రపటం ముందు ఆ దస్త్రాన్ని ఉంచి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. తరువాత సీఎం చంద్రబాబును కలిసారు. మహిళలు సాధించిన పురోగతి స్థాయిని బట్టి సమాజ పురోగతిని కొలుస్తానన్న అంబేద్కర్




మాటలను అనుసరించి ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా సాధికారతపై దృష్టి సారించారని మంత్రి పయ్యావల కేశవ్ పేర్కొన్నారు.అసెంబ్లీలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి, వివిధ శాఖల కేటాయింపులపై ప్రసంగిస్తూ ఈ విషయం స్పష్టం చేసారు. మహిళల ఉచితబస్సు ప్రయాణానికి ప్రభుత్వం కట్టుబడిఉంది.త్వరలోనే ఈ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో మహిళా సంక్షేమం, అభివృద్ధి, భద్రతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.4,285 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. తల్లికి వందనం పథకానికి నిధులు కేటాయిస్తామని మంత్రి చెప్పారు. పేదరికం కారణంగా రాష్ట్రంలో ఏఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనేదే తమ ప్రభుత్వఉద్దేశమని చెప్పారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఆర్థికసాయం అందజేస్తామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా త్వరలోనే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. అదేవిధంగా, దీపం-2పథకం ద్వారా గృహిణులకు ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు.ఈపథకం కింద ఇప్పటికే 5లక్షల మంది గృహిణులు లబ్ధిపొందుతున్నారని అసెంబ్లీలో మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం కార్యక్రమాలపై అమలుపై సీఎం చంద్రబాబు స్పష్టతతో ఉన్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాలకు రాకుంటే చట్టాలను అనుసరించి చర్యలుంటాయని ఏపీ శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్న పాత్రుడు స్పష్టంచేసారు.అసెంబ్లీలో తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదని, మైక్ఇస్తే కట్‌చేస్తారని, ఎమ్మెల్యేలాగా రెండు నిమిషాలు మాట్లాడేందుకు అసెంబ్లీకివెళ్లడం ఎందుకని ఎమ్మెల్యే జగన్ అన్న విషయం తెలిసిందే. ఈ అంశంపైబీఏసీ మీటింగ్‌లో శాసనసభ స్పీకర్‌చింతకాయల అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు.జగన్ అసెంబ్లీకి రాకపోతే చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. ఈ నెల 22వరకూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని, అసెంబ్లీ సమావేశాలు సీరియస్‌గా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.. బిల్లులు, చర్చలకు అనుగుణంగా కొన్ని రోజులు రెండు పూటలా అసెంబ్లీ నిర్వహిస్తామని అన్నారు. 8 బిల్లులతో పాటు ప్రభుత్వ పాలసీలకు ఆమోదం తెలపాలని నిర్ణయించినట్లు స్పీకర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలు బడ్జెట్‌పై అవగాహన పెంచుకోవాలని 39 శాఖలకు సంబంధించిన ప్రతిపాదనల గురించి తెలుసుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. ఎమ్మెల్యేలు బడ్జెట్‌పై అధ్యయనంచేసి సభలో చర్చించాలన్నారు. ఎమ్మెల్యేలు తమ వెంట అనుచరుల్ని అసెంబ్లీకి తీసుకుని రావటం మానుకోవాలని?అసెంబ్లీ భోజనంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్క ఎమ్మెల్యే అయినాభోజనం బాగుందని అంటున్నారా అంటూ అధికారులపై మండిపడ్డారు. సభ్యులకు వేరుగా, ఇతరులకు వేరుగా భోజనం పెట్టారా అంటూ నిలదీశారు. అందరికీ ఒకేలా భోజనం పెట్టామన్న అధికారులు తెలిపారు. ఒకేలా భోజనం పెడితే తానెందుకు నిలదీస్తానన్న సభాపతి ప్రశ్నించారు.తనకు ఫిర్యాదులు ఎందుకొచ్చాయో సమాధానం చెప్పాలని తేల్చి చెప్పారు. అసెంబ్లీ అంటే తమాషా అనుకుంటున్నారా అంటూ అధికారులు, కాంట్రాక్టర్‌పై సభాపతి తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు.ఎవరికోసమో అసెంబ్లీ సమావేశాలు ఆగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. ప్రజా సమస్యలపై బాధ్యతాయుతమైన చర్చజరపడం సభ్యుల బాధ్యతని అన్నారు. ఎమ్మెల్యేలు విధిగా అసెంబ్లీకి హాజరై సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. చీఫ్ విప్,విప్‌లను రేపు ఖరారుచేస్తామని చంద్రబాబుతెలిపారు. తాను స్పీకర్‌గా ఉన్న సమయంలో సభలో చంద్రబాబు హుందాతనం చూశానని జనసేన పక్షనేత నాదెండ్ల మనోహర్ గుర్తుచేశారు. కనీసం15 రోజులైనా అసెంబ్లీ జరగాలని బీజేపీ పక్ష నేత విష్ణుకుమార్ రాజు ఆకాంక్షించారు.ఏపీ అసెంబ్లీలో రూ.43,402కోట్లతో అగ్రికల్చర్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినవ్యవసాయ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు రూ.43,402 కోట్లతో ఏపీ వ్యవసాయబడ్జెట్,రాయితీ విత్తనాలకు రూ.240 కోట్లు. భూసార పరీక్షలకు రూ.38.88కోట్లు విత్తనాల పంపిణీకి రూ.240కోట్లు,ఎరువుల సరఫరాకు రూ.40 కోట్లు, పొలం పిలుస్తోంది రూ.11.31 కోట్లు. డిజిటల్ వ్యవసాయం రూ.44.77కోట్లు,-వ్యవసాయ యాంత్రీకరణ 187.68 కోట్లు, వడ్డీలేని రుణాలు రూ.628 కోట్లు -అన్నదాత సుఖీభవ రూ.4,500కోట్లురైతు సేవాకేంద్రాలురూ.26.92కోట్లు వాటిద్వారా ఎరువుల పంపిణీ ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్స్ రూ.44.03 కోట్లు పంటలబీమా రూ.1,023 కోట్లు వ్యవసాయ శాఖ రూ.8,564.37 కోట్లు.ఉద్యానశాఖ రూ.3,469.47 కోట్లుపట్టు పరిశ్రమ రూ.108.44 కోట్లువ్యవసాయ మార్కెటింగ్ రూ.314.8 కోట్లు సహకారశాఖ రూ.308.26 కోట్లుప్రకృతి వ్యవసాయం రూ.422.96 కోట్లు ఉచిత వ్యవసాయ విద్యుత్ రూ.7,241.3కోట్లు నీటిపారుదల ప్రాజెక్టుల నిర్వహణ రూ.14,637.03 కోట్లు తదితర కేటాయింపులు జరిపారు. ●

# 'తెలుగు' రగడ!

**ఎ.వి.వి ప్రసాద్**

తమిళనాడు

సినిమా రంగంలో పేరుసాధించిన నటీనటులు గాని, ఇతర విభాగాలకు చెందిన వారుగాని యధేచ్ఛగా ఏదైనా మాట్లాడవచ్చునా? ఇతర ఏరంగంలోకైనా ప్రవేశించి అక్కడ కూడా రాజ్యమేలేప్రయత్నం చేయవచ్చునా? చాలా కాలం నుంచే చర్చనీయాంశమవుతున్న విషయం ఇది. ఇటీవల నటి కస్తూరివ్యాఖ్యలు వివాదంతో ఈచర్చ మరోసారి తెరపైకి వచ్చింది. నటీనటులు సినిమా రంగంలో పాపులరైన తర్వాత వ్యాపారరంగంలోకో, రాజకీయ రంగంలోకో ప్రవేశించడం, అక్కడ కూడా కొందరు రాణించడం సాధారణమైపోయింది. దక్షిణాదిలో తమిళనాట ఈధోరణి ఎక్కువగా కనిపిస్తుంది.దక్షిణాదిలోని నాలుగు ప్రధాన భాషల చలన చిత్రరంగాలు మద్రాసు (చెన్నై) లోనే మొదటి నుంచి వర్ధిల్లడంతో ప్రభావం పరస్పరం పడి తమిళుల తర్వాత తెలుగు నటీనటులు రాజకీయాలలో రాణిస్తూవచ్చారు. కొందరు వ్యాపార రంగంలోను ప్రముఖులయ్యారు. మరికొందరు సాహిత్య, ఆధ్యాత్మిక రంగాల్లోను రాణించిన వారున్నారు. అయితే కొందరు మిడిమిడిజ్ఞానంతో 'వాక్ స్వాతంత్ర్యం' ఉన్నది కదా అని యధేచ్ఛగా ప్రకటనలు చేస్తేనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇటీవలి కస్తూరి వివాదం అటువంటిదే. తమిళనాడులోనితెలుగువారిపై చేసిన వ్యాఖ్యలు ఆమె అరెస్టయ్యేవరకు తీసుకువెళ్లాయి.గత శనివారం (16,నవంబరు) కస్తూరిని హైదరాబాద్‌లో అరెస్టు చేసి చెన్నైలోని ఎగ్మూర్ కోర్టులో హాజరు పరచగా ఆమెకు 14 రోజుల రిమాండ్‌విధించి జైలుకు పంపించారు. అయితే తాను 'సింగిల్ మదర్'ననీ 'స్పెషల్లీ ఏబుల్డ్ చైల్డ్' ఉన్నదనీ చెప్పడంతో, కోర్టు సానుభూతితో కేసును విచారించి ఐదురోజులలోపునే బెయిలు మంజూరు చేసింది.అయితే అసలు వివాదం అక్కడితో ముగియలేదనే చెప్పాలి.అది మరికొన్ని మలుపులు తిరుగుతూ కొత్తవివాదాలను సృష్టిస్తున్నట్లుగా కనిపిస్తోంది.నవంబరు 4న తమిళ బ్రాహ్మణ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన కస్తూరి శంకర్ మాట్లాడుతూ 300 సంవత్సరాల క్రితం రాజుల కాలంలో అంతఃపుర మహిళలకు సేవ చేయడానికి వచ్చినవారే తెలుగువారని వ్యాఖ్యానించారు. అదే తర్వాత సంచలనంగా దుమారం రేపింది. అటు తమిళులు, తెలుగువారు కూడా తీవ్రంగానే స్పందించారు. అప్పట్లో అలా వచ్చిన తెలుగువారందరు ఇప్పుడు తమది తమిళజాతి అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని కూడా ఆ సమావేశంలో కస్తూరి వ్యాఖ్యానించడం మరింత వివాదాస్పదమైంది. ఈ వివాదం ఎక్కడిదాకా వెళ్లిందంటే తమిళులు, తెలుగువారి పుట్టుపూర్వోత్తరాలను సైతం బయటకు లాగింది. మళ్లీ వాటిపై వివాదాలు. అఖిల భారత తెలుగు సమ్మేళనం తరపునఎగ్మూర్ పోలీసు స్టేషన్‌లోకేసు నమోదవడంతో సమన్లు తీసుకొని పోలీసులు వెళ్లారు కానీ ఆమె చెన్నైలో లేకపోవడంతోపరారైనట్లు ప్రకటించారు. తర్వాత హైదరాబాద్‌లోపట్టుబడిన కస్తూరిని పోలీసులు చెన్నైకి తరలించారు. తాను తెలుగువారికి వ్యతిరేకంగా మాట్లాడలేదనీ,తనవ్యాఖ్యలను కొందరు వక్రీకరించారనీ అంటున్నా సోషల్ మీడియాలో ఆమె వీడియోలు హల్‌చల్ చేస్తూ వాస్తవమేమిటో వెల్లడిస్తున్నాయి. డిఎంకె పార్టీని విమర్శించినట్లుగా ఉన్నా,ఆమెవ్యాఖ్యలు తెలుగువారిని కించపరిచేవిగా కూడా ఉన్నాయన్నదే పలువురి అభిప్రాయం.నిజానికి ఏడుకోట్ల తమిళనాడు జనాభాలో రెండు కోట్లుపైగా తెలుగువారున్నారు.ప్రభుత్వ ఖజానా లెక్కలప్రకారం చూసినా చెన్నైలో తెలుగువారు 48శాతం ఉన్నారు. మిగిలిన భాషలవారు 15శాతంఉంటే తమిళులు 37 శాతం వరకుఉన్నారు. అంటే మెజారిటీ తెలుగువారిదే. తెలుగువారంటే కొన్ని వందల యేళ్లుగా తమిళనాడులో స్థిరపడిన తెలుగువారి సంతతి. చరిత్రలోకి వెళ్తేచాలా ఆసక్తికరమైన విషయాలు తెలుస్తాయి. తమిళనాడులోని మెజారిటీ ప్రాంతాలలో తెలుగువారిదే ఇప్పటికీ ఆధిక్యం.తెలుగు ఓట్లను కాదనుకునే ఏ రాజకీయ పార్టీ అక్కడ లేదనే చెప్పాలి. ప్రస్తుతం స్టాలిన్ ప్రభుత్వంలో కూడా ఐదుగురు మంత్రులు తెలుగువారే. అన్నా డిఎంకె, డిఎంకె పార్టీలలోని ముఖ్యులలో చాలా మంది తెలుగువారే. డిఎంకె అధినేత అయిన స్వర్గీయ కరుణానిధిగాని,అన్నా డిఎంకె అధినేత్రి అయిన స్వర్గీయ జయలలితగాని తెలుగుమూలాలున్నవారే. కొచ్చిన్‌లోనో, త్రివేండ్రంలోనో వినిపించని తెలుగు చెన్నైలో వినిపిస్తుంది. భాషావాదం, ద్రవిడవాదం ప్రబలిన తర్వాత అక్కడి తెలుగువారు కూడా తమమూలాలను మరుగుపరుచుకొంటున్నారు గాని తమిళనాడులోని అధికశాతం ప్రాంతాలలో ఎవరిని కదిలించినా తెలుగే వినిపిస్తుంది.ఇంకా ఆశ్చర్యం కలిగించే మరో విషయం చెన్నైనగర నిర్మాణానికి ఆద్యులు తెలుగువారే.చరిత్రపుటలు తిప్పితే ఈవిషయంతెలుస్తుంది. వీటిలో ఎన్నివిషయాలు కస్తూరికితెలుసునో, లేదో కానీ అనవసరమైన వ్యాఖ్యలుచేసి వివాదంలో చిక్కుకొన్నారు. తాను డిఎంకెను విమర్శించే నేపథ్యంలో తెలుగువారికీ అన్యాయం జరిగిందని చెప్పాను కానీ తూలనాడలేదని సమర్థించుకోవడానికి ఆమె ప్రయత్నించారు కానీ దానికి తగిన పబ్లిసిటీ లభించకపోవడంతో వివాదం రాజుకొంటూనే ఉంది. భాషాప్రయుక్త రాష్ట్రాల విభజనకు ముందు తమిళనాడులో స్థిరపడిన తెలుగువారిని 'స్థానికులు'గానే పరిగణిస్తూ బ్రాహ్మణులను మాత్రం పరాయివాళ్లుగా భావించడమేమిటంటూఆమె మరోప్రశ్న కూడావేశారు.ఇది కూడా చాలా వివాదాస్పదమైంది.కులాల పేరుచెప్పి ఆమె పాపులర్ అవుదామనుకొంటున్నారంటూ కొందరు ఆగ్రహించడంతో తన అభిప్రాయం అది కాదంటూ మళ్లీ ఆమె నాలుక్కరుచుకున్నారు.ఆమె ఇలాఏదోఒకటి అనడం, అది వివాదాస్పదమైతేతాను అలా అనలేదనడం ఇటీవల చాలాసార్లు జరిగింది. కేవలం వివాదాలతోనే పాపులర్ కావాలనుకుంటే అది ఎంతమాత్రం మంచిదికాదనే చెప్పాలి. కస్తూరి వ్యాఖ్యలతో తమిళనాడులోని తెలుగు సంఘాలే గాక హైదరాబాద్‌లోని తెలుగు ప్రముఖులుకూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేశారు. ఆమె ఇప్పటికైనా తన పొరబాటును గ్రహించి దానికి తగిన విధంగా వివరణ ఇస్తే బాగుంటుంది. ●


నటి కస్తూరి

# అధినేతలకు అరెస్టు వారంట్లు!

**గన్ని మోహన్**

ఇజ్రాయెల్


సరిహద్దుదేశాల్లో కొనసాగుతున్న యుద్ధకాండ ఆదేశాల్లోనిసామాన్య పౌరులకు జీవించడం కష్టంగా మారిపోతోంది. ఆధిపత్య ధోరణులు, సామ్రాజ్యవిస్తరణ కాంక్షలు పెరిగిపోతున్న నేటి తరుణంలో అధినేతలపై అంతర్జాతీయ కోర్టు జారీచేసిన అరెస్టు వారంట్లు ఈవారంలో ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీసాయి. తాజాగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు, ఆయన రక్షణశాఖలో పనిచేసిన యోవ్ గ్యాలంట్‌లపై అంతర్జాతీయ కోర్టు అరెస్టువారంట్లు జారీచేసింది. హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం పబ్లిక్‌ప్రాసిక్యూటర్ కరీమ్ ఖాన్ ఇందుకు సంబంధించిన ఆధారాలను నివేదించి నెతన్యాహుపై అరెస్టువారంట్లు జారీచేయాలని కోరారు. మొత్తం 124 మంది సభ్యదేశాల ఆమోదం ఉన్న ఈ అంతర్జాతీయ న్యాయస్థానంలో వాస్తవానికి ఇజ్రాయెల్, అమెరికాల ప్రాతినిధ్యం లేదు. అదేవిధంగా రష్యాకూడా లేదని పుతిన్ వాదన వినిపిస్తున్నారు. నెతన్యాహుకు ముందే రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై సాగించిన దండయాత్రలో యుద్ధనేరాలకు పాల్పడ్డారంటూ ఆయనపైనా అరెస్టు వారంట్ అయింది. అయితే ఇప్పుడు గమనించాల్సింది ఏంటంటే ఈ ఇరువురు అధినేతలు కూడా ఈ వారంట్లను ఖాతరు చేయడంలేదు. నెతన్యాహు అయితే తనను ఏశక్తి కూడా అడ్డుకోలేదని, ఇజ్రాయెల్ ప్రజల రక్షణకోసం తాను చేస్తున్న ప్రతి చర్యను అడ్డుకునే శక్తి ఏదీ లేదంటూ బహిరంగంగానే వ్యాఖ్యలు చేసారు.అలాగే రష్యా అధినేత పుతిన్ కూడా అంతర్జాతీయ కోర్టు పరిధిలోకి తాము రామంటూ తనపై జారీచేసిన అరెస్టు వారంట్ కేవలం అవాస్తవాలను ఆధారంగా చేసుకుని జారీ చేసిందేనని అన్నారు. వాస్తవానికి అంతర్జాతీయ కోర్టు ఒక అధినేతపై వారంట్ జారీ చేసిందంటే ఇకపై ఆ నేత ఏ దేశానికి వెళ్లినా అంటే కోర్టు ఏర్పాటు కోసం రోమ్‌లో జరిగిన ఒప్పందంపై సంతకాలు చేసిన 124 దేశాల్లో ఎక్కడ పర్యటించినా అరెస్టు చేయవచ్చు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకుడు, మంత్రి లేదా ప్రధాని అధ్యక్షుడు ఇలా ఎవరైనా సరే వారిని ఆ దేశం అరెస్టుచేసి అంతర్జాతీయ న్యాయస్థానం ముందు నిలబెట్టే వెసులుబాటు ఉంది. నెతన్యాహు యుద్ధంతో పాటు మానవతా తప్పిదాలు కూడా చేసారని అవన్నీ యుద్ధనేరాల కిందకే వస్తాయంటూ చీఫ్ పిపి కరీమ్‌ఖాన్ పేర్కొంటున్నారు.వాటిలో పౌరులకు మందులు, నిత్యావసరాలంటే ఆహారం, విద్యుత్, మంచినీరు, వంటివి అందకుండా చేయడం, చివరకు అంతర్జాతీయ మానవతా సాయాన్ని కూడా నిలిపివేసే విధంగా చర్యలు చేపట్టారని అభియోగాలు నమోదయ్యాయి. ఇప్పటికే ఐక్యరాజ్యసమితిలోని మానవహక్కుల కమిటీ అటు ఉక్రెయిన్ లోను, ఇటు గాజాస్ట్రిప్‌లోను కూడా రష్యా, ఇజ్రాయెల్‌లు యుద్ధనేరాలకు పాల్పడినట్లు నివేదికలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఈవారంట్లపై సభ్య దేశాలు స్పందించాయి. ప్రత్యేకించి నాటోదేశాల్లో ఇజ్రాయెల్ అధినేత కనుక పర్యటిస్తే ఏ క్షణంలోనైనా అరెస్టు చేయవచ్చు. అయితే మిత్ర దేశాలైన అమెరికా, ఉత్తర కొరియా వంటిదేశాలు ఈ వారంట్లను ఖండించాయి. ఇజ్రాయెల్ నేతకు భద్రత అనివార్యం అవుతుందని కూడా భరోసా ఇచ్చాయి. ఇక ఫ్రాన్స్, బ్రిటన్, యూరోపియన్ యూనియన్ వంటి దేశాల్లో కనుక పర్యటనకు వెళితే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును ఆ దేశాలు అరెస్టు చేసే ప్రమాదం లేకపోలేదు. అయితే ఆదేశాల ధోరణులను బట్టి ఈ అరెస్టులు ఉంటాయి. గతంలో ఉక్రెయిన్ యుద్ధనేరాలపై అరెస్టువారంట్లు జారీ అయిన రష్యా అధ్యక్షుడు పుతిన్ మంగోలియాలో పర్యటించారు. ఆ దేశం కూడా ఐసిసిలో సభ్యదేశమే. అయితే ఎలాంటి అరెస్టులు చేయ బోమనిముందే తెగేసి చెప్పింది. దీనితో ఆనాడు పుతిన్ అరెస్టు అంశం తెరపైకి రాలేదు. అలాగే పుతిన్ చైనా, ఉత్తరకొరియా ఇతర నాటో వ్యతిరేక కూటమి దేశాల్లో ఎక్కడ పర్యటించినా అరెస్టు కాబోరన్న ధీమా ఉంది. ఇప్పుడు అదేవిధంగా ఇజ్రాయెల్ ప్రధానికి సైతం అమెరికా మిత్రదేశాలన్నీ కూడా భద్రత కల్పించే అవకాశాలు కూడా లేకపోలేదు.ఇప్పటికే అమెరికా ఈ వారంట్ల జారీని తీవ్రంగా ఖండించింది. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఏర్పాటుకు 1998 లో రోమ్‌లో జరిగిన అంతర్జాతీయ ఒప్పందంలో 124 దేశాలు సంతకాలు చేసాయి. అందులో యుకె కూడా ఉంది. ఐసిసి చట్టాన్ని 2001లో యుకె కూడా ఆమోదం తెలిపింది. ఈ చట్టం ప్రకారం ఎవ్వరైనా సరే ఐసిసి అరెస్టు వారెంట్ జారీ అయి తమ దేశంలోకి వస్తే వాటి ఆధారంగా అదుపులోకి తీసుకుని ఆదేశ కోర్టులో హాజరు పరిచి ఆ తర్వాత హేగ్‌లోని అంతర్జాతీయ కోర్టులో ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. అప్పుడు ఆ కోర్టు విచారణ ప్రారంభిస్తుంది. ఇప్పుడు ఇజ్రాయెల్ మిత్రదేశాలు అమెరికాతోపాటే అగ్రరాజ్యం మిత్రదేశాలు కూడా అమెరికా నిర్ణయాన్ని గౌరవించాల్సి ఉంటుందంది. అలాగే అర్జెంటీనా కూడా అరెస్టు వారంట్లు జారీ చేయడాన్ని ఖండించింది. యూరోపియన్ యూనియన్ మాత్రం అంతర్జాతీయ చట్టం జారీచేసిన వారెంట్లను గౌరవించాల్సి ఉంటుందని, న్యాయసూత్రాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందేనని చెపుతూ యూరోపియన్ యూనియన్‌లోని దేశాల్లో ఎక్కడ పర్యటించినా అరెస్టు అవకాశం లేకపోలేదన్న సంకేతాలిచ్చింది. అందువల్లనే ఇప్పుడు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కానీ, ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కానీ తమ మిత్రదేశాలు మినహా మరెక్కడా పర్యటనకు వెళ్లకపోవచ్చు. అయితే పుతిన్‌లాంటి మొండిధైర్యం నెతన్యాహులోకూడా అంతకుమించే ఉన్నాయి. అందువల్ల ఇద్దరూ కూడా ఇప్పుడు ఐసిసి వారెంట్లను బేఖాతర్ చేసిన నేతలుగా ప్రస్తుతం చరిత్రకెక్కారు.అయితే ఐసిసి ఏవిధంగా స్పందిస్తుందన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ ప్రశ్న. ఐసిసి భవిష్యత్ కార్యాచరణ ఆధారంగానే ఈ నేతల భవిష్యత్తు ఉంటుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●


బెంజమిన్

# దేశంలో ఈ కీచకపర్వం ఇంకెన్నాళ్లు?

**యేచన్ చంద్ర శేఖర్**

డిసెంబర్ 2012లో దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నిర్భయ అ(హ)త్యాచార సంఘటన యావత్ దేశాన్ని కుదిపేసిన నేపథ్యంలో అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నేరస్థులను ఉక్కుపాదంతో నలిపివేసేందుకు లోక్‌సభలో మార్చి19, రాజ్యసభలో మార్చి 21,2013 నిర్భయ చట్టం" ఆమోదం పొంది అమలులోకి వచ్చినప్పటికీ పరిస్థితిలో వీసమెత్తు మార్పుకూడా రాకపోవడం అత్యంత శోచనీయం. దేశంలో సగటున ప్రతి 16.6 నిమిషాలకు ఒక అత్యాచారం జరుగుతోందన్న విషయం మనలో ఎందరికి తెలుసు? నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) అధ్యయనం ప్రకారం రాజస్థాన్‌లో ప్రతి గంట37 నిమిషాలకు, ఉత్తరప్రదేశ్ 2 గంటల 22 నిమిషాలకు అత్యాచారాలు జరుగుతుండగా తరువాత స్థానాల్లో మధ్యప్రదేశ్, మహారాష్ట్రలున్నాయి. ఆంధ్రప్రదేశ్లో ప్రతి 14 గంటల 6 నిమిషాలకు,తెలంగాణలో 10 గంటల 45 నిమిషాలకు మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నట్లు ఎన్‌సి ఆర్ బి నివేదిక ద్వారా తెలుస్తోంది. మన దేశంలో కొన్ని కఠినమైన చట్టాలున్నప్పటికీ అవి అత్యాచారాలను అరికట్టడంలో నిస్సహాయంగా మిగిలిపోతున్నాయి. కోల్కతాలో డాక్టర్‌పై అత్యాచారం, హత్య కేసు దావానలంలా వ్యాపించి దేశవ్యాప్తంగా వైద్యుల నిరసనలకు, ప్రజాందోళనలకు దారితీసింది. ఈ సంఘటన వెలుగులోకి వచ్చినప్పటి నుండి విభిన్న కథనాలు,దిగ్భ్రాంతికరమైన నివేదికలు బయటకు వస్తుండడంతో పోలీస్‌శాఖ మాత్రం వాటిని నిరాధారమైన నివేదికలుగా కొట్టిపారేస్తూ, నిర్ధారణ లేకుండా నకిలీ సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని ప్రతి ఒక్కరినీ కోరింది. బాధితురాలి ఎముకలు విరగడం లాంటి వార్తలను, ఇతర కోణాలను ఆశాఖ ఇప్పటికే తోసిపుచ్చింది.రాష్ట్ర ముఖ్యమంత్రి, వైద్యశాఖ మంత్రి, హోం మంత్రి స్వయంగా తానే అయినప్పటికీ, మమతా బెనర్జీ ఈ కేసులో పరోక్షంగా నిందితులను కాపాడేందుకు ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నారని సర్వత్రా విమర్శలు వస్తున్న నేపథ్యంలో కోల్కతా హై కోర్టు కేసును సిబిఐకి అప్పగించింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు నేరాన్ని ఉదయమే గుర్తించినప్పటికీ కళాశాల ప్రిన్సిపాల్ అది ఆత్మహత్య అన్నట్లు సమాచారం అందించే ప్రయత్నంచేయడం, మృతదేహం బాధితురాలి బంధువులకు అప్పగించిన మూడు గంటల తరువాత రాత్రి 11.45 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పోలీసుశాఖ, కళాశాల అధికారుల వైఖరిపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ దర్యాప్తు నివేదికను 24గంటల్లో సమర్పించాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా ఇటీవల మహారాష్ట్ర, బద్లాపూర్‌లోని ఓ పాఠశాలలో నాలుగేళ్ల బాలిక టాయిలెట్లో ఉండగా శుభ్రం చేసే నెపంతో లోపలికెళ్ళిన స్వీపర్ వారిపై లైంగిక వేధింపులకు పాల్పడడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. దేశ వ్యాప్తంగా ఇలాంటి ఉదంతాలు ప్రతిరోజు చోటుచేసుకుంటూనే ఉన్నప్పటికీ కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. 2012లోనే లైంగిక వేధింపులనుండి బాలలను రక్షించడానికి భారత ప్రభుత్వం లైంగిక నేరాల నుండి పిల్లలరక్షణ చట్టాన్నిఆమోదించినప్పటికీ 2016 నుండి 2022 నాటికి బాలికలపై అత్యాచారాలు 96.8శాతం అధికంకాగా కేవలం 2022 లోనే 38,911 కేసులు నమోదుకావడం మానవత్వం ఉన్న ఎవరివెన్నులోనైనా వణుకు పుట్టించకమానదు. ఇలాంటి నేరాలలో కనీసశిక్షను 10సంవత్సరాల నుండి జీవిత ఖైదుగా పొడిగించే అవకాశంతోపాటు బాధితవ్యక్తి 12ఏళ్ల లోపు ఉంటే మరణశిక్ష విధించడం, నేరస్తుడు 16ఏళ్ల వయస్సు దాటితే బాలనేరస్తుడిగా పరిగణించకపోవడం లాంటి మార్పులు చేసినప్పటికీ కేసుల సంఖ్యలో తగ్గుదల ఉండడం లేదు. కారణం 2019నాటి ఎన్సీఆర్బీసమాచారం ప్రకారం, దేశంలో ప్రతిరోజూ సగటున 88 అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ 27.80 శాతం కంటే తక్కువ కేసులలో మాత్రమే నేరం నిరూపించబడి నేరస్తులు శిక్షింపబడుతున్నారు. నేర నిరూపణ శాతం తక్కువగా ఉండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, 90శాతం కేసులలో నేరస్థులు నిర్దోషులుగా శిక్ష నుండి తప్పించుకుంటున్నారని సుప్రీంకోర్టు కూడా అభిప్రాయపడింది. అత్యాచారం ఒక క్రిమినల్ నేరం కావడం,



దీని విచారణకు నిర్దిష్టమైన కాల పరిమితి లేకపోవడంతో కీలకమైన సాక్ష్యాలను సులభంగా తారుమారు చేయగలగడం వల్ల తగినంత సమయం గడిచిపోతే అత్యాచారం నేరం జరిగిందని నిరూపించడం కష్టమవుతుంది.అత్యాచారం నేరాన్ని నిర్ధారిస్తున్నప్పుడు రుజువు చేయవలసిన బాధ్యత ఎల్లప్పుడూ ప్రాసిక్యూషన్‌పై ఉంటుంది. శిక్ష కూడా దాదాపు పూర్తిగా ప్రాసిక్యూట్రిక్స్ సాక్ష్యంపై ఆధారపడి ఉంటుంది. దీనితో పాటు చట్టంపట్ల నేరస్థులలో భయం లేకపోవడం, అందుబాటులో ఉన్న చట్టాల అమలులో అలసత్వం, పేలవమైన పోలీస్ న్యాయ వ్యవస్థలు, నేరస్థుడు(లు) పలుకుబడి వర్గానికి చెందినవారైతే బాధిత వ్యక్తి వారి బంధువులు చట్టపరమైన చర్యలకు వెనుకంజ వేయడం, ఒకవేళ వారు ధైర్యం చేసి అందుకు ఉపక్రమించినప్పటికీ కేసులో పురోగతి ఉండకపోవడం నేరస్థులు పెట్రేగిపోవడానికి కారణమవుతున్నాయి. దేశంలో ఇలాంటి అమానవీయ సంఘటనలు జరిగినప్పుడు సాధారణ ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా, స్వచ్ఛంద సంస్థలు, స్త్రీ అభ్యుదయ సంఘాలు అత్యంత ఆవేశకావేశాలతో పాలపొంగులా అట్టుడికి పోయి కొవ్వొత్తుల ర్యాలీలు, బంద్‌లు,రాస్తారోకోలు, జిందాబాద్,ముర్దాబాద్ నినాదాలతో హోరెత్తిస్తారు. కొన్ని టీవీ ఛానెళ్లు తమ టీఆర్పీ పెంచుకోవడం కోసం బ్రేకింగ్‌లు, వరుస కథనాలను ప్రసారం చేస్తూ స్వీయ లబ్ధిపొందేందుకు ప్రయత్నిస్తుంటాయి. అంతేతప్ప సమస్య మూల కారణాలను తెలుసుకుని దానిని పరిష్కరించేందుకు నడుం బిగించరు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కూడా కేవలం చట్టాలు రూపొందించి చేతులు దులుపుకుంటాయి తప్పనిర్దిష్టమైన కార్యాచరణతో సమస్య పూర్వాపరాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి పరిస్థితిని మెరుగుపరచే ప్రయత్నం చేయవు.దీనికితోడు పోలీసుశాఖ,మనన్యాయ వ్యవస్థ ఉదాసీన వైఖరి కూడా పరిస్థితి నానాటికీ మరింత దిగజారేందుకు దోహదపడుతున్నాయి. ఇలాంటి సంఘటనలో సాధారణంగా పరువుకు భయపడి కొందరు బాధితులు ఫిర్యాదు చేయడానికి ముందుకు రాకపోగా,మరికొన్ని సందర్భాలలో పోలీసులు త్వరితగతిన నిందితులను గుర్తించి కేసులు నమోదుచేసి నేరారోపణను రుజువు చేసే సాక్షాలను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టకపోవడం, న్యాయస్థానాలు ఇలాంటి కేసులను కూడా సాధారణ కేసుల మాదిరిగా వాయిదా వేయడంతో నేరస్థులలో పరివర్తనరాకపోగా మరిన్ని అఘాయిత్యాలకు కారణమవుతోంది. 16 డిసెంబర్ 2012 నాటి నిర్భయ నేరం ఋజువు కావడంతో 13మంది నేరస్థులలో నలుగురికి ఢిల్లీన్యాయస్థానం సెప్టెంబర్ 2013 లో ఉరిశిక్ష విధించగా మార్చి 2014 హైకోర్టు ఆ తరువాత మే 2017లో సుప్రీం కోర్టు ఉరిశిక్షను ఖరారుచేసాయి. నేరస్థుల క్షమాభిక్ష అభ్యర్థనను జనవరి 2020రాష్ట్రపతి తోసి పుచ్చడంతో, ఎట్టకేలకు న్యాయమూర్తి జస్టిస్ ధర్మేందర్ రాణా ఉత్తర్వుల మేరకు ఫిబ్రవరి 1, 2020న తీహార్ జైలులో ఉరితీసారు. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లు ఉపాధ్యాయులు పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు ఈ విషయంపై అవగాహన కల్పించడం, ఇలాంటి చర్యలకు పాల్పడడం అపరాధం అన్న భావన వారి మదిలో బలంగా నాటుకు నేలా చెయ్యడంతోపాటు తల్లిదండ్రులు ఖచ్చితంగా తమ సంతానం కోసం కొంత సమయం కేటాయించి ప్రత్యేకంగాహార్మోన్ల ప్రభావం అధికంగా ఉండే యుక్తవయసులో వారి ప్రవర్తనను నిశితంగా గమనిస్తూ వారు సత్ప్రవర్తన దిశలో పయనించేలా చేయూతనందించాలి. అత్యాచార సంఘటనలలో నేరస్థు లను కఠినాతికఠినంగా శిక్షించాలి. ఈ శిక్ష కొన్ని నెలలు/ యేళ్ల జైలుశిక్ష, జరిమానాతో సరిపెట్ట కూడదు. భారత రాజ్యాంగం ద్వారా సిద్ధించే అన్ని హక్కులను, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్లను కనీసం పదేళ్లపాటు రద్దు చేయాలి. అవసరమైతే చట్టసవరణ చేసేందుకు అన్ని రాజకీయపార్టీలుఏకతాటిపైకి రావాలి. ప్రగతిశీల భావాలు గల సాధారణ పౌరులు, స్వచ్ఛంద సంఘాలు ఈ అంశంలో అన్ని రాజకీయ పార్టీలపై వత్తిడి పెంచే బాధ్యతను తమ భుజస్కంధాలపైవేసుకోవాలి. భారత న్యాయ వ్యవస్థ ఈ సమస్య తీవ్రత దృష్ట్యా, కేసులను విచారించడానికి ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయడంతో పాటు విచారణప్రక్రియ పూర్తి చేయడానికి నిర్దిష్టమైన కాలపరిమితి విధించాలి. ●

# కళాకారులకు అండగా శ్రీకళావేదిక నిలవాలి
## -జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :** కళాకారులకు ఒక వేదికగా నిలిచేందుకు శ్రీకళా వేదిక ఏర్పాటు కావటం హర్షనీయమని, కళాకారులకు ఈవేదిక కొండంత అండగా నిలవాలని జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ అన్నారు. శ్రీకళా వేదిక చైర్మన్ తట్టా



రంగ రామానుజం, కళా వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కొండూరు వెంకట నాగేశ్వరరావు, పలువురు రచయితలు, కవులు, కళాకారులు, గాయకులు, రంగస్థల కళాకారులు, సంప్రదాయక నృత్యాల ప్రముఖులు శనివారం ఎంఎల్ఏ రాజగోపాల్‌ను కలుసుకుని శ్రీకళా వేదిక ఏర్పాటు ఆవశ్యకత గురించి వివరించారు. డిసెంబర్ 8వ తేదీన పట్టణంలోని విశాఖ ఉక్కు కళా వేదిక మందిరంలో శ్రీకళా వేదిక తొలి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రతినిధులు తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని రాజగోపాల్‌ను కోరారు. ఇందుకు రాజగోపాల్ స్పందిస్తూ శ్రీకళా వేదిక ఏర్పాటు శుభపరిణామమన్నారు. ప్రతి సంవత్సరం నాలుగు ప్రత్యేక కళాప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించబూనటం ప్రశంశనీయమన్నారు. ఇందుకు తాను సంపూర్ణ సహాయ సహకారాలను అందజేస్తానన్నారు. కాగా ఈకార్యక్రమంలో డాక్టర్ వడ్డేపల్లి శ్రీనివాసరావు, పర్సా శ్రీనివాసరావు, మీసాల బాజ్జి, సరికొండ నరసింహారాజు, కొండూరి తిరువెంగళాచార్యులు, రమణ, ఆకుల స్వాతికుమార్, చిన్నం సీతారామకృష్ణ ప్రసాదు, అల్లి రవిచంద్ తదితర కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

**నేషనల్ గేమ్స్‌కు ఎంపికైన శ్రీనిధిని అభినందించిన రాజగోపాల్:** శ్రీకాకుళంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో 100 మీటర్ల హార్డిల్స్‌లో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి రజిత పతకాన్ని సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన డి శ్రీనిధిని, కోచ్ ఎం అనిల్‌కుమార్‌ను జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ శనివారం అభినందించారు. ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో జరుగనున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జగ్గయ్యపేట మండలం జయంతిపురం గ్రామంలోని శ్రీమతి సేతురామమ్మాళ్ పాఠశాల విద్యార్థిని శ్రీనిధి పాల్గొనుండగా మర్యాద పూర్వకంగా రాజగోపాల్‌ను కలుసుకున్నారు. శ్రీనిధి సాధించిన విజయం జిల్లాకు ఎంతో గర్వకారణమని, యువతకు స్ఫూర్తిదాయకమని రాజగోపాల్ అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కాగా కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపాల్ శానం ఏలేశ్వరరావు, కోచ్ ఎం అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చదువే ఆయుధంగా విద్యార్థులు ముందుకెళ్ళాలి : ఎమ్మెల్యే కొలికపూడి

**తిరువూరు, నవంబరు 23, ప్రభాతవార్త :** ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కొంటూ చదువు కొనసాగించాలని, చదువే శాశ్వితమని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సూచించారు. తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల/కాలేజీలో నూతన భవన శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన విచ్చేసి ఎమ్మెల్యే విద్యార్థులకు నిర్వహించిన ముఖాముఖిలో



విద్యార్థినులు సుదూర ప్రాంతాల నుంచి కాలేజీకి వస్తున్నామని తెలుపగా, ఇచ్చిన హామీ మేరకు శనివారం ఎమ్మెల్యే 13సైకిళ్లు స్వంత ఖర్చు భరించి విద్యార్థినులకు అందజేశారు. ఈ క్రమంలో కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత చదివే ఆయుధంగా ముందుకెళ్లాలని సూచించారు. ఎన్నికష్టాలెదురైనా తట్టుకుని నిలబడి చదువు కొనసాగించాలని వారిని ప్రోత్సహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సింక్రోనస్ క్యాన్సర్ కు ఏఓఐ లో చికిత్స విజయవంతం

**అమరావతి, నవంబర్ 23, ప్రభాతవార్త :** రొమ్ము, గర్భాశయం రెండింటిని ప్రభావితం చేసే అరుదైన సిక్రోనస్ ప్రైమరీ డ్యూయల్ క్యాన్సర్ పేషంట్‌కు విజయవంతంగా చికిత్స అందించినట్లు అమెరికన్ అంకాలజీ ఇన్స్టిట్యూట్ డాక్టర్లు ఎస్ సుబ్బారావు, డా క్యాన్ పోలవరపు, డా ఎస్ మణికుమార్ లు తెలిపారు. 61ఏళ్ల రోగికి పరీక్షలు నిర్వహించి గర్భాశయ క్యాన్సర్, ఎడమ ఆక్సిలరి లింఫ్‌నోడ్లతో క్యాన్సర్ కణజాలున్నట్లు నిర్ధారించుకున్న తరువాత శస్త్రచికిత్స చేసి గర్భాశయం, రొమ్ము కణజాలాలను తొలగించి చికిత్స విజయవంతం గా చేసినందుకు సిటిఎస్ఏ దక్షిణాసియా సిఇఒ హరీష్‌త్రివేది, ఏఓఐ ఆర్ సిఒఒ మహేంద్ర రెడ్డిలు హర్షం వెలిబుచ్చారు.

## ఔషధ మొక్కల పరిశోధనలో డాక్టరేట్ సాధించిన బుస్సా సురేష్

**జగ్గయ్యపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఔషధ మొక్కల (మెడిసినల్ ప్లాంట్స్) పరిశోధనలో జగ్గయ్యపేట వాగ్దేవి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ బుస్సా సురేష్ మొదటి డాక్టరేట్‌ను సాధించి జగ్గయ్యపేటకు ఖ్యాతిని సమకూర్చారు. గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రీసెర్చ్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్, డాక్టర్ సుధాకర్ నుండి విజయవంతంగా పిహెచ్‌డి పూర్తిచేసినట్లు సురేష్ శనివారం తెలిపారు. బైనోఫ్యాలా ఫార్యాల్ అనే కొత్త ఔషధ మొక్కను వెలికి తీయటంలో సురేష్ చేసిన పరిశ్రమ ఫలించింది.



యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు, యాంటీ ఫంగల్ లక్షణాలు, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు, యాంటీ క్యాన్సర్ లక్షణాల గురించి పరిశోధనలో సురేష్ కనుగొన్న విషయాలు వైద్య రంగానికి ఎంతగానో దోహదపడే అవకాశాలను కల్పించింది. తనకు మార్గదర్శకులు, తన కుటుంబం, స్నేహితుల బృందం అపూర్వమైన సహకారం, మద్దతు లభించిందని సురేష్ సంతోషం వ్యక్తంచేశారు. సురేష్ సాధించిన డాక్టరేట్ పట్ల జగ్గయ్యపేట ప్రాంత విద్యావేత్తలు, విద్యావంతులు అభినందించారు.

## చంద్రబాబు రాళ్ల దాడి కేసులో పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

**నందిగామ నవంబర్ 23 ప్రభాతవార్త:** నందిగామ వైసిపి నాయకుల గుండెల్లో మొదలైన రెడ్‌బుక్ భయం మొదలైంది అని చెప్పవచ్చు . నేడు జరిగిన అరెస్టుల పర్వమే వారికి నిదర్శనం, వైకాపా హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత సీఎం చంద్రబాబు ఎన్టీఆర్ జిల్లా నందిగామలో జరిగిన రాళ్ల దాడి కేసులో పోలీసులు అదుపులోకి ముగ్గురిని తీసుకున్నట్లు సమాచారం. 2022 నవంబర్ 5న బాదుడే బాదుడే కార్యక్రమంలో భాగంగా ఆనాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు నేటి శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యతో కలిసి నందిగామలో పర్యటించడం జరిగినది. ఆయన వాహనంపై ప్రజలకు అభివాదం చేస్తూ చంద్రబాబు వస్తుండగా ఆనాడు వీధి లైట్లు ఆర్పివేసి మొండితోక బ్రదర్స్ తమ అనుచరులతో రాళ్ళతోటి దాడి చేశారు. స్థానిక రైతు బజార్ వద్ద చందర్లపాడు రోడ్‌లో ఈ ఘటన జరిగింది. ఈ సంఘటన లో చంద్రబాబు చీఫ్ సెక్యూరిటీ అధికారి అయినా మధుసూదన్ రావు కంటికి తీవ్ర గాయాలైనాయి నాడు సెక్యూరిటీ అధికారి మరియు తెలుగుదేశం నేతలు సౌమ్య ఆధారాలతో నిందితుల ఫోటోలు తో సహా పోలీస్ అధికారులకు ఫిర్యాదుచేసిన ఆనాటి వైకాపా ప్రభుత్వం పట్టించేకొనలేదని ఆరోపణలు వెల్లువెత్తాయి అని చెప్పవచ్చు. తాజాగా పోలీసులు ఈ కేసు నందు పోలీసులుపురోగతి సాధించారు. ఈ కేసులో నందిగామకు చెందిన కన్నెకంటి సజ్జన్‌రావు బెజవాడ కార్తీక్, పరిమికిషోర్‌లను సోమవారం తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలియవచ్చినది. అధికార అహంతో మొండితోక బ్రదర్స్‌ను నమ్మి రెచ్చిపోయిన ప్రతి ఒక్కరూ నేడు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని నందిగామ నియోజకవర్గ ప్రజలు ఆరోపిస్తున్నారు.


## కాంగ్రెస్‌పార్టీ అంచనాలను తలకిందులు చేస్తూ మహారాష్ట్రలో భాజపామెజార్టీ

**నందిగామ నవంబర్ 23 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అంచనాలను తలకిందులు చేస్తూ మహారాష్ట్రలో బిజెపి బంపర్ మెజార్టీతో గెలవడం ఆ పార్టీ ఆశల మీద నీళ్లు చల్లిందని బిజెపి నందిగామ నియోజకవర్గ నాయకులు అన్నారు. కర్ణాటకలో తెలంగాణలో బిజెపి ఉందని కాబట్టి మహారాష్ట్రలో కచ్చితంగా బిజెపి వచ్చి తీరుతుందని అంచనాలు చేసినటువంటి కాంగ్రెస్ నాయకులు కర్ణాటక నుంచి తెలంగాణ నుంచి ఇప్పటి ముప్పుడిగా డబ్బులు పంపించి మహారాష్ట్రలో ప్రజలను తప్పుదోవ పట్టించుకోని ప్రయత్నం చేసినా ప్రజల కాంగ్రెస్ పార్టీ ఆలోచన తలకిందులు చేస్తూ మహాకూటమి ఎందుకురా అని శివసేన అధినేతలు కాంగ్రెస్ పార్టీతో కలవడంతో ఆ పార్టీ అధ్యక్షులు ఉద్ధవు థాక్రే సంజయ్ రౌతులాంటి వాళ్ళ మాటలు విని చెడిపోకుండా తక్షణమే తన సొంత రాజకీయం చేసుకొని ఆదిత్య థాక్రేకి మంచిదోవ చూపించాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ తో కలిసిన ప్రతివారు సొంతగా నష్టపోతారని ఎవరు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ తొర్లికొండ సీతారామయ్య కో కన్వీనర్ శ్రీనివాసరావు జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ శర్మ ఈసారి మోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సాంబశివరావు పట్టణ అధ్యక్షుడు పులిపాటి లక్ష్మణరావు చందర్లపాడు మండల అధ్యక్షుడు గుత్త బాలకృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి తుటారి కృష్ణ ఓబీసీ లక్ష్మణ్ రావురి రమేష్ పరస వెంకటేశ్వర్లు వీసం రాఘవ అనాసాగరం కృష్ణ ఉడుతా శ్రీధర్ ఊటుకూరు సత్యనారాయణ రాజు వందేమాతరం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త

## సీఎంఆర్ ఆఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

**నందిగామ నవంబర్ 23 ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్య భద్రతే ఎన్డీఏ కూటమి లక్ష్యం అని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. పలు ఆరోగ్య సమస్యలపై నియోజకవర్గ పరిధిలోని పలు



గ్రామాలకి చెందిన 46 మందికి సీఎంఆర్ ఎఫ్ క్రింద సీఎం మంజూరు చేసిన 5829169/- నా చెక్కులను కాకాని నగర్ లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ సౌమ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థికంగా ఉన్నప్పటికి కూడా పేద ప్రజల వారి ఆరోగ్య అభ్యున్నతొ కోసం ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కులు పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయం ప్రభుత్వ విప్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోట వీరబాబు కోగంటి బాబు కొర్లగుంట శ్రీనివాసరావు రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ఏచూరి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా పారిశుద్ధ నిర్వహణ : సురేష్‌బాబు

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 23,ప్రభాతవార్త:** డ్రోన్ సర్వే లెన్స్ ద్వారా పారిశుధ్య నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,వ్యర్థాలను సెక్రటరీలకు వెంటనే తెలియచేయాలని కార్పొరేషన్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పారిశుధ్య సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రతి సచివాలయం పరిధిలో పారిశుద్ధ నిర్వహణ మెరుగుపర్చేందుకు డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో సర్వే ద్వారా గమనించిన వ్యర్థాలను తొలగించడానికి 286 సచివాలయ శానిటరీ సెక్రటరీలతో సమావేశంలో డ్రోన్ సర్వే లెన్ ద్వారా పారిశుధ్య విధానాన్ని ఎలా మెరుగుపర్చాలి,వ్యర్థాలను ఎంత త్వరగా తొలగించాలి,సెక్రటరీలు,శానిటరీ ఇనస్పెక్టర్ల మధ్య సమన్వయం ఎలా ఉండాలనే అంశాలపై చర్చించారు. డ్రోన్ పర్యవేక్షణ ద్వారా పారిశుధ్య నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ డ్రోన్ గమనించిన వ్యర్థాలను డ్రోన్ పర్యవేక్షణ బృందం వెంటనే సెక్రటరీలకు తెలియపర్చాలని, సంబంధిత సచివాలయ సిబ్బంది వెంటనే స్పందించి ఆ వ్యర్థాలను తొలగించాలని, సమన్వయంతో పనిచేసి పారిశుధ్య నిర్వహణను మెరుగుపర్చాలన్నారు. ప్రజలకు దోమల ఇబ్బంది కల్గకుండా వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నగరాభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ రామకోటేశ్వరరావు,డాక్టరు బాబూ శ్రీనివాసరావు,డ్రోన్ పర్యవేక్షణ బృందం,శానిటరీ సూపర్‌వైజర్లు,ఇనస్పెక్టర్లు,సెక్రటరీలు పాల్గొన్నారు.




## రోడ్లకు మరమ్మతులు

**నందిగామ నవంబర్ 23 ప్రభాతవార్త:** నందిగామ మండలం చెరువుకొమ్ము పాలెం-జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలం బండిపాలెం గ్రామాల రహదారి జంగిల్ క్లియరెన్స్ రోడ్డు మరమ్మతు పనులకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. పెద్దవరం శివారు ట్రాక్స్ బయో బయోటెక్ కంపెనీ సౌజన్యంతో చెరువుకొమ్ముపాలెం బండిపాలెం గ్రామాల సుమారు ఐదు ఆరు కిలీమీటర్ల రోడ్లకు ఇరువైపులా దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తూ రోడ్డుపై పడిన గుంటకు రమ్మతు పనులు చేపట్టారు. రోడ్డు పనులను గ్రామ టిడిపి నాయకులు ఇంటూరు సీతయ్య జమ్మలమడుగు హనుమంతురావు కడియాల చంద్రశేఖర్లు పనులను దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు . దీర్ఘకాలంగా గ్రామాలలో మరమత్తు పనులకు నోచుకోని రోడ్ల పనులు చేపట్టడం పట్ల పలు గ్రామాల ప్రజలు హర్షం వెళ్లబుచ్చారు.



## అవగాహనా సదస్సును వినియోగించుకోండి : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 23,ప్రభాతవార్త :** కొత్తగా ఓటరుగా నమోదవ్వడం కోసం,ఓటర్ జాబితాలో తప్పులు,వేరే ప్రదేశానికి మారిపోతే సంబంధిత ఫారాలను పూర్తి చేసి ఇస్తే వాటిని పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని సెంట్రల్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి,మున్సిపల్ కమీషర్ పేర్కొన్నారు. ఓటర్లకు ప్రత్యేక అవగానా సదస్సులో భాగంగా ప్రధాన ఎన్నికల నిర్వహణాధికారి వివేక్ యాదవ్ క్షేత్రస్థాయి పరిశీలన చేయడానికి విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ పరిధి లోని బిషప్ అజరయ్య స్కూల్,కళాశాల నందు ఏర ర్పచిన 11 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భనలో భాగంగా బూత్ లెవెల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి,యన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ నిధిమీన,ఈస్ట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి కె.చైతన్య అసెంబ్లీ నియోజక వర్గ పరిధి లోని 80-సెంట్రల్ అసెంబ్లీ నియోజక వర్గ పరిధి లోని 1 నుండి 267 పోలింగ్ స్టేషన్లను సందర్శించి, ప్రజలు సదరు ప్రత్యేక అవగాహనా సదస్సు ను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండితే కొత్త ఓటర్‌గా నమోదు చేసుకోవడానికి ఇప్పుడు సంవత్సరానికి నాలుగు అవకాశాలున్నాయని, జనవరి,ఏప్రిల్,జులై,అక్టోబర్ ఒకటవ తేదీ నాటివి 18 సంత్సరాలు



నిండితే నవంబరు 28వ తేదీ వరకు జరిగే ఈ కార్యంపెయిన్‌లో ప్రతి పోలింగ్ బూత్‌లో ఫాం-6ను నింపి ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఓటర్ జాబితాలోని కొత్త ఓటర్లను నమోదు చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.ఎన్‌విఎస్‌పి .ఇన్.డబ్ల్యు.డబ్ల్యు. డబ్ల్యు.సిఈఓఆంధ్ర.ఎన్ఐసి.ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చని, మోటర హెల్త్ లైన్ యాప్ ద్వారా కొత్త ఓటర్లు నమోదు చేసుకునే అవకాశం ఉందని, ఆఫ్‌లైన్‌లో అన్ని పోలింగ్ స్టేషన్‌లలో బూత్ లెవెల్ అధికారికి లేదా ఈఆర్ఓ,ఏఈఆర్ఓ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.అనంతరం తూర్పు ఎన్నికల నియోజక వర్గ పరిధిలోని మాంటిస్సోరి డిగ్రీ మహిళా కళాశాల,పున్నమితోట నందు ఉన్న 141,142,143,144 పోలింగ్ కేంద్రాలకు చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్,మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్రతో పాటు జిల్లా రెవిన్యూ అధికారి,ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి,సబ్ కలెక్టర్ వార్లచే సదరు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆ పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ లెవెల్ అధికారులకు తగు సూచనలు,సలహాలివ్వాల్సిందిగా పేర్కొన్నారు. ఈ పరిశీలనా కార్యక్రమానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి,సబ్ కలెక్టర్,విజయవాడ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్,అడిషనల్ కమీషనర్ జనరల్,నగరపాలక సంస్థ,ప్రాజెక్ట్ ఆఫీసర్ నగరపాలక సంస్థ,తహసీల్ధార్,తూర్పు మండలం, సూపర్‌వైజర్లు,తూర్పు నియోజకవర్గానికి సంబంధించిన డిప్యూటీ తహసీల్ధార్,వారి సిబ్బందితో చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,సూపరిండెంటింగ్ ఇంజనీర్(ప్రాజెక్ట్స్).పి.సత్యకుమారి, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు,తహసీల్దార్లు,బూత్ లెవెల్ ఆఫీసర్లు,తదితరులు పాల్గొన్నారు.

## 25 నుండి 29వరకు ఉపాధి హామీ గ్రామ సభలు

**ఎ కొండూరు, నవంబర్ 23, ప్రభాత'వార్త' :** ఎన్‌టిఆర్ జిల్లా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2025-26 ఆర్ధిక సంవత్సరానికి సంబంధించి గ్రామాల్లో చేపట్టవలసిన పనులు గుర్తించడానికి మరియు జాబ్‌కార్డులు ప్యూరిఫికేషన్‌కు సంబంధించి ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నెల 25 నుండి 29 వరకు గ్రామసభలు నిర్వహించి గుర్తించిన పనులు జాబ్ కార్డ్స్‌లో చనిపోయిన వ్యక్తులను తొలగించి గ్రామ పంచాయతీల ఆమోదం తెలియచేయాల్సి ఉందని ఎంపిడివో సిహెచ్ చినరాట్నాలు తెలిపారు. ఈ నెల 25న ఉదయం 10 గంటలకు ఎ కొండూరు తండా, గ్రామ పంచాయతీ ఆఫీస్ 25న ఉదయం 10 గంటలకు గొల్లమందల, 25న మధ్యాహ్నం 3 గంటలకు గొల్లమందల తండా 25న ఉదయం గోపాలపురం 26న ఉదయం చీమలపాడు, జీళ్లకుంట, మాధవరం, పెద్ద తండా, రేపూడి తండా, 27న కేశాతండా, కోడూరు, కృష్ణారావుపాలెం, రేపూడి, వల్లంపట్ల 28న కుమ్మరికుంట్ల, మారేపల్లి సాయంత్రం 3 గంటలకు మత్రియాతండాఉదయం పోలిశెట్టిపాడు, 29న రామచంద్రాపురం, ఎ కొండూరు, కంభంపాడు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తారని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిడివో సిహెచ్ చినరాట్నాలు శనివారం మీడియాకు తెలిపారు.

## పన్నులు వెంటనే చెల్లించి నగరాభివృద్ధికి సహకరించండి : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 23,ప్రభాతవార్త:** నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్థి పన్ను,ఖాళీ స్థలం పన్ను,నీటి పన్ను,డ్రైనేజి పన్నును వెంటనే చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అని రకాల పన్నులను మూడు సర్కిల్‌ల పరిధి లోని క్యాష్ కౌంటర్‌లలో సకాలంలో చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రవణానందంగా గాత్ర, వ్యా సంగీతం

**విజయవాడ, నవంబర్ 23, ప్రభాత'వార్త' :** శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారీ కార్యక్రమాల్లో భాగంగా శనివారం దుర్గాపురంలోని భాగవతుల హైట్స్ ప్రాంగణంలో వయోలిన్ ద్వయ, వేణుగాన ద్వయ, గాత్ర సంగీత కచేరీలు శ్రవణానందాన్ని కలిగించాయి. తుమ్మలూరు సంపత్‌కుమార్, సంకీర్త్‌కుమార్‌ల వయోలిన్, సౌళాపురపు వనమాలి, మాధవల వేణుగాన ద్వయ కచేరీ, చివుకుల నాగసాయి త్రిష్య గాత్ర సంగీత కచేరి లు హృద్యంగా సాగుతూ ఆనంద మాధుర్యంగా అలరించాయి.




అజిత్ శ్రీధర్ మృదంగం, తుమ్మలూరు సంపత్‌కుమార్ వయోలిన్ లతో సహకారమందించారు. సమితి ప్రధాన కార్యదర్శి సివి రావు పర్యవేక్షణలో ప్రసిద్ధ గాత్ర సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని యువ కళాకారులను అభినందించారు.

## ఐసీఐసీసీ 8వ అంతర్జాతీయసదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**పెనమలూరు నవంబరు23 ప్రభాతవార్త :** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్,సైబర్ సెక్యూరిటీ,ఐఓటీ రంగాల్లో ఎదురవుతున్న ప్రపంచ సవాళ్ళకు పరిష్కారాలను అన్వేషించడానికి ఈ సదస్సు ఉపయోగపడుతుందని వీఆర్ఎస్ఈసీ వైస్ ఛాన్సలర్ పి.వెంకటేశ్వరరావు అన్నారు.కానూరు వెలగపూడి రామకృష్ణ సిద్దార్థ ఇంజనీరింగు కళాశాల నందు శనివారం ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ,కంప్యూటర్‌సైన్స్ ఇంజనీరింగు విభాగం ఇంటెలిజెంట్ కంప్యూటింగ్ అండ్ కమ్యూనికేషన్ ఏసీఐసీసీ 2025 8వ అంతర్జాతీయ సదస్సు పోస్టర్‌ను విడుదల చేసారు. ప్రోవైస్ ఛాన్సలర్ ఏ.వీ.రత్నప్రసాదు మాట్లాడుతూ మెషిన్‌లెర్నింగ్,బిగ్‌డేటా అనలిటిక్స్,రోబోటిక్స్, వైర్లెస్ కమ్యూనికేషన్ పరిశ్రమ విద్యాభాగస్వామ్యాలపై ఈ సదస్సు దృష్టిసారిస్తుం దని



జూన్2వ తేదీతో దరఖాస్తు స్వీకరణ గడువు ముగుస్తుందని తెలియజేసారు.ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎం.రవిచంద్, టి.అనురాధ, కె.శ్రీనివాస్,సువర్ణవాణి, సతీతాకుమారి, సుహాసిని,కళ్యాణి,డాక్టర్ వై.సందీప్,ఎం.గార్గి, పి.రవిశంకర్,ఎన్.శ్రావణి అధ్యాపకబృందం పాల్గొన్నారు.

## చిన్నారులలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకే సైన్స్ ఎగ్జిబిషన్‌లు : సుధాకరరెడ్డి

**విజయవాడ,నవంబరు 23,ప్రభాతవార్త:** చిన్నారుల లోని సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు సైన్స్



ఎగ్జిబిషన్‌లు తోడ్పడతాయని కృష్ణలంక సుధాకర్స్ ఐడియల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు చైర్మన్ సుదాకరరెడ్డి అన్నారు. శనివారం స్కూలు ఆవరణలో ప్రీ ప్రైమరీ,జెకెజీ,ఎస్‌కెజీ,1,2 తరగతులకు చెందిన చిన్నారులు పలు వస్తువులతో సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ చిన్నారులు చూసి నేర్చుకున్న దానిని మనస్సులో పదిలపర్చుకుంటారని,మనస్సుకు హత్తుకునే విధంగా బాలలు ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా రాబోయే పరీక్షల్లో వాటిని గుర్తుంచుకొని పరీక్షలను వ్రాయడానికి ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు,కరస్పాండెంట్ దేవినేని వరలక్ష్మి,డీన్ సురేష్,ఇన్‌ఛార్జి కనకదుర్గ,ఉపాధ్యాయినులు పి.హేమసారిక,ఎం.శిల్ప,శిరీష, లావణ్య,భూదేవి, గాయత్రి,అనూష,నాగమణి,ఆదిలక్ష్మి,రమాదేవి,సుజాత,నాగజ్యోతి,కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని వెలుగు కార్యాలయ సిబ్బంది

**ఎ కొండూరు, నవంబర్ 23, ప్రభాత'వార్త' :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని ఎ కొండూరు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో పనిచేసే ఎపిఎం సుమారు 100 కిలోమీటర్ల దూరములోని విజయవాడలో నివాసము ఉంటూ ప్రతిరోజు విధులలో అలసత్వం వహిస్తూ ఆలస్యంగా రావడంతో మండల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ ఎపిఎం సారు నివాసమేమో 100 కిలోమీటర్ల దూరములో..! విధులేమో ఎ కొండూరులో..! ఈ గిరిజన మెట్ట మండలంలో ఎపిఎం విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తూ ఉండడంతో కిందస్థాయి సిబ్బంది కూడా విధుల్లో నిర్లక్ష్యముగా ఉండడంతో గ్రామాల్లో ఉండే కిందస్థాయి సిబ్బంది వెరశి వీరి నిర్లక్ష్య ప్రవర్తనతో మండలంలో వివిధ గ్రామాల్లో వెలుగుకు సంబంధించిన పనులు సకాలంలో జరగడం లేదని ప్రజలు ఆరోపించారు. ఇకనైనా స్థానికంగా ఎ కొండూరులో నివాసము ఏర్పర్చుకుని విధులకు అలసత్వం ప్రదర్శించకుండా క్రింద స్థాయి సిబ్బందితో కలిపి సమయానికి విధులకు హాజరయ్యేవిధముగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. శనివారం 11 గంటలైనా ఎపిఎం కార్యాలయానికి విధులకు రాకపోవడం పట్ల కొందరు విధుల్లో నిర్లక్ష్యాన్ని ఆక్షేపించారు.



## యార్డ్‌లీ లండన్ నుండి సిగ్నేచర్ ఫెర్ఫ్యూమ్

**విజయవాడ, నవంబర్ 23, ప్రభాత'వార్త' :** 254ఏళ్ళ పురాతన సువాసన, వ్యక్తిగత సంరక్షణ బ్రాండ్ యార్డ్‌లీ లండన్ తమ సిగ్నేచర్ ఫెర్ఫ్యూమ్ బ్యూటీ టాల్క్ రేంజ్‌ని తిరిగి అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. సొగసైన, సమకాలీన డిజైన్‌తో, ఈ కలెక్షన్ నేటి ఆధునిక, ముందంజలో వున్న మహిళలను ఆకర్షించేలా రూపొందించగా, కాలాతీతంగా యార్డ్‌లీ సొగసును, నాణ్యతను అందిస్తుందని తాజా టివిసి యాడ్‌లో నటి కళ్యాణి ప్రియదర్శన్ తెలిపారు.

## జువాలజీ విభాగంలో ప్రపంచ ఫిషరీస్ దినోత్సవం



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ,నవంబర్ 23,ప్రభాతవార్త :** విశ్వవిద్యాలయంలోని జువాలజీ అండ్ ఆక్వాకల్చర్ విభాగంలో ప్రపంచ ఫిషరీస్ దినోత్సవం జరిగింది. కార్యక్రమానికి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన చేపల యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ ప్రపంచంలో ఉన్న వివిధ రకాల చేపల ఉత్పత్తులు. ఓవర్ ఫిషింగ్ అంతరించిపోతున్న చేపల పరిరక్షణను వివరించారు. చేపల ఉత్పత్తుల ద్వారా మానవుల ఆహారం ఉపయోగాలతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయని తెలిపారు. అయితే అంతరించిపోతున్న అరుదైన చేపల సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు తగు పరిశోధనలు అవసరమని పేర్కొన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య ఫిషరీస్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. విభాగాధిపతి ఆచార్య వి.వెంకటరత్నం వివిధ ఆక్వాకల్చర్ సాగు విధానాల గురించి వివరించారు. ఆచార్య పి.పద్మావతి, డాక్టర్ఎన్ గోపాలరావు, పరిశోధకులు విద్యార్థులు, ఆక్వాకల్చర్ ప్రాజెక్టులను ప్రదర్శించారు.

## నాగార్జున హైస్కూల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**మంగళగిరి,నవంబర్ 23,ప్రభాతవార్త :** ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన మనదేశంలో భారత రాజ్యాంగం కీలకపాత్ర పోషించడంతో పాటు రూపకర్త, రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయమని కె.ఎల్.యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల విభాగాధిపతి డాక్టర్ బాలకృష్ణ అన్నారు. మండల పరిధిలోని పెదవడ్లపూడి నాగార్జున హైస్కూల్ విద్యార్థుల కు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన, వక్తృత్వం, నాటకపోటీలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా యూనివర్సిటీ విసి డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రొఫెసర్ విసిలు డాక్టర్ ఏవిఎస్ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్ ,డాక్టర్ రాజశేఖర్రావు, డీన్లు డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, హబీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ షేక్ సమీర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పి.శ్రీకాంత్రెడ్డి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.



## శ్రీరామనామక్షేత్రం సందర్శించిన జగద్గురు శ్రీవిధుశేఖర భారతీ మహాస్వామి

**గుంటూరు కల్చరల్,నవంబర్ 23,ప్రభాతవార్త :** స్థానిక సంపత్నగర్ శ్రీరామనామ క్షేత్రంలో శనివావరం ఉదయం దక్షిణామ్నాయ శృంగేరీ శ్రీ శారదా పీఠాధీశ్వరులు శ్రీభారతీ తీర్థ మహాస్వామి దివ్యానుగ్రహ ఆశీస్సులతో తత్కార కమల సంజాతులు శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు విజయయాత్ర మహోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం శ్రీరామానామ క్షేత్రం




సందర్శించారు. తొలుత ఆలయ పాలకమండలి వారు అర్చకులు స్వామివారిని పూర్ణకుంభ స్వాగతం మేళతాళాలతో ఆహ్వానం పలికారు. తొలుత స్వామివారు శ్రీసీతారామచంద్రులను దర్శించి హారతి అందించారు. శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకొని భక్తులు రాసిన శ్రీరామనామ పుస్తకాలను భద్రపరిచిన స్థూపాలకు పుష్పాలను సమర్పించారు. ప్రాంగణంలోని, నూతన పల్లకి, నూతన భవనంలో శంకరకృప వసతి సమాదాయమును ప్రారంభించారు. అశేషంగా పాల్గొన్న భక్తులకు ఫలాలను అందించి ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో రాగం లీలాసుందరి, బెల్లంకొండ మస్తాన్రావు దంపతులు, పోలిశెట్టి హరిప్రసాదరావు, పాతకోటి బ్రహ్మణయ్య, కర్పూరపు శాంతి భూషణ్, కొప్పురావూరి సుబ్బారావు, కొత్తూరి రామ్మోహనరావు, పబ్బిశెట్టి రామకృష్ణ, ఆకి 1శెట్టి బాబూరావు విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

## అర్హులైనవారికి మరుగుదొడ్ల నిర్మాణానిక నిధులు మంజూరు

చెరుకుపల్లి, నవంబరు 23, ప్రభాతవార్తః **వ్యక్తిగత మరుగుదొడ్డిలేని కుటుంబాలవారు** మరుగుదొడ్డి నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ షేక్ మహబూబ్సుబానీ శనివారం తెలిపారు. మరుగుదొడ్డి నిర్మాణం కొరకు ప్రభుత్వం రూ.15వేలు మంజూరు చేస్తుందన్నారు. సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్నుకలిసి దరఖాస్తు ఫారంతోపాటు పాస్పోర్ట్సైజు ఫొటో, ఆధార్, రేషన్కార్డు, బ్యాంక్ఎకౌంట్ల జిరాక్స్లు జతచేసి పంచాయితీ కార్యాలయంలో అందజేయాలన్నారు. మరుగుదొడ్డిలేని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు.

## ఎమ్మెల్సీ ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

### -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్




**పొన్నూరు, నవంబర్ 23,ప్రభాతవార్త:** కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్ల జాబితాను శనివారం ప్రచురించడం జరిగిందని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. పొన్నూరు మండలం, పట్టణం మొత్తం కలిపి 3,057మంది ఓటర్లుగా నమోదైనట్లు తెలిపారు. వీరిలో 1899మంది పురుషులు కాగా, 1157మంది మహిళలని చెప్పారు. అర్బన్ పరిధిలో 1133మంది పురుషులు, 741మంది మహిళలు మొత్తం 1874మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. పొన్నూరు రూరల్ మండలంలో 766మంది పురుషులు, 416మంది మహిళా ఓటర్లు మొత్తం 1183మంది ఉన్నట్లు చెప్పారు. ఓటర్ల జాబితాను పరిశీలించుకొని ఏవైనా అభ్యంతరాలుంటే తెలియజేయవచ్చని చెప్పారు.

## దుర్గారావుకు మాతృ వియోగం

**పొన్నూరు, నవంబర్ 23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు తాడిశెట్టి దుర్గారావు మాతృమూర్తి తాడిశెట్టి పుష్పవతి శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు ఉప్పరపాలెం వెళ్ళి పుష్పవతి మృతదేహంపై పూలమాలలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నివాళుల ర్పించినవారిలో నియోజకవర్గ పోల్మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బండ్లమూడి బాబూరావు, మార్కెట్యార్డు మాజీ డైరెక్టర్ చలంశెట్టి సీతారామయ్య, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం


### -జైభీం సమూహం నాయకుడు ఎద్దు శామ్యూల్రాజ్

**పొన్నూరు, నవంబర్ 23,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం పట్ల, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్



అంబేద్కర్ జీవిత విధానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని అవగాహన కలిగి ఉండాలని జైభీం సమూహం నాయకుడు ఎద్దు శామ్యూల్ రాజ్ సూచించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాజ్యాంగం-ప్రాథమిక హక్కులు అనే అంశంపై వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా శామ్యూల్రాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరికి తెలియజెప్పేందుకే ఇలాంటి కార్యక్రమాలు, అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మరీముఖ్యంగా విద్యార్థులు రాజ్యాంగ పీఠికను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగ ప్రజలకు కల్పించిన హక్కులు, విధులు, బాధ్యతలు ప్రతి ఒక్కరూ గుర్తెరిగా ఉండాలన్నారు. విజేతలకు ఈ నెల 26వ తేదీన విజేతలకు బిఆర్ అంబేద్కర్ సెంటర్లో బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జైభీం సమూహం సభ్యులు ఎడ్ల వందనం, గుమ్మడి రోశయ్య, మండ్రు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిలో పోలీసు పెట్రోలింగ్ ఉందా? లేదనే చెప్పవచ్చు



**తాడేపల్లి,నవంబర్ 23,ప్రభాతవార్త :** అర్ధరాత్రులు మందుబాబులు ఎలాంటి అడ్డూ అదుపు లేకుండా స్వేచ్ఛగా మద్యం సేవిస్తూ ఆగడాలకు పాల్పడుతున్నారు. తాజాగా ఉండవల్లిలోని సాయిబాబా గుడి వెనుక పచ్చటి పంట పొలాల్లో జరిగిన ఘటనలు అందుకు కారణంగా నిలుస్తున్నాయి. పూటుగా మద్యం సేవించి, ఆ మత్తులో గొడవలు పడి రక్తమోడే దాకా కొట్టుకున్నట్లు ఆనవాలు కనిపిస్తున్నాయి. పక్కన పగిలిపోయిన మందు సీసాలు జరిగిన ఘటనను నిర్ధారిస్తున్నాయి. పొలాల్లో ఎక్కడ చూసినా తాగి పడేసిన మద్యం సీసాలే. అంటే ఈప్రాంతం నేర పూరిత చర్యలకు అడ్డాగా మారిందని వాదనలు వినిపిస్తున్నాయి. పోలీసు రక్షణ వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. రాజధాని అమరావతికి ముఖద్వారంగా ఉన్న ఉండవల్లిలో ఇలాంటి ఘటనలు జరుగుతుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. జరుగుతున్న ఘటనలపై పోలీసు ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి

## ప్రాంగణ ఎంపికల్లో ఆర్వీఆర్ జేసి విద్యార్థులకు ఉద్యోగావకాశాలు

**గుంటూరు విద్య,నవంబర్ 23,ప్రభాతవార్త :** ఎఫ్టానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల్లో సీఎస్ఈ, ఈసిఈ విభాగాలకు చెందిన 6గురు విద్యార్థులకు రూ.5.3లక్ష





ప్యాకేజీతో కూడిన ఉద్యోగాలు లభించడం ఆనందదాయకమని ఆర్వీఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల సిబ్బంది అభినందించారు. తమ కళాశాల విద్యార్థులకు అధిక ప్యాకేజీతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు బహుళ అంతర్జాతీయ కంపెనీలు, ముందుకు రావడం గర్వకారణమని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఎ ఫ్టానిక్స్ సిస్టమ్స్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో సీఎస్ఈ విభాగంలో చివరి సంవత్సరం చదువుతున్న కె.రాహుల్ దేవ్, ఎండి ఫర్హాన్ ఫైజ్, అభినయ్ కుమార్రెడ్డి, ముగ్గురు విద్యార్థులకు సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ రోల్లో ఈసీఈ విభాగంలో చివరి ఏడాది చదువుతున్న గారపాటి దిలీప్ శ్రీసాయి, ఎస్.ఆదిసయాన్ బోస్, మారం వెంకట మైథిలి, ముగ్గురికి ఫర్మ్వేర్ ఇంజనీరింగ్ రోల్లో మొత్తం 6గురు విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, వివిధ శాఖల విభాగాధిపతులు, సి.హెచ్.శ్రీనివాసరావు ,డాక్టర్ కె.సురేష్ బాబు తదితరులు అభినందించారు.

## రుగ్వేద,అధర్వణవేద పూర్ణాహుతి కార్యక్రమాలు

**గుంటూరు విద్య,నవంబర్ 23,ప్రభాతవార్త :** గుంటూరు మండల వేద ప్రవర్ధక విద్వత్ పరీక్షా సభ శతమానోత్సవం సందర్భంగా స్థానిక సంపత్నగర్ శ్రీశృంగేరీ శారదా పీఠం శ్రీశారదా పరమేశ్వరీ దేవస్థానంలో శృంగేరి పీఠాధిపతులు శ్రీ విధుశేఖర భారతి స్వామి సమక్షంలో రుగ్వేద, అధర్వణ వేద పూర్ణాహుతి కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శ్రీ శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతీ విజయయాత్రను పురస్కరించుకొని చతుర్వేద హవనాలు ఈనెల 16వ తేది నుండి ప్రారంభమయ్యాయి. రేపు కృష్ణ యజుర్వేద సామవేద శాంతి హోమాలు పూర్ణాహుతి నిర్వహించనున్నట్లు గుంటూరు మండల వేద ప్రవర్ధక విద్వత్పరీక్ష సభ అధ్యక్షుడు గబ్బిట శివరామకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.

## బాధితుని అర్జీకి స్పందించిన సిఎంఓ అధికారులు

గుంటూరు విద్య,నవంబర్ 23,ప్రభాతవార్త : ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన ఒక కేసుకు సంబంధించి నెలల తరబడి నిందితులను పోలీసులు అరెస్టు చేయడంలో జాప్యం చేస్తున్న వైఖరిపై ముఖ్యమంత్రి కార్యాలయానికి అందిన ఫిర్యాదు మేరకు సీఎంఓ కార్యాలయ అధికారులు స్పందించారు. ఫిర్యాదిదారునికి ఫోన్చేసి కేసు అంశంపై మాట్లాడారు. ఈ ఏడాది జూలై 11వ తేదిన స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పాతగుంటూరు పోలీస్టేషన్ లోఎస్సీ ఎస్టీ చట్టం కింద ఫిర్యాదు చేశారు. తనను కొందరు వ్యక్తులు మొబైల్ ఫోన్ద్వారా కులం పేరుతో దూరాభషలాడటమే కాకుండా చంపుతామని బెదిరింపులకు పాల్పడడంతో ఆ మేరకు తగిన సాక్ష్యాధారాలతో పోలీసులకు ఫిర్యాదుచేసి కేసు నమోదు చేయించారు. అయితే నెలలు గడుస్తున్నప్పటికీ నిందితుల అరెస్టు మాత్రం జరగటం లేదు. లీగల్ ఒపినియన్ పేరుతో జాప్యం చేస్తూ పోలీసులు కేసును తప్పుదారి పట్టించడమే కాకుండా నెలల తరబడి జాప్యం చేస్తున్నారని ప్రధాన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో యేసుబాబు మాదిగ కొద్ది రోజుల క్రితం ముఖ్యమంత్రి కార్యాలయంలో కేసు జాప్యంపై అర్జీ దాఖలుచేశారు. స్పందించిన సిఎంఓ అధికారులు ఏసుబాబు మాదిగకు ఫోన్చేసి కేసు పూర్వాపరాలు తెలుసుకున్నారు. కేసు వేగవంతం పై తగిన చర్యలు తీసుకుంటామని సీఎంఓ అధికారులు ఏసుబాబు మాదిగకు తగిన హామీ ఇచ్చినట్లు ఏసుబాబు మాదిగ విలేకరులకు తెలిపారు.

## ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్గా బేతపూడి



**పొన్నూరు, నవంబర్ 23,ప్రభాతవార్త:** ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్గా జనసేన పార్టీకి చెందిన బేతపూడి విజయకుమార్ను నియమించడం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా విజయకుమార్కు బొకే అందజేసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టిన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్కు, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవి పొందిన విజయ్కుమార్ను జనసేన పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు షేక్ కరీముల్లా, నాగిశెట్టి సుబ్బారావు, జిల్లా కార్యదర్శి మేకల రామయ్య తదితరులు అభినందించారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదాని విద్యుత్ ఒప్పందాలు వెంటనే రద్దుచేయాలి : సిపిఎం

**యడ్లపాడు, నవంబర్ 23, ప్రభాతవార్త :** అవినీతి, అక్రమాలతో విద్యుత్తు ఒప్పందాలు చేసుకున్న అదానిని వెంటనే అరెస్ట్ చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ ఒప్పందాలను రద్దుచేయాలని



డిమాండ్ చేస్తున్నామని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వై రాధాకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం యడ్లపాడు గ్రామంలోని పిఆర్ విజ్ఞాన కేంద్రం నుండి ప్రధాన రహదారివరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యుత్ ఒప్పందాలలో అవినీతి జరిగిందని, రాష్ట్రానికి యూనిట్ ధర 2.49పైసలు కాగా పక్కరాష్ట్రాలకు 1.99ధర నిర్ణయించడం క్రమంగా ప్రజలపై మోయలేని భారం మోపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నూతలపాటి కాళిదాసు, పల్నాడు జిల్లా సిపిఎం నాయకులు కారుచోల రోశయ్య, నంబూరు తులశయ్య, జరుగుల శంకరరావు, యల్లమంద, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 80శాతం పరాజయం పాలైన ప్రభుత్వాలు

**గుంటూరు కల్చరల్,నవంబర్ 23,ప్రభాతవార్త :** 2024లో ఎన్నికలు జరిగిన 70దేశాల్లో 80శాతం ప్రభుత్వాలు పరాజయం పాలైయ్యాయని, సమకాలీన ప్రపంచ రాజకీయ చరిత్రలో ఇదోక రికార్డుగా నిలిచిపోతుందని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ దేశాల ప్రజల ఆగ్రహం అధికార పార్టీల ఓటమి అంశంపై జరిగిన చర్చలో పలువురు మేధావులు, విద్యావంతులు పాల్గొన్నారు. చర్చలో విశ్లేషకులు ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ ఈ ఏడాది 70కి పైగా దేశాలు ఎన్నికల పరీక్షలకు నిలవడంతో 2024ను ప్రజాస్వామ్య సంవత్సరంగా అభివర్ణించవచ్చన్నారు. విద్యావేత్త ముప్పాళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజలు యుద్ధాలను కాదు, రాజ్య విస్తరణను కాదు, పురోగమనాన్ని కోరుకుంటున్నారని ఫలితాలు చాటి చెప్పాయన్నారు. ఇండియాలో కూడా బలమైన ప్రతిపక్షం లేకపోడడం వల్ల గుడ్డిలో మెల్లగా జబాపా బయటపడ గలిగిందన్నారు. చర్చలో అధ్యాపకులు సుబ్బారెడ్డి, విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య ప్రసంగించారు.

## ఆక్యూలోప్లాస్టీ సర్జరి విభాగం ద్వారా కంటి వైద్యసేవలు



నరసరావుపేట టౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త : డాక్టర్ ఎం.వి.రెడ్డి కంటి వైద్యశాల నూతన భవనాన్ని ఈ నెల 25న సోమవారం ప్రారంభిస్తున్నట్లు వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ ఎం.వివేకానందరెడ్డి, డాక్టర్ సృజనలు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వైద్యశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. దక్షిణకోస్తా జిల్లాలలో ప్రప్రథమంగా ఆక్యూలోప్లాస్టీ సర్జరి విభాగం ద్వారా కంటి వైద్యసేవలను అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా పల్నాడు జిల్లాలో మొదటిసారిగా గ్లకోమా (నీటి కాసులు)కు అత్యాధునిక శస్త్ర చికిత్సలు అందిస్తున్న ఏకైక హాస్పటల్ ఎం.వి.రెడ్డి కంటి వైద్యశాల అని వారు పేర్కొన్నారు. సత్తెనపల్లిరోడ్డులోని ఆవుల సత్రం ప్రక్కన నూతన భవనంలో వైద్యశాల ప్రారంభానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్బాబు, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవ రాయలు, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్రెడ్డి, ప్రముఖులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ కడియాల లక్ష్మి, సయ్యద్ జిలానీ, కపలవాయి విజయ్కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, డాక్టర్ మద్రిపెద్దయ్య, డాక్టర్ కంజుల జగన్మోహన్రెడ్డి, డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, డాక్టర్ నాగోతు ప్రకాష్, డాక్టర్ పాలూరి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి హాజరౌతారన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఛైర్మన్ డాక్టర్ ఎం.వివేకానందరెడ్డి, హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ సృజన లు విజ్ఞప్తి చేశారు.

## కాజా గ్రామంలో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

**మంగళగిరి,నవంబర్ 23,ప్రభాతవార్త :** వీధి కుక్కల బెడద నగరపరిధిలో ఎక్కువగా ఉన్న




కారణంచేత ప్రజల భద్రతా నేపథ్యంలో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ను ఏర్పాటుచేసినట్లు ఎమ్మెల్యే పంచుమర్తి అనురాధ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని కాజా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి కుక్కల నియంత్రణ సెంటర్ను కమీషనర్ ఆలీమ్ భాషా, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్యతో కలసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అనురాధా మాట్లాడుతూ నియోజకవర్గంలోని విధి కుక్కల బెడద నియంత్రణ దృష్ట్యా యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ను మంగళగిరి తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలోని కాజా గ్రామంలో ఏర్పాటుచేసినట్లు తెలిపారు. స్నేహ యానిమల్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సుమారు రూ.30లక్షల వ్యయంతో యానిమల్బర్త్ కంట్రోల్ యూనిట్నుం ఏర్పాటుచేసినట్లు ఆమె వెల్లడించారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా 6750వీధి కుక్కలున్నట్లు అంచనా వేయగా వాటిని పట్టుకొని సెంటర్కు తరలించి ఆపరేషన్లు చేసిన తర్వాత తిరిగి అదే ప్రాంతంలో విడిచిపెట్టడం జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ షేక్ అలీమ్భాషా మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ ఆపరేషన్చేసి వాటి సంతతిని ఆపేందుకే మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో బర్త్ కంట్రోల్ సెంటర్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఇద్దరు వెటర్నరీ డాక్టర్లు, కుక్కలను పట్టడానికి 10మంది వ్యక్తులను నియమించినట్లు చెప్పారు. బర్త్ సెంటర్లో 108కుక్కలు ఉండేలా ఏర్పాట్లు చేయగా, ప్రతిరోజు 27కుక్కలకు ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ కె.శకుంతల, డిప్యూటీ కమీషనర్ శ్రీకాంత్, డిఈ, ఏఈ లు నగరపాలక సంస్థ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు, పురుగుమందుల దుకాణాలలో తనిఖీ



**బెల్లంకొండ, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బెల్లంకొండలో శనివారం విత్తనాలు, పురుగుమందుల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో తనిఖీలను నిర్వహించారు. ఎస్ఆర్ ఆగ్రో కెమికల్స్ దుకాణంలో విత్తనాల నిల్వలు, కొనుగోళ్ళు, అమ్మకం బిల్లులను పరిశీలించడంతో పాటు నాణ్యతా పరీక్షల నిమిత్తం రెండు రకాల విత్తనాల నమూనాలను అధికారులు సేకరించారు. అలాగే నివాస్ ఆగ్రో పురుగు మందుల దుకాణం నుండి నాణ్యత పరీక్షల నిమిత్తం రెండు రకాల పురుగుమందు నమూనాలను సేకరించారు. వినియోగదారులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని దుకాణదారులకు అధికారులు సూచించారు. అలాగే బిల్లులపై రైతు సంతకం తీసుకోవాలని, గరిష్ఠ చిల్లర ధర మించి అమ్మరాదని అధికారులు తెలియజేశారు.


## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



నరసరావుపేట క్రైం, నవంబర్ 23 ప్రభాతవార్త : పట్టణంలోని ఎన్ఎస్పి కాలనీలో శనివారం మునిరాజు అనే వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డారు. తన సొంత ఇంటిలో ఎవరూ లేని సమయంలో మృతుడు ఫ్యాన్కు ఉరి వేసుకున్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకొని మృతుని వివరాలను సేకరించారు. మృతుని స్వగ్రామం రొంపిచర్ల మండలం నల్లగార్లపాడుగా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు

**విజయపురిసౌత్, నవంబరు 23 ప్రభాతవార్త:** సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలు విజయపురిసౌత్లోని సాయిబాబా మందిరంలో ఆలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఉదయం



6 గంటల నుంచి 8 గంటల వరకు అభిషేకం, పూజలు ప్రారంభించారు. తరువాత స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. మధ్యాహ్నం సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం సాయిబాబా మందిరం ఆలయ కమిటీ సిబ్బంది, భక్తులు కలిసి సత్యసాయి జన్మదినం సందర్భంగా కేక్ను కట్ చేశారు. ఉదయం నుంచి బాబా భక్తులు భారీ సంఖ్యలో ఆలయ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుడిపూడి హరిప్రసాద్, జానారెడ్డి, టీఎస్ జెన్కో, గొంతున సాయి, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, పవన్, కృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, రాజేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,నవంబర్ 23,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 15సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం లివర్, జీర్ణకోశ వ్యాధులపై సభ ఏరాప్టు చేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. నవంబర్ 24వ తేది ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభలో గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ సిద్దార్థరెడ్డి ఆళ్ళ ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు. ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# రేషన్ కార్డుల కోరకు దరఖాస్తు చేసుకోవాలి : పల్నాడు కలెక్టర్

**నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన కార్యాలయంలో మాట్లాడారు. డిసెంబర్ 2వతేదీ నుండి నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులకు సంబంధించి ఆధార్ సీడింగ్, రేషన్ కార్డులలో కుటుంబసభ్యులను చేర్చడం వంటి అంశాలు జరుగుతాయన్నారు. సంక్రాంతి నాటికి కొత్త కార్డులు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రస్తుతం 6,45,110 కార్డులు ఉన్నట్లు కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు.




# సైబర్ నేరాలపై పోలీసులు అప్రమత్తంగా ఉండాలి : పల్నాడు ఎస్పీ

**నరసరావుపేట క్రైం, నవంబర్ 23 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో సైబర్ నేరాలపై పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ అధికారులకు, సిబ్బందికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీతో పాటు సైబర్ క్రైమ్ అధికారి రామాంజనేయులు పోలీసులకు పలు సూచనలు చేశారు. దేశ వ్యాప్తంగా సైబర్ క్రైమ్ నేరాలు పెరిగాయన్నారు. వాటిని నిరోధించడానికి పోలీస్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నేరం జరిగిన వెంటనే సాధ్యమైనంత త్వరగా స్పందించి చర్యలు తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. తీసుకోవాల్సిన చర్యలతో పాటు నేరాలను ఎంతవరకు నిర్మూలించవచ్చో తెలిపారు. ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం ద్వారా నేరాల నియంత్రణ తగ్గుముఖం పడుతుందని ఎస్పీ కె.శ్రీనివాసరావు తెలిపారు.




# కూటమితోనే గ్రామాల అభివృద్ధి

**బాపట్ల, నవంబర్23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధిని సాధిస్తాయని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



అన్నారు.శనివారం మండలంలోని గోపాపురం గ్రామంలో టిడిపి జనసేన పార్టీల జెండా దిమ్మెలను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో గుంతలు లేకుండ రోడ్లను ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేసవిలో పంట కాల్వల తవ్వకాలు జరుపుతామని అన్నారు. రైతులంతా పండిన పంటను రైతు భరోసా కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరకు విక్రయించాలని అన్నారు.రైతు భరోసా కేంద్రాలలో ధాన్యం విక్రయించిన ప్రతి రైతుకు 48గంటలలోనే ఆ రైతు బ్యాంకు ఖాతాలో నగదు ప్రభుత్వం జమచేయటం జరుగుతుందని తెలిపారు.గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని వేళ్ల సిద్ధంగా ఉందని అన్నారు.

**డిసెంబర్7న సిఎం చంద్రబాబు సభను జయప్రదం చేయాలి:** డిసెంబర్7వ తేదిన ముఖ్యమంత్రి చంద్రబాబు బాపట్లకు వస్తున్నారని టిడిపి,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొని సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కోరారు.జిల్లాలో ఉపాధ్యాయులు,పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు,వివిధ పాఠశాలలో పూర్వ విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు.కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముక్కాముల శివ,టిడిపి సీనియర్ నాయకులు ఇనగంటి గాంధీ,అవసాని మహేంద్రనాథ్,సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# హాస్యస్పందంగా మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కోన : నరేంద్రవర్మ

**బాపట్ల,నవంబర్23,ప్రభాతవార్త:** వైసిపి నాయకులు మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి హాస్యస్పదంగా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.పట్టణంలో టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీ సమావేశంలో 21బిల్లులు చట్టం రూపంలో అమలు చేయటం జరిగిందన్నారు.సోషల్ మీడియాలో అసత్యప్రచారం చేస్తున్నవారిపై కఠిన చట్టాలను తీసుకురావటం జరిగిందన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి 164సీట్లు ప్రజలు ఇచ్చారని బిల్లులన్ని శాసనసభలో ఆమోదం పొందుతున్నాయని పేర్కొన్నారు.ఒకరి భూమిని మరోకరు ఆక్రమించుకుంటే 14సంవత్సరాలు జైలు శిక్షతో పాటు భూమి విలువలను చెల్లించాల్సి ఉంటుందన్నారు.అదే విధంగా భూమి తనదేనని 6నెలలలో నిరుపించుకోవాలన్నారు.భూ వివాదాల కొరకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు.సముద్రం వద్దకు వచ్చే భక్తులకు,పర్యాటకులకు ప్రభుత్వమే మెరుగైన వసతులను అందిస్తుందని తెలిపారు.పార్టీలకు అతీతంగా సిఎం సహాయ నిధులను మంజూరు చేయటం జరుగుతుందన్నారు.



# డాక్టర్ కోడెల శివరామ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**రొంపిచర్ల, నవంబర్ 23 ప్రభాతవార్త :** ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాన్ని శనివారం పట్టణంలోని రాజాగారికోటలో యువనేత డాక్టర్ కోడెల శివరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపి ప్రథమ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయాల సాధనే లక్ష్యంగా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. శంకర నేత్రాలయం సహకారంతో కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైద్యులు కంటి పరీక్షలను నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి మందులను అందజేశారన్నారు. అదే విధంగా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళను అందజేసినట్లు తెలియజేశారు. భవిష్యత్తులోనూ ఉచిత వైద్య శిబిరాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా డాక్టర్ కోడెల శివరామకృష్ణ తెలియజేశారు.



# ఘనంగా శ్రీసుబ్రమణ్యం స్వామి కళ్యాణం

**కర్లపాలెం ,నవంబర్23, ప్రభాతవార్త:** శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో గత 23 సంవత్సరాలుగా దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కర్లపాలెం ఎంవిరాజు పాలెంలోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసం పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.కూనం లక్ష్మయ్య,మున్నం శ్రీకాంత్ రెడ్డి దంపతులు దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.అధిక సంఖ్యలో భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. గ్రామస్థులు సహకారంతో 3వేల మందికి అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# రాజకీయాలలో పవన్‌కళ్యాణ్ చరిత్ర సృష్టిస్తున్నారు : జనసేన

నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త : జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ దేశ రాజకీయాలలో చరిత్ర సృష్టిస్తున్నారని శనివారం జనసేన నాయకులు అన్నారు. ఏపిలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ఆయన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అన్నారు. గేమ్ ఛేంజర్‌గా రాజకీయ పార్టీని నడపడం అద్భుతమన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేసి ఎన్డీయేకు పట్టాభిషేకాన్ని పవన్‌కళ్యాణ్ చేశారన్నారు. రాబోయే రోజుల్లో జాతీయ రాజకీయాలలో పవన్ ఎంతో ప్రభావితం చూపిస్తారన్నారు. మహారాష్ట్రలో మరోఛత్రపతిగా పవన్‌కళ్యాణ్ ఆవిర్భవించారని జనసేన నాయకులు అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, మిరియాల వెంకట సుబ్బమ్మ, గోవిందు, ఆర్కే యాదవ్, సాంబశివరావులు అన్నారు.

# నరసరావుపేట పట్టణ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రంగా ఉన్న నరసరావుపేట పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం పట్టణంలోని 34వ వార్డులో ఆయన పర్యటించారు. అదే విధంగా ప్రకాష్‌నగర్‌లోని 60 అడుగులరోడ్డులో నిర్మాణంలో ఉన్న కల్వర్టులు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డ్రైన్లలో ప్లాస్టిక్ కవర్లు, కొబ్బరిబొండాలు వంటివి వేయవద్దన్నారు. ఎవరి ఇంటి ముందు వారు పరిశుభ్రతను పాటిస్తే ఆ ప్రాంతం, కాలనీ, వార్డు క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంటాయని తెలియజేశారు. పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ అంటువ్యాధులు దరిచేరకుండా చేయడంలో ప్రజలందరూ తమవంతు పాత్రను బాధ్యతగా పోషించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి

**నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని ప్రధాన సివిల్ న్యాయ అధికారి పూర్ణిమ అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనలతో డిసెంబర్ 14న లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. కోర్టు ఆవరణలో పోలీస్ అధికారులు, న్యాయవాదులతో వారు సమీక్ష నిర్వహించారు. కేసులను పెద్ద సంఖ్యలో రాజీ మార్గం ద్వారా పరిష్కరించాలన్నారు. ఇందుకు కక్షిదారులకు సూచనలు చేయాలన్నారు. రాజీ పడేందుకు అవసరమైన చట్ట, న్యాయపరమైన విషయాలను వారికి తెలియజేయాలన్నారు.

# మన రాజ్యాంగం మహోన్నతం : అమరావతి హైకోర్టు జస్టిస్ జి రామకృష్ణప్రసాద్

**పొన్నూరు, నవంబర్ 23,ప్రభాతవార్త:** ప్రపంచ దేశాలలోని రాజ్యాంగాలలో మన దేశ రాజ్యాంగం మహోన్నతమైనదని అమరావతి హైకోర్టు జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లా డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హైకోర్టు జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు న్యాయ శాస్త్రాన్ని అభ్యసించి సమాజంలోని ప్రతి ఒక్కరికి న్యాయం దక్కేలా కృషి చేయాలన్నారు. న్యాయశాస్త్రాన్ని అభ్యసించే విద్యార్థులు ప్రతి రోజూ కొత్తవిషయాలను, సరికొత్త టెక్నాలజీలను నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. భారత పౌరులు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను కాపాడుటకు రాజ్యాంగంలో సమానత్వపు హక్కు, వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యపు హక్కు, దోపిడీని నిరోధించే హక్కు, మత స్వాతంత్ర్యపు హక్కు, విద్య, సాంస్కృతిక హక్కులను రాజ్యాంగంలో పొందుపరచి వీటి పరిరక్షణ బాధ్యతలను న్యాయస్థానాలకు అప్పగించిం దన్నారు. సమాజంలోని ప్రతి సమస్యను పరిష్కరించేది లాయరేనని పేర్కొన్నారు. న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులు ప్రతి రోజూ సమాజంలో ఎటువంటి సంఘటనలు, పరిణామాలు సంభవిస్తున్నా యో గమనిస్తూ ఉండాలన్నారు. న్యాయవాద వృత్తి సవాళ్లతో కూడుకున్నదని, ఇందులో రాణించాలనుకునే విద్యార్థులు పుస్తకాలు, జర్నల్స్ బాగా చదవాలన్నారు. ప్రస్తుతం డిజిటలైజేషన్, సైబర్ నేరాలు పెరుగుతున్నందున వల్ల న్యాయశాస్త్రం చదివే విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి కొత్త టెక్నాలజీలపై పట్టు సాధించాలన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ప్రపంచంలో వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్స్, స్పోర్ట్స్, ఎంటర్టైన్మెంట్ వంటి అన్ని రంగాలు కూడా ప్రైవేటేజైషన్ చెందుతుండడం వల్ల ప్రతి ఒక్క కంపెనీ వారికి సంబంధించిన క్లైయింట్లతో అగ్రిమెంట్లు, చట్టాలు చేసుకొంటున్నాయన్నారు. ఈ నేపథ్యంలో న్యాయశాస్త్రం చదివిన విద్యార్థులకు విపరీతమైన డిమాండ్ పెరిగిందన్నారు. న్యాయశాస్త్రమంటే కోర్టులో వాదన చేసేవారు మాత్రమే కాదని, ప్రతి పరిశ్రమ, కంపెనీలలో న్యాయశాస్త్రం చదివిన లీగల్ డిపార్టుమెంట్ ఉండాల్సిన పరిస్థితి




ఏర్పడిందన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పలు కార్యక్రమాల్లో సత్తాసచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వీసి కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ల శాతం పెంచాలి

## -ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ గోళ్ళమూడి

**గుంటూరు విద్య, నవంబర్ 23,ప్రభాతవార్త :** సమాజంలో మాల మాదిగలు నేటికి అంటరా నితనం అత్యాచారాలు,ధూషణలకు గురవుతున్నా రని,ఆదిపత్య కులాలతో సమానంగా వారు ఎదగలేదని,ఎస్సీలు ఇప్పుడు 25శాతం సమాజంలో ఉన్నారని జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని ప్రముఖ సామాజిక వేత్త గోళ్ళమూడి రాజసుందరబాబు పేర్కొన్నారు. అంబేడ్కర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాజసుందరబాబు మాట్లాడారు. నవంబర్ 26వ తారీఖున రాజ్యాంగ ఆమోదిత దినోత్సవాన్ని రాజ్యాంగ పరిరక్షణ దినంగా జరుపుతున్నామని,ఆ రోజున చలో గుంటూరు కార్యక్రమాన్ని భారీ ర్యాలీగా నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి,నిర్ధేశించిన 7డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందిస్తామని ప్రముఖ సామాజిక వేత్త జాతీయస్థాయి దళిత నాయకులు డాక్టర్ గోళ్ళమూడి అన్నారు.సామాజిక సమానత్వానికి నోచుకోలేని మాల మాదిగ వారి ఉప కులాలని ఆదుకోవాల్సి ందిపోయి,వారి మధ్యన రిజర్వేషన్ల విభేదాలను పెంచి పోషించడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. దేశంలో ఎస్సీలు 25శాతానికి, ఎస్టీలు 10శాతానికి,బిసీలు 37శాతానికి జనాభా పెరిగినందున,ఆ ప్రకారం రిజర్వేషన్లు పెంచాలి్స ఉందని డాక్టర్ రాజసుందరబాబు అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాలను భారత రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్లో చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ గోళ్ళమూడి విజ్ఞప్తిచేశారు. యువతకు ఆయా కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక రుణ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నవంబర్ 26వ తారీఖున రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం జరిపే కార్యక్రమంలో భాగంగా ఉదయం 10గంటలకు శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరం నుంచి భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అంబేడ్కర్ యువజన సంఘాలన్నీ డిమాండ్ల సాధనకు ర్యాలీలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఆలిండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ (ఐక్య) నాయకులు ఆర్.చినరాజు, రాయపూడి మరియదాసు,కూరపాటి అజయ్, పిల్లిసాగర్,నల్లపు నీలాంబరం,డేవిడ్ విలియమ్స్ తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.



# తుపాకుల మీరా మృతి పార్టీకి తీరనిలోటు : మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

**నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం పట్టణంలో పర్యటించారు. 1వ వార్డుకు చెందిన వైకాపా నాయకులు తుపాకుల మీరా కనుమూయడంతో ఆయన మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యక్రమాల్లో వారు చురుగ్గా పాల్గొనేవారని తెలిపారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు. పార్టీ ఎల్లప్పుడూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు, స్థానిక పెద్దలు ఉన్నారు.



# ఈశ్వర్ కళాశాల డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్‌కు సత్కారం

**నరసరావుపేట టౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్‌ను టిడిపి యువ నాయకులు డాక్టర్ కోడెల శివరామ్ శనివారం సత్కరించారు. పట్టణంలోని రాజాగారి కోటలో జరిగిన కార్యక్రమంలో షరీఫ్‌కు అభినందనలు తెలిపారు. యువనేత డాక్టర్ కోడెల శివరామ్ మాట్లాడుతూ మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్.మీరావలి తనయునిగా, ఈశ్వర్ కళాశాల డైరెక్టర్‌గా వారి కుటుంబానికి ఉన్న గౌరవాన్ని డాక్టరేట్ సాధించడం ద్వారా మరింత పెంచారన్నారు. భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించాలని డాక్టర్ కోడెల శివరామ్ ఆకాంక్షించారు. తనను సత్కరించిన పార్టీ నాయకులకు సన్మాన గ్రహీత షరీఫ్ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్.మీరావలి, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# ఐడియా ఫోర్జ్ నుండి విప్లవాత్మక ఫ్లైట్ పెట్రోల్ డ్రోన్

**విజయవాడ, నవంబర్ 23, ప్రభాత'వార్త' :** ప్రజా భద్రత, చట్టాల అమలుకోసం విప్లవాత్మక ఫ్లైట్ పెట్రోల్ డ్రోన్‌ను ఆవిష్కరించినట్లు ఐడియా ఫోర్జ్ టెక్నాలజి లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఈవినూత్న యుఎవితో సంక్లిష్టమైన పట్టణ సవాళ్ళయిన ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర ప్రతిస్పందన, నేరాల నివారణ తదితర సేవల్లో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తు పోలీస్ బలగాలకు కార్యాచరణ సామర్థ్యం, ప్రజాభద్రత ల్లో మెరుగైన ఫలితాలను అందించడానికి ఐడియా ఫోర్జ్ సహకారం అందిస్తుందన్నారు.

# ఐఐటి ముంబైతో సాంసంగ్ ఆర్అండ్‌డి ఇన్సిట్యూట్ ఎంఓయు

**విజయవాడ, నవంబర్ 23, ప్రభాత'వార్త' :** ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజి (ఐఐటి బాంబే)తో పరిశ్రమ విద్యాపరమైన సహకారం కోసం అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు నోయిడా లోని సామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇన్సిట్యూట్ సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఈ ఎంఓయు ద్వారా కృత్రిమ మేథస్సు (ఏఐ), డిజిటల్ ఆరోగ్యం, ఇతర క్లిష్టమైన రంగాల్లో పురోగతిని అన్వేషిస్తాయన్నారు. ఐదేళ్ళ భాగస్వామ్యంతో ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులను ఐఐటి ముంబై విద్యార్థులు, అధ్యాపకులకు శాంసంగ్ ఇంజనీర్లతో కలిసి పనిచేసే అవకాశం అందిస్తుంధని, శాంసంగ్ ఇంజనీర్లకు ప్రత్యేక శిక్షణ, ధ్రువీకరణ కార్యక్రమాలతో ఇంజనీర్లను సన్నద్ధం చేస్తుందన్నారు.

# రైతు సేవ కేంద్ర్రాలద్వారా ధాన్యం కొనుగోలు

**నిజాంపట్నం, నవంబరు 23, ప్రభాతవార్త:** రైతు సేవ కేంద్రాలద్వారా రా ష్ట్రంలో రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మండల వ్యవసాయశాఖ అధికారి శారద అన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ సాధారణ రకం 75 కిలోల బస్తా రూ.1725లని, గ్రేడ్ ఎ రకం రూ.1740లని ఆమె తెలియజేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని రైతు సేవ కేంద్రాలద్వారా ప్రభుత్వానికి విక్రయించి లబ్ధి పొందాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ షాకీర్‌పాషా, విఆర్‌ఓలు, విఎఎలు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

**దుర్గి, నవంబర్ 23, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ప్రముఖ ఆధ్యాత్మిక గురూజి లక్ష్మీనరసి ంహమూర్తి అన్నారు. శ్రీసత్యసాయి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం దుర్గి సత్యసాయి మందిరంలో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.తెల్లవారు జామునే సత్య సాయి భక్తులు నగర సంకీర్తన నిర్వహించారు.అనంతరం జరిగిన వేడుకల్లో గురూజి లక్ష్మీనరసింహమూర్తి మాట్లాడుతూ సత్యసాయిబాబా బోధించిన 10 సూత్రాలను వివరించారు. ఆధ్యాత్మిక చింతనతో జీవించాలన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. సత్యసాయి మందిర కమిటి నిర్వాహకులు పలుచూరి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కపలవాయి వెంకటసుబ్బయ య్య, ఎగటీల కోటయ్య, చీదెళ్ళ రత్తయ్య,పల్చూరి నాగేశ్వరరావు, కాసుల ప్రసాద్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# వాహనాల తనిఖీలు

**రాజుపాలెం, నవంబర్ 23 ప్రభాతవార్త :** రాజుపాలెం మండలం కొండమోడు పోలీస్ అవుట్ పోస్ట్ నందు శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎస్.ఐ. వేణుగోపాల్ ఈ సందర్భంగా వాహనాలు నడిపే డ్రైవర్లకు లైసెన్స్, వాహనపత్రాలను సక్రమంగా ఉన్నాయా లేవా అని క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే లైసెన్స్, వాహనపత్రాలు సరిగా లేని వాహనదారులకు అపరాధ రుసుం విధించారు. ఎస్.ఐ. వేణుగోపాల్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటంతో పాటు వాహనపత్రాలను వారి వారి వాహనాలలో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అతివేగం ప్రమాదకరమన్నారు. అలాగే పరిమితికి మించి ఆటలలో ప్రయాణించరాదని వాహన డ్రైవర్లకు సూచించారు.



# మిల్లర్లు అందరూ రైతులకు సహకరించాలి : తహశీల్దార్

**కొల్లూరు, నవంబరు 23 (ప్రభాతవార్త) :** ఆర్.ఎస్.కె.సిబ్బంది అందరూ అధాన్యం



కొనుగోలు గురించి గ్రామాల్లో ప్రచారం చేయాలని రేపల్లె ఏడిఏ విజయ్‌బాబు అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెసి ఆదేశాల మేరకు వరి సాగు చేసిన ఆర్ఎస్‌కె సిబ్బంది మిల్లర్స్ ప్రొక్యూర్‌మెంట్ సిబ్బందికి ఆయన తగు సూచనలు ఇచ్చారు. అదే విధంగా వరిసాగు చేసిన ఆర్ఎస్‌కె సిబ్బందికి ప్రోక్యూర్‌మెంట్ సిబ్బందికి, స్టాఫ్‌కి, రైస్ మిల్లు యజమానులకు జేసీ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించడం జరిగిందని కొల్లూరు మండల వ్యవసాయ అధికారి ఆర్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా కొల్లూరు తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తేమ శాతం గురించి రైతులు ఎటువంటి ఫిర్యాదులు చేసిన తహశీల్దార్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన తేమ శాతం గురించి ఎటువంటి ఫిర్యాదులు చేసినా తహశీల్దార్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన తేమ శాతం చెక్ చేసే మిషన్ ద్వారా చెక్ చేసినప్పుడు రైతులు చేసిన ఫిర్యాదులు నిజమని తేలితే ఆ మిల్లు యజమాని యొక్క లైసెన్స్ రద్దు చేస్తామని ఆయన అన్నారు. మిల్లర్లు అందరూ రైతులకు సహకరించి ప్రొక్యూర్‌మెంట్ సజావుగా జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు. ఏ ఒక్కరైతేనా కొనుగోలు కేంద్రాల గురించి తెలియదని చెప్పిన ధాన్యం కొనుగోలు చేయడం లేదని చెప్పిన ఆర్ఎస్‌కె సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. కొల్లూరు ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ అందరూ ఆర్ఎస్‌కె స్టాఫ్, ప్రొక్యూర్‌మెంట్ సిబ్బంది, మిల్లర్లు అందరూ సహకరించి కొల్లూరు మండలానికి మంచిపేరు తేవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైస్‌మిల్లర్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనసమారాధన

**అమృతలూరు, నవంబర్ 23, ప్రభాతవార్త:** భోళాశంకరునికి అతిప్రీతిప్రాయమైన కార్తీకమాసం పురస్కరించుకొని మండల సమాఖ్య కార్యాలయం ఆధ్వర్యంలో మండల యానిమేటర్లు యలవర్రు రోడ్డు ప్రక్కన కొబ్బరి తోటలో శనివారం కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటలో ఉసిరి చెట్టు వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చల్లని ఆహ్లాదకరమైన వాతావరణలో ఉసిర చెట్టు దగ్గర అధికారులు, సిబ్బంది, యానిమేటర్లు అందరూ కలసి వనబోజనాలు చేశారు. కార్యక్రమంలో తహశీల్ధార్ కె.నెహ్రూబాబు, ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ, ఏపిఎం ఎస్‌పి రాంబాబు, ఎంఇఓ2 కె.రమేష్‌బాబు, బ్యాంక్ సిబ్బంది, సిసిలు శోభారాణి, ఎం.నాంచారయ్య, బి.అంజనేయులు, బలరామకృష్ణ, మండల సమాఖ్య కార్యాలయం సిబ్బంది, యానిమేటర్లు పాల్గొన్నారు.





# మోహన్ బాబు 'కన్నప్ప' లుక్ రిలీజ్

అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్ కేటాయించి డా.మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అన్ని అప్ డేట్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొల్పాయి. ఈ క్రమంలోనే టాలీవుడ్ దిగ్గజం మోహన్ బాబు 50 ఏళ్ల నట ప్రస్థానంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కన్నప్ప నుంచి మంచు మోహన్ బాబు లుక్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ ద్వారా కన్నప్ప సినిమాలో మహాదేవ శాస్త్రిగా మోహన్ బాబు కనిపించనున్నారని స్పష్టం చేశారు. తాజాగా వదిలిన పోస్టర్‌లో.. మహాదేవ శాస్త్రిగా మోహన్ బాబు గంభీరమైన లుక్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వదిలిన పోస్టర్స్, టీజర్ మూవీపై అంచనాలు పెంచగా, తాజాగా వదిలిన మోహన్ బాబు పోస్టర్ బజ్ క్రియేట్ చేసింది. సినిమాలో ఈ క్యారెక్టర్ ఏ రేంజ్‌లో ఉండనుందా? అనే క్యూరియాసిటీ నెలకొల్పింది. కన్నప్ప ఏ తరానికి అయినా కొత్తగానే ఉంటుందని, భక్తి భావం, ధూర్జటి మహాకవి ఎలా రాశారు? శ్రీకాళహస్తి మహత్యం ఏంటి? అన్నది ఈ చిత్రంలో చూపించబోతున్నామని ఇప్పటికే మోహన్ బాబు చెప్పడం.. అందుకు తగ్గట్టుగా కొత్త పోస్టర్స్ వదులుతుండటం కన్నప్పపై ఓ రేంజ్ అంచనాలు క్రియేట్ చేస్తోంది. పరమేశ్వరుడు ఇచ్చిన ఆజ్ఞతోనే ఈ సినిమా తీశాం అని మోహన్ బాబు అన్నారు. ఈ సినిమాలో మోహన్ బాబు మనవడు, మంచు విష్ణు తనయుడు అవ్రామ్ సినీ ఎంట్రీ ఇస్తుండటం విశేషం. ఓ వైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు కన్నప్ప సినిమాపై బజ్ క్రియేట్ చేయడంలో సక్సెస్ అయ్యారు మేకర్స్. మోహన్ బాబు నటిస్తూ నిర్మిస్తున్న ఈసినిమాపై జనాల్లో చర్చలు నడుస్తున్నాయి. ఈ మూవీ టాలీవుడ్ లో ఓ మైలురాయి అవుతుందని చెప్పుకుంటున్నారు.

# 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్

సంచనాలకు కేరాఫ్‌గా మారిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీబడ్జెట్ చిత్రం గేమ్ చేంజర్. ఓ వైపు అభిమానులు, మరోవైపు సినీ ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. ఈసినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. గేమ్ చేంజర్‌ను ఎస్వీసీ, ఆదిత్యరామ్ మూవీస్ సంస్థలు తమిళంలో విడుదల చేస్తుండగా హిందీలో ఏఏ ఫిలిమ్స్ అనిల్ తడాని రిలీజ్ చేస్తున్నారు. పక్కా ప్రమోషనల్ స్ట్రాటజీతో సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌కు నెక్స్ట్ రేంజ్‌లో సినిమా ఉండేలా డైరెక్టర్ శంకర్ సినిమాను రూపొందిస్తున్నారు. తాజాగా గేమ్ చేంజర్ మరో సెన్సేషన్ క్రియేట్ చేయటానికి సిద్ధమైంది. ఇండియన్ సినీ హిస్టరీలో ఇప్పటి వరకు మరే సినిమా చేయని అద్భుతాన్ని ఆవిష్కరించనుంది. డిసెంబర్ 21న అమెరికాలో గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ అత్యంత భారీగా జరగనుంది. కర్టిస్ కల్వెల్ సెంటర్, 4999నామన్ ఫారెస్ట్, గార్లాండ్ టి.ఎక్స్ 75040 ఈ ముందస్తువేడుకి వేదిక కానుండటం విశేషం. చిత్ర యూనిట్‌తో పాటు ప్రముఖులందరూ ఈ వేడుకకి హాజరుకాబోతున్నారు. సినిమాపై అంచనాలు నెక్స్ట్ లెవల్‌కు చేరుకున్న క్రమంలో ఛరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి ఆధ్వర్యంలో ఇంత భారీగా జరగనున్న వేడుక అందరిలోనూ ఎగ్జయిట్‌మెంట్‌ను ఎంతగానో పెంచుతోంది. ఛరిష్మా డ్రీమ్స్‌పై ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్‌గా ఇండస్ట్రీ, యు.ఎస్ డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిటర్ సర్కిల్‌లో, ఎంట్రప్రెన్యూరర్‌గా బిజినెస్ సర్కిల్‌లో గుర్తింపు సంపాదించుకున్న రాజేష్, యు.ఎస్‌లో ఓ తెలుగు సినిమాకు ఇప్పటి వరకు జరగలేదు..జరగబోదు అనేంత భారీ స్థాయిలో గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నారు. రామ్ చరణ్‌పై అభిమానంతో రాజేష్ కల్లెపల్లి ఇంత పెద్ద ఈవెంట్‌ను చేయనుండటం అనేది ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సందర్భంగా ఛరిష్మా డ్రీమ్స్ ప్రొడ్యూసర్, యు.ఎస్ ఎగ్జిబిటర్ రాజేష్ కల్లెపల్లి మాట్లాడుతూ తెలుగు సినిమాల్లోనే కాదు, ఇండియన్ సినీ ఇండస్ట్రీలోనే ఇప్పటి వరకు యు.ఎస్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించలేదు. తొలిసారి గేమ్ చేంజర్ సినిమా కోసం భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను అమెరికాలో చేయబోతున్నందుకు ఆనందంగా ఉంది. ఈవెంట్‌ను సక్సెస్‌ఫుల్‌గా చేయటానికి ఇప్పటి నుంచే ప్లానింగ్ చేస్తున్నాం. ఈ అవకాశాన్ని ఇచ్చిన అందరికీ నా యొక్క ధన్యవాదాలు అన్నారు.



# నాగ చైతన్యకు తండేల్ టీం బర్త్ డే విషెస్

యువ సామ్రాట్ నాగ చైతన్య మచ్ అవైటెడ్ ఫిల్మ్ తండేల్ హ్యూజ్ బజ్ సృష్టిస్తోంది. ఫస్ట్ సింగిల్ బుజ్జి తల్లి విడుదలైన తర్వాత ఎక్సయిట్మెంట్ నెక్స్ట్ లెవల్‌కి చేరుకుంది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ఈ ట్రాక్ మ్యూజిక్ చార్ట్‌లలో అగ్రస్థానంలో నిలిచి, ఇన్సంట్ హిట్ అయింది. నాగ చైతన్య, సాయి పల్లవి జోడిగా కనిపించిన బుజ్జి తల్లి మెలోడిక్ మాస్టర్ పీస్‌గా నిలిచి, సినిమా మ్యూజికల్ జర్నీకి చార్ట్‌బస్టర్ టోన్‌ని సెట్ చేసింది. నాగ చైతన్య పుట్టినరోజు జరుపుకుంటున్నారు. నాగ చైతన్యకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, తండేల్ మేకర్స్ పవర్ ప్యాక్డ్ యాక్షన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. చేతిలో బరువైన యాంకర్‌ను పట్టుకుని, వర్షపు తుఫాను మధ్య ఓడపై నాగ చైతన్య నిలబడి కనిపించారు, అతని ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్, పవర్ ఫుల్ ప్రజెన్స్ దృఢ సంకల్పాన్ని తెలియజేస్తుంది. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా నిలవనుంది.



నాగ చైతన్య పొడవాటి జుట్టు, మ్యాసీగడ్డంతో రగ్గడ్ అవతార్‌లో కనిపించారు. తన ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో అభిమానులను ఆకట్టుకోవడం ఖాయం. నాగ చైతన్య తండేల్ రాజు పాత్రను పోషించిన విధానం ఇండియన్‌సినిమాలో చిరకాలం గుర్తుండిపోతుంది. అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ నిర్మించిన ఈ చిత్రాన్ని యదార్థ సంఘటనల స్ఫూర్తితో రూపొందించారు. షామ్‌దత్ డీవోపీ కాగా, నేషనల్ అవార్డ్ విన్నింగ్ టెక్నీషియన్ నవీన్ నూలి ఎడిటర్. శ్రీనాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్.

# ఐఎఫ్ఎఫ్ఐలో రానా దగ్గుబాటి షో

ప్రతి శనివారం కొత్త ఎపిసోడ్‌లతో రానా దగ్గుబాటి షో భారతదేశం, ప్రపంచ వ్యాప్తంగా 240 దేశాలు స్ట్రీం అయ్యాయి. గోవా నవంబర్21, 2024 భారత దేశంలో మోస్ట్ సెలబ్రేటెడ్ ఎంటర్టైన్మెంట్ డెస్టినేషన్ ప్రైమ్ వీడియో, నవంబర్ 21న ప్రతిష్టాత్మకమైన 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో తన మొట్టమొదటి సెలబ్రిటీ చాట్ షో, రానా దగ్గుబాటి షో వరల్డ్ ప్రీమియర్‌ను నిర్వహించింది. నాని, తేజ సజ్జా పాల్గొన్న అన్‌స్క్రిప్ట్ తెలుగు ఒరిజినల్ సిరీస్ మొదటి ఎపిసోడ్ సజ్జా, ప్రియాంక అరుల్మోహన్ ప్రత్యేక స్క్రీనింగ్‌లో ఆడిటోరియంలో హాజరైన ప్రేక్షకుల నుండి విశేషమైన ఆదరణను పొందారు. స్పిరిట్ మీడియా బ్యానర్‌పై రానా దగ్గుబాటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, హోస్ట్ చేసిన ఈ షోలో నాని, దుల్కర్ సల్మాన్, నాగ చైతన్య అక్కినేని, ఎస్.ఎస్.రాజమౌళి, రామ్ గోపాల్ వర్మ, రిషబ్ శెట్టి, సిద్ధు జొన్నలగడ్డ, శ్రీలీల వంటి అతిథులు మెస్మరైజ్ చేశారు. రానా దగ్గుబాటి షో ప్రత్యేకంగా ప్రైమ్ వీడియోలో నవంబర్ 23 నుండి భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా 240 కంటే ఎక్కువ దేశాలు ప్రదర్శించబడుతుంది. ప్రతి శనివారం కొత్త ఎపిసోడ్‌లు అలరిస్తాయి. వరల్డ్ ప్రీమియర్‌కు 250 మందికి పైగా సినీ ప్రముఖులు హాజరయ్యారు. స్క్రీనింగ్‌లో రానా దగ్గుబాటితో పాటుసోనాల్ కబీ, డైరెక్టర్ హెడ్ మార్కెటింగ్, ప్రైమ్ వీడియో, ఇండియా, శ్రీమతి. శిల్పా రావు తెనుగుల డైరెక్టర్(ఫిల్మ్స్), ఎంటర్‌టైన్‌మెంట్ సొసైటీ ఆఫ్ మినిస్ట్రీఆఫ్ఐఅండ్‌బి, శ్రీమతి తరుణ్ తల్రేజా, జీఎం-ఎన్ఎఫ్‌డిసివద్ద ఉత్పత్తి అండ్ పంపిణి మంత్రిత్వ తదితరులు.



ది రానా దగ్గుబాటి షో యొక్క మొదటి ఎపిసోడ్‌ను ప్రీమియర్ చేయడంతో పాటు క్రియేటర్, హోస్ట్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రానా దగ్గుబాటితో ఎంటర్ టైనింగ్ ఇంటరాక్షన్, ప్రైమ్ వీడియో అన్‌స్క్రిప్ట్ తెలుగు ఒరిజినల్ సిరీస్ ప్రతిష్టాత్మక ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందనను అందుకుంది. ప్రైమ్ వీడియోలో

# నికితా శర్మ నయా లుక్



# 'హరికథ' ట్రైలర్ విడుదల

సరికొత్త కంటెంట్‌ను ఎప్పటికప్పుడు ఓటీటీ లవర్స్‌కు అందిస్తోన్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ హరికథ అనే మరో సరికొత్త వెబ్ సిరీస్‌ను తీసుకొస్తోంది. హాట్ స్టార్ స్పెషల్స్‌గా ఈ సిరీస్ స్ట్రీమింగ్‌కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్‌నిర్మిస్తున్నారు. మ్యాగీ హరికథ సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. దివి, పూజిత పొన్నాడ, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్, మోనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డిసెంబర్ 13 నుంచి హరికథ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్‌కు రాబోతోంది. హరికథ సిరీస్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ధర్మం నశించి, అధర్మం పెరిగినప్పుడు తాను మళ్లీ పుడతానని, ధర్మాన్ని స్థాపిస్తానని శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పినట్లు..పరశురాముడు, నరసింహుడు, వామనమూర్తి..ఇలా శ్రీవిష్ణు అవతారాల రూపంలో ఊరిలో నేరస్తులను శిక్షిస్తుంటాడో అపరిచిత వ్యక్తి. ఆ వ్యక్తి ఎవరు?, ఈ హత్యలు ఎందుకు చేస్తున్నాడు? అనే కోణంలో పోలీసుల ఇన్వెస్టిగేషన్ మొదలవుతుంది. ఈ విచారణలో పోలీస్ ఆఫీసర్‌కు ఎదురైన ఘటనలు ఏంటి? అనేది ఆసక్తికరంగా ట్రైలర్‌లో చూపించారు. నాటకాల్లో దేవుడి పాత్రలు పోషించే నటుడిగా రాజేంద్రప్రసాద్ కనిపించగా, పోలీస్ ఆఫీసర్‌గా శ్రీరామ్ నటించారు.



మైథాలజీ టచ్‌తో ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్‌గా సాగిన హరికథ ట్రైలర్ ఆకట్టుకుంటోంది. నటీనటులు: దివి, పూజిత పొన్నాడ, రాజేంద్ర ప్రసాద్, శ్రీరామ్, మోనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు.

# 'ఎర్రచీర- ది బిగినింగ్' తొలి తొలి ముద్దు సాంగ్ రిలీజ్

బేబి ఢమరి సమర్పణలో శ్రీ పద్మాలయ ఎంటర్టైన్మెంట్స్ శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ఎర్రచీర ది బిగినింగ్. ఈ సినిమాలో నటుడురాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తోంది. ఎర్రచీర ది బిగినింగ్ మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్, హర్రర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కింది. డిసెంబర్ 20న ఎర్రచీర ది బిగినింగ్ తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. సినిమా నుంచి తొలి తొలి ముద్దు సాంగ్ రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శక నిర్మాత, నటుడు సుమన్ బాబు మాట్లాడుతూ మా మూవీలోని తొలితొలి ముద్దు సాంగ్ రిలీజ్ ఈవెంట్‌కు గెస్ట్‌గా వచ్చిన వీర శంకర్‌కి థ్యాంక్స్. ఎర్రచీర ది బిగినింగ్‌సినిమా హారర్, మదర్ సెంటిమెంట్, యాక్షన్‌తో ఉంటుంది. ఇలాంటి సీరియస్ సబ్జెక్ట్‌లో ఒక మంచి రొమాంటిక్ సాంగ్ రూపొందించాలని అనుకున్నాం. భార్య భర్తల మధ్య వచ్చే రొమాంటిక్ సాంగ్ ఇది. ముద్దు అనే పదంతో పాటఉండాలని అనుకున్నాం. మా ఆలోచనకు తగినట్లే జయ సూర్య మంచి లిరిక్స్ ఇచ్చారు. అలాగే ప్రమోద్ ఆకట్టుకునేలా కంపోజ్ చేశారు. ఈ పాటలో సెట్ వర్క్ ఆకర్షణగా నిలుస్తుంది. 3 రోజులు ఈ పాట చిత్రీకరించాం. మేము అనుకున్నట్లే బాగా వచ్చింది. మా ఎర్రచీర ది బిగినింగ్ సినిమాను డిసెంబర్ 20న రిలీజ్ చేయబోతున్నాం. డిసెంబ్ 15వ తేదీ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తాం. తొలి తొలి ముద్దు సాంగ్ రీల్స్, షార్ట్ చేసి మాకు పంపిస్తే ది బెస్ట్ అనిపించిన వాటికి ఫస్ట్ ప్రైజ్ కింద లక్ష రూపాయలు, సెకండ్ ప్రైజ్‌గా యాభై వేలు, థర్డ్ ప్రైజ్ గా పాతిక వేలు బహుమతిగా అందిస్తాం అన్నారు. అతిథిగా వచ్చిన దర్శకుడు వీరశంకర్ మాట్లాడుతూ "ఎర్రచీర ది బిగినింగ్" సినిమాను ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లేందుకు సుమన్ బాబు తన శక్తిమేరకు కృషిచేస్తున్నారు. సినిమా మీద ప్యాషన్ ఉన్న ఇలాంటి వాళ్ల ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలి. మనమంతా వీరికి సపోర్ట్ చేయాలి. రెండేళ్లుగా ఈ సినిమా కోసం సుమన్ బాబు కష్టపడుతున్నాడు. ఇటీవల సోషల్ మీడియాలో ఎర్రచీర ట్రెండ్ అవుతోంది. యాక్షన్, మదర్ సెంటిమెంట్, హారర్, ఇవన్నీ ఒక కథలో కలిపి చేయడం అరుదైన ప్రయత్నం. ఇది ఇంతే ఫ్రెష్‌గా డిసెంబర్ 20న థియేటర్స్‌లోకి రావాలి. ప్రేక్షకాదరణ పొందాలని కోరుకుంటున్నా అన్నారు. సంగీత దర్శకుడు ప్రమోద్ మాట్లాడుతూ సుమన్ నాకు చాలా కాలంగా తెలుసు. ఆయనకు మంచి మ్యూజిక్ టేస్ట్ ఉంది. ప్రమోద్, ముద్దుపదం హైలైట్ చేస్తూ రొమాంటిక్ సాంగ్ చేయాలని నన్ను అడిగారు. మేమంతా పాట ఎలా ఉండాలో డిస్కస్ చేసుకుని రూపకల్పన చేశాం. హీరో హీరోయిన్స్ పాటలో బాగా పర్ ఫార్మ్ చేశారు. ఈ సాంగ్ మూవీకి ఒక హైలైట్‌గా నిలుస్తుంది అన్నారు. లిరిక్ రైటర్ జయ సూర్య మాట్లాడుతూ, తొలి తొలి ముద్దు పాట కాన్సెప్ట్ సుమన్ గారు ఇచ్చిందే. ఆయన ఇలా ఉండాలి పాట అని సజెషన్ ఇచ్చారు. ప్రమోద్ కంపోజిషన్, లిరిక్స్ బాగా కుదిరాయి. అంజనా సౌమ్య, హేమచంద్ర అంతే బాగా పాడారు. ఎర్రచీర ది బిగినింగ్ సినిమాను ప్రేక్షకుల దగ్గరకు చేర్చేందుకు సుమన్‌బాబు చేస్తున్న కృషికి అభినందనలు అన్నారు. హీరోయిన్ కారుణ్య చౌదరి మట్లాడుతూ, తొలితొలి ముద్దు పాట మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. మా మూవీలో ఈసాంగ్ ఆకర్షణగా నిలుస్తుంది. ప్రమోద్‌పాటను బాగాకంపోజ్‌చేశారు. సినిమాలో ప్రేక్షకులకు కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. ముఖ్యంగా కథలో మదర్ సెంటిమెంట్ ఆకట్టుకుంటుంది.



# డిసెంబరులో 'విరూపాక్ష' షూటింగ్

ప్రతిష్టాత్మక, భారీ చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్న సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర సంస్థ మరో భారీ ప్రాజెక్ట్‌ను, ఆసక్తికరమైన చిత్రాన్ని నిర్మిస్తున్నట్లుగా ప్రకటించింది. ఈ చిత్రాన్ని మరో ప్రముఖ నిర్మాణ సంస్థ సుకుమార్ రైటింగ్స్ అసోసియేషన్‌తో నిర్మాణం చేస్తుంది ఎస్వీసీసీ సంస్థ. ఈ సంస్థలు సంయుక్తంగా గత ఏడాది సాయి దుర్గా తేజ్, సంయుక్త మీనన్‌లతో కార్తీక్ దండు దర్శకత్వంలో బ్లాక్‌బస్టర్ మిస్టికల్ థ్రిల్లర్ విరూపాక్ష చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇప్పుడు విరూపాక్ష చిత్రంతో దర్శకుడిగా తన ప్రతిభను చాటి చెప్పిన కార్తీక్ దండు దర్శకత్వంలోనే ఈ తాజా చిత్రాన్ని భారీ చిత్రాల మేకర్ ప్రముఖ బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ కూడా వన్ ఆఫ్ ద ప్రొడ్యూసర్‌గా ఉండటం ఈ సినిమాకు మరో ఆకర్షణ. కాగా ఈ చిత్రంలో వైవిధ్యమైన చిత్రాలతో ప్రామిసింగ్ కథా నాయకుడిగా పేరున్న యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య హీరోగా నటిస్తున్నారు. శనివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా, ఆసక్తికరమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ఒక అద్భుతమైన కన్ను ప్రతీకతో పాటు, రాక్ క్లైంబింగ్ టూల్స్‌తో ఓ పర్వతంపై నిలబడి ఉన్న నాగ చైతన్య కనిపించారు. ఇది ప్రేక్షకులలో భారీ ఆసక్తిని రేకెత్తించింది. విది24 అనే వర్కింగ్ టైటిల్‌తో, ఈ చిత్రం డిసెంబరులో షూటింగ్ ప్రారంభించుకోనుంది. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత ప్రొడక్షన్ విలువలతో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. కార్తీక్ దండు ఈ ప్రాజెక్ట్ కోసం అత్యుత్తమ సాంకేతిక నిపుణులను ఎంపిక చేసుకున్నారు. ప్రత్యేకంగా, ఈ చిత్రానికి అధిక స్థాయిలో దిబి వర్క్ ఉండనుంది. ఇది ప్రేక్షకులకు అద్భుతమైన విజువల్ అనుభూతిని అందించేందుకు సహాయపడుతుంది. శ్యామ్ దత్ ఐఎస్‌సి సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్‌కు బాధ్యతలు స్వీకరించగా, విరూపాక్ష చిత్రానికి అద్భుతమైన సెట్స్ రూపొందించిన ఆర్ట్ డైరెక్టర్ శ్రీ నాగేంద్ర కూడా ఈ చిత్రంలో భాగమవుతున్నారు. కాంతారా మరియు విరూపాక్ష సినిమాలతో ఆకట్టుకున్న అజనీష్ లోక్‌నాథ్ ఈ థ్రిల్లర్‌కు సంగీతం అందించనున్నారు. చిత్రంలో నటీనటుల వివరాలు, ఇతర సమాచారం త్వరలో ప్రకటించనున్నారు.



24-11Pg5.qxd:24-11Pg5.qxd 01/01/01 8:14 AM Page 1



# 26న 'మహా' సిఎం ప్రమాణం



## రేసులో ఫడ్నవిస్‌కు అగ్రస్థానం

## కేంద్ర మంత్రిగా షిండేకు అవకాశం!

## అజిత్‌పవార్‌కు మళ్లీ డిప్యూటీ సిఎం

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించడంతో ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రమాణ స్వీకారం తేదీని కూడా ఖరారుచేసారు. ఈనెల 26వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఉంటుందని కూటమి నేతలు వెల్లడించారు. కూటమి మూడుపార్టీలు సమిష్టిగా కూర్చుని సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తారనిఈ సందర్భంగా షిండే చెపుతున్న సంగతి తెలిసిందే. బిజెపిశాసనసభా పక్ష సమావేశం ఈనెల 25వ తేదీ నిర్వహించాలనినిర్ణయించారు. అలాగే ఎన్సీపీ, శివసేన షిండేనేతలు కూడా అజిత్ పవార్, షిండేలను ముఖ్యమంత్రిగా ప్రకటించాలంటూ ఎవరికి వారు నినాదాలుచేస్తుండటంతో ఇపుడు సీఎం ఎవరన్న ఉత్కంఠపెరిగింది. బిజెపి వర్గాల కథనం ప్రకారం బిజెపి హైకమాండ్ దేవేంద్ర ఫడ్నవిస్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపిక అనివార్యం అని చెపుతున్నారు. అలాగే పార్టీకి ఇతోధికంగా తోడ్పాటునందించిన ఏక్‌నాథ్ షిండేను రాజీనామాచేయించి కేంద్రమంత్రిగా కేబినెట్‌లోకి తీసుకోవాలని బిజెపి అధిష్టానం యోచిస్తున్నట్లు కూడా సమాచారం. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అజిత్‌పవార్, ఏక్‌నాథ్ షిండే లతోఫోన్‌లో మాట్లాడారు. దేవేంద్రఫడ్నవిస్‌తో కూడా మాట్లాడి ప్రభుత్వ ఏర్పాటు ప్రణాళికపై చర్చలుజరిపినట్లు నేతలు చెపుతున్నారు. అంతకుముందే ఫడ్నవిస్ కేంద్రమంత్రి పియూష్ గోయల్‌ను కలుసుకున్నారు. ఇతర బిజెపి నేతలతో కలిసి కేంద్రమంత్రి బిజెపి సీనియర్ నాయకుడు భూపేంద్రయాదవ్‌ను కూడా కలిసి చర్చలుజరిపారు.

ఏక్‌హైతో సేఫ్‌హై,మోడీ హైతో ముమ్‌కిన్ హై అంటూ ఫడ్నవిస్ తన ఎక్స్‌లో పోస్టుచేసారు. ఇప్పటికే రెండుపర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవిస్ హైకమాండ్ పట్ల అంకిత భావంతో కొనసాగుతూ వచ్చారు. అమిత్‌షా ఆదేశాలతో గత ప్రభుత్వంలో షిండే ముఖ్యమంత్రిగా కొనసాగితే ఫడ్నవిస్ డిప్యూటి సిఎంగా కొనసాగేందుకు ఎలాంటి అయిష్టతను చూపించలేదు. అలాగే ఎన్సీపీని చీల్చి అజిత్‌పవార్ నేతృత్వంలో వచ్చిన ఎమ్మెల్యేల కూటమినికూడా తనలో చేర్చుకుని డిప్యూటీగా అజిత్‌కు అప్పగించడాన్ని కూడా తనే సిఫారసుచేసినట్లు సమాచారం. వీటన్నింటి నేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయాల్లో తలపండిననేతగా వెలుగొందుతున్న ఫడ్నవిస్‌కే సీఎం పదవిమళ్లీ దక్కుతుందన్న భావన సర్వత్రా నెలకొంది. ఇక ఎన్సీపీ చీలికవర్గం నేత అజిత్‌పవార్‌కు యధావిధిగా మళ్లీ డిప్యూటి సిఎం పదవిని అప్పగిస్తారన్న ప్రచారం ఊపందుకుంది. ఫడ్నవిస్ మళ్లీ సిఎంగావస్తే హ్యాట్రిక్ సిఎంగా రికార్డు సాధించిన వారవుతారు.



## పార్లమెంటులో వయనాడ్

# గొంతుకనవుతా!

## ఎన్నికల ఫలితాలపై ప్రియాంక గాంధీ

**వయనాడ్, నవంబరు 23:** ప్రత్యక్ష రాజకీయాల్లో అరంగేట్రంచేసి తొలిసారి భారీ మెజార్టీతో గెలిచిన ప్రియాంక వయనాడ్ ప్రజల అభిమానానికి రుణపడి ఉంటానని వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి సిపిఐ నేతపై 4.08 లక్షల మెజార్టీతో గెలిచిన ప్రియాంక ఫలితాలపై స్పందించారు.

మీరునాపై ఉంచిన నమ్మకానికి ఉప్పొంగిపోతున్నానని హర్షం వ్యక్తంచేసారు. పార్లమెంటులో వయనాడ్ గళం వినిపించేందుకు ఎదురు చూస్తున్నానని ఆమె అన్నారు. ఇది మీ విజయం అనిభావించేలా మీ కలలు, ఆశలను అర్థంచేసుకున్న వ్యక్తిగా పార్లమెంటులో నా గళం వినిపిస్తాను. ఈ గౌరవాన్ని అందించి నాపై అపారమైన ప్రేమ చూపించినందుకు ధన్యవాదాలని యుడిఎఫ్‌లోని సహచరులు, కేరళ వ్యాప్తంగా ఉన్న నాయకులు కార్యకర్తలు వలంటీర్లు నాకోసం ఎంతగానో కష్టపడిపనిచేసిన కార్యాలయ ఉద్యోగులకు ధన్యవాదాలన్నారు. మీరంతా రోజుకు 12 గంటలు అవిశ్రాంతంగా నాతోకలిసి ప్రయాణించి మనమంతా నమ్మే ఆశయాలకోసం నిజమైన సైనికుల్లాపనిచేసారని, నా తల్లి, భర్త పిల్లలు అందించిన ప్రేమ, ధైర్యానికి ఈకృతజ్ఞతలు ఎంతమాత్రం సరిపోవన్నారు. రాహుల్ నువ్వు అందరికంటే ధైర్యవంతుడివి. నాకు వెన్నంటి నిలిచినందుకు థాంక్యూ అని ప్రియాంక తన సోషల్‌మీడియా పోస్టులో వెల్లడించారు.



## మసకబారుతున్న మరాఠా యోధుని ప్రతిష్ట

### శరద్‌పవార్‌ను ఆదరించని మరాఠా ఓటర్లు

**ముంబయి, నవంబరు 23:** రాజకీయ కురువృద్ధుడు ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్‌పవార్ ప్రాభవం మహారాష్ట్రలో మసకబారుతోంది. కాంగ్రెస్ పార్టీనుంచి వేరుపడి ఆయన ఎన్సీపీని స్థాపించి రాష్ట్ర రాజకీయాలనుకూడా శాసించారు. అయితే ఆయన అన్న కుమారుడు అజిత్‌పవార్ గత ఏడాది పార్టీని చీల్చి బిజెపి కూటమిలోచేరాడు. దీనితో తాను ప్రారంభించిన పార్టీ తనకు కాకుండాపోయింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తన మార్కురాజకీయాలు నడిపించాలనిచూసిన ఆయన్ను మరాఠా ప్రజలు ఆదరించలేదు. ఎంవిఎకూటమిలోభాగంగా 86 స్థానాల్లో పోటీచేసిన శరద్‌పవార్ ఎన్సీపీ విభాగంకేవలం 13 సీట్లకే పరిమితం అయింది.బారామతినుంచి పోటీచేసిన అజిత్ తన సోదరుడి కుమారుడు ఎన్సీపీ ఎస్పీ అభ్యర్థి యుగేంద్ర పవార్‌పై ఘన విజయం సాధించారు. బిజెపి అజిత్‌ను తట్టుకుని ఆయన కూతురు ఎంపి సుప్రియా సూలే పార్టీని నిలబెట్టగలుగు తారా అన్న సందే హాలు వ్యక్తం అవుతున్నాయి.

# కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపై సిఎం హర్షం



**బెంగళూరు, నవంబరు 23:** మహారాష్ట్రలో ఘోర పరాభవం ఎదుర్కొన్న కాంగ్రెస్ కర్ణాటకలో మూడు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో విజయంసాధించింది. శిగ్గావ్, సండూరు, చెన్నపట్నంలో ఆ పార్టీ అభ్యర్థుల విజయంపై సిఎం సిద్ధరామయ్య హర్షం వ్యక్తం చేశారు. మూడు స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపించిన ప్రజలకు ఎక్స్ వేదికగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విపక్షాలు నిరంతరం దూషణలు, తప్పుడు ఆరోపణలకు ఎదురొడ్డి సాధించి ఈ విజయం ఓ అద్భుతంలా కనపడుతోందన్నారు. ఈ సమయంలో ఈ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, నేతలను అభినందించారు. ఈ గెలుపుతో ప్రభుత్వంపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ ఫలితాలు ప్రజల కోసం పనిచేయాలనే తమ సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయన్నారు. కర్ణాటకలోని చెన్నపట్నంలో జెడిఎస్ అభ్యర్థి, మాజీ సిఎం కుమారస్వామి తనయుడు నిఖిల్ కుమారస్వామిపై శిగ్గావ్, సందురు స్థానాల్లో బిజెపి అభ్యర్థులపై కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. 2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మూడు స్థానాలను మూడు ప్రధాన పార్టీలు గెలుచుకున్నవే. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శిగ్గావ్‌లో బిజెపి అభ్యర్థి బసవరాజ్‌బొమ్మై, చెన్నపట్నంలో జెడిఎస్ అభ్యర్థి కుమారస్వామి, సండూరులో కాంగ్రెస్ అభ్యర్థి తుకారాం అప్పట్లో గెలిచారు. ఈ ముగ్గురూ 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి తమ శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా చేయడంతో ఉపఎన్నికలు అనివార్యమయ్యాయి. అయితే తాజాగా నిర్వహించిన ఉప ఎన్నికల్లో గతంలో గెలిచిన స్థానాన్ని నిలబెట్టుకోవడంతో పాటు మరో రెండుస్థానాలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. మహారాష్ట్రలో ఘోర పరాజయంతో కాంగ్రెస్ గట్టి దెబ్బ తగినప్పటికీ, ఝార్ఖండ్‌లో జెఎంఎం,కాంగ్రెస్ కూటమి గెలుపు స్వల్ప ఊరట కలిగిస్తోంది.

## ఒకే పార్టీ ఒకదేశం దిశగా వెళుతున్నాం!

### మహారాష్ట్ర ఫలితాలపై శివసేన థాకరే వెల్లడి

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలతో దేశం ఒకే పార్టీ ఒకదేశం దిశగా ముందుకు సాగుతోందని శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్‌థాకరే వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఘోర పరాజయం అనంతరం ఆయన ఫలితాలను విశ్లేషించుకుని ప్రజలకుమరింత చేరువ అయ్యేందుకు కృషిచేస్తామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా విజయాలు సాధించిన నాలుగు నెలలకే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతటి ఘోరపరాజయానికి గల కారణాలను విశ్లేషిస్తామన్నారు. ఎంవిఎ ర్యాలీలకు ప్రజలు భారీగానే తరలివచ్చారని, అధికార మహాయుతికంటే మెండుగా హాజరయ్యారని, ప్రజలు మా ప్రసంగాలు ఓర్పుతో విన్నారన్నారు. ఒక ఖాళీ కుర్చీ ఎలా ఓట్లను సాధించుకోగలదో అంతుబట్టకుండా ఉందన్నారు. ఈసందర్భంగా జెపినడ్డాచేసిన వ్యాఖ్యలను థాకరే గుర్తుచేసారు. భవిష్యత్తులో ఒక్క పార్టీమాత్రమే ఉంటుందని, ఇపుడు అదే దిశగా వెళుతున్నామని, ఒకేపార్టీ ఒకదేశం దిశగా ముందుకువెళుతున్నామని అన్నారు. అయితే తమపార్టీ ఆశలు సజీవంగా ఉన్నాయని, తల్లకిందులయిన ఫలితాలను మళ్లీ మెరుగుపరుచుకోగలమని అన్నారు.

# ఖైబర్‌ఫక్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లో హింస

## 24 గంటల్లోనే 18 మంది మృతి



**పెషావర్, నవంబరు 23:** పాకిస్థాన్‌లోని ఖైబర్‌ఫక్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లోజరిగిన హింసలో 18 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 30 మందికిపైగా గాయపడ్డారు. వాహనాల కాన్వాయ్‌పై దాడి అనంతరం ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులోని కుర్రం జిల్లా అలీజాయ్, బగన్ తెగలమధ్య ఈ ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో 47 మందివరకూ హత్యకు గురయ్యారు. మరోవైపు బలిషెల్, ఖార్‌కాలీ, కుంజ్ ఆలీజాయ్, మక్బాల్‌లో సైతం కాల్పులు కొనసాగుతున్నాయి. భారీ ఆయుధాలతో ఒకరిపై ఒకరు దాడులుచేసుకుంటున్నారు. ఈఘర్షణల్లో ఇప్పటివరకూ 18 మంది చనిపోగా 30 మంది గాయపడ్డారు. ఈ ఘర్షణల్లో 30 మంది చనిపోయినట్లు ప్రైవేటు కథనాలు వస్తున్నాయి. ఈ అల్లర్లలో ఇండ్లతోపాటు దుకాణాలుసైతం ధ్వంసం అయ్యాయి. ఘర్షణల కారణంగా సురక్షిత ప్రాంతాలకు ప్రజలందరూ పరారయ్యారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతోశనివారం విద్యాసంస్థలను మూసివేసారు. బగన్, మండూరి, ఓచాట్‌లో 50 మందికిపైగా ప్రయాణీకుల వాహనాలపై దాడులుచేసారు.ఈ క్రమంలో ఆరువాహనాలు ఢీకొనడంతో మహిళలు, పిల్లలుసహా 47 మంది ప్రాణాలు కోల్పోయారు. వాహనాలు పరాచినార్‌నుంచి ఖైబర్ ఫక్తూన్‌ఖ్వారాజధాని పెషావర్‌కు వెళుతుండగా ఈఘటన చోటుచేసుకుంది. బాధితుల్లో ఎక్కువ మంది షియా వర్గంముస్లింలే ఉన్నారు.

## మహారాష్ట్రలో బిజెపికి సీట్ల సునామీ: ఫడ్నవిస్



**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి అద్భుత విజయం సాధించింది. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలకు సైతం అందని రీతిలో సీట్లు సాధించి సునామీ సృష్టించింది. ఈ అఖండ విజయంపై బిజెపి సీనియర్ నేత, మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ప్రజలంతా నరేంద్రమోడీ వెంటే నిలిచారనడానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఇలాంటి భారీ విజయం సాధించడంలో సహకరించిన మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనేక తప్పుడు ఆరోపణలు, బూటకపు కథనాలను ప్రచారం చేయడం, మతం ఆధారంగా ఓటర్లను వేరు చేయడం వంటి విపక్ష పార్టీల ప్రయత్నాలను జనం విఫలం చేశారన్నారు. తమ కూటమి విజయంపై ముంబయిలో విలేకరులతో మాట్లాడారు. మహారాష్ట్ర ఓటర్లు, పార్టీ శ్రేణులు, నేతల మద్దతు వల్లే విపక్షాల చక్రవ్యూహంను విచ్ఛిన్నం చేయడంలో తాను విజయంతమయ్యానన్నారు. ముఖ్యమంత్రి పదవి విషయంలో ఎలాంటి వివాదం లేదని, తదుపరి సిఎం ఎవరనే విషయంపై మహాయుతి నేతలు నిర్ణయిస్తారని ఫడ్నవిస్ స్పష్టంచేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక మూడుపార్టీలకుచెందిన నేతలు కూర్చుని నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈనిర్ణయం అందరికి ఆమోదయోగ్యంగానే ఉంటుందన్నారు. సిఎం ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని పార్టీనే బాలాసాహెబ్ ఠాక్రే నిజమైన శివసేన అని ప్రజలే చూపించారన్నారు. ఇది బిజెపి విజయమన్న ఫడ్నవీస్ ఇందులో తన పాత్ర చాలా చిన్నదేనన్నారు.

## బీరూట్‌పై ఆగని ఇజ్రాయెల్ దాడులు

**బీరూట్,నవంబరు 23:** లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో ఒక భవనం నేలమట్టం అయింది. దీనితో ఆ భవనంలో ఉన్న 11 మంది మృతిచెందగా మరో 20 మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్‌జరిపిన దాడిలో ఎనిమిది అంతస్తులభవనం పూర్తిగా ధ్వంసం అయింది. అధిక జనాభా సాంద్రత కలిగిన బస్తాజిల్లాపై ఐదు క్షిపణులతో దాడి జరిగింది. ఇజ్రాయెల్ దాడితో నగరంలోపేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనపట్ల ఇజ్రాయెల్ మిలిటరీ ఎలాంటిప్రకటనచేయలేదు. బస్తాకు ఎమర్జెన్సీ దళాలు చేరుకున్నాయి.శిథిలాలను తొలగించేందుకుప్రయత్నాలుప్రారంభించారు. ఈ వారంలో నాలుగోసారి బీరూట్‌పై ఇజ్రాయెల్ దాడులుచేసింది.

# దశ లవారీగా తుంగభద్ర డ్యాం గేట్ల మార్పు

## గేట్ల మార్పిడిపై సుదీర్ఘ చర్చ

### ప్రాజెక్టుపై చర్చ లో అభ్యంతరం వ్యక్తం చేసిన తెలంగాణ ప్రతినిధి

**అనంతపురం, నవంబరు 23, ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్ర, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్ట్ అయిన తుంగభద్ర జలాశయం గేట్లను మార్చాలన్న తుంగభద్ర బోర్డు ప్రతిపాదనకు దశలివారీగా మార్పునకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ అధికారులు అంగీకరించారు.. గేట్ల మార్పిడిపై నిపుణుడు బజాజ్ ఇచ్చిన నివేదిక పై సభ్యులు పూర్తిస్థాయిలో చర్చించారు. టీబి బోర్డు చైర్మన్ ఎస్ఎన్ పాండే అధ్యక్షతన శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో తుంగభద్ర జలాశయం 33 గేట్లు మార్చాలని ప్రతిపాదించారు. కేంద్ర జలవనుల శాఖ సంయుక్త కార్యదర్శి రిచా మిశ్రా, తెలంగాణ ప్రతినిధి అనిల్ కుమార్‌లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గేట్ల మార్పిడిపై తమ అభిప్రాయాలు తెలియజేశారు. కర్ణాటక ప్రతినిధిగా జలవనురుల శాఖ కార్యదర్శి కృష్ణ మూర్తి కులకర్ణి, ఆంధ్ర ప్రతినిధిగా చీఫ్ ఇంజనీర్ నాగరాజు తదితర అధికారులు హాజరయ్యారు. సమావేశంలో గేట్లు దశలవారీగా మార్చాలని ఏకాభిప్రాయంతో వచ్చారు ఇదే సమయంలో జాతీయ జలాశయ భద్రతా సంస్థకు లేఖ రాసి గేట్ల మార్పుడిపై తమ అభిప్రాయాలు తెలుసుకోవాలని కొందరు సభ్యులు కోరినట్లు తెలిసింది. ఇప్పుడు నిపుణుడు ఇచ్చిన నివేదికతో పాటు రెండో అభిప్రాయాన్ని కూడా తీసుకుంటే బాగుంటుందని, అందుకు లేఖ రాయాలని సభ్యులు కోరారు.కొత్త గేట్లు అమర్చాలని నిపుణుల కమిటీ నివేదికను బోర్డు సమావేశంలో సభ్య కార్యదర్శి ఓఆర్కే రెడ్డి ప్రవేశ పెట్టారు. దీనిని మూడు రాష్ట్రాల అధికారులు ఆమోదించారు. దశలవారీగా గేట్లనుమార్చాలని అధికారులు నిర్ణయించారు.. ఇదే సమయంలో తుంగభద్ర జలాశయం ఎగువ భాగంలో కర్ణాటక ప్రభుత్వం తమ అవసరాల కోసం నిర్మిస్తున్న నలిని ప్రాజెక్టుకు టీవీ బోర్డు అనుమతి ఇవ్వాలని కర్ణాటకప్రతినిధి సమావేశంలోకోరగా తెలంగాణ ప్రతినిధి వ్యతిరేకించినట్లు తెలియ వచ్చింది..

## మహారాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రాధాన్యత ఇచ్చింది,

# అందుకే ప్రజలు పట్టం కట్టారు

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ, నవంబరు 23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి దూసుకుపోతోంది. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ ఎలాంటి పోటీ ఇవ్వలేకపోయింది. ఈ నేపథ్యంలో బిజెపి సీనియర్ నేత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. మహాయుతి కూటమి నేతలందరికీ అభినందనలు తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మహారాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని, అందుకే మహారాష్ట్ర ప్రజలు మరోసారి పట్టం కడుతున్నారని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతికి చరిత్రాత్మక విజయం కట్టబెడుతున్న ప్రజలందరికీ హృదయపూర్వక అభినందనలు. ప్రజల ఆకాంక్షలకు కట్టుబడి, మహారాష్ట్ర సమగ్ర పురోగతికి ప్రధాని మోడీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది అని గడ్కరీ పేర్కొన్నారు.


డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి మరింత ఉన్న స్థాయికి చేరుతుందని అన్నారు. ఇంతటి ఘనవిజయం కోసం శ్రమించిన ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా, సిఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవీస్, ఎన్సీపి అధినేత అజిత్ పవార్, బిజెపి, మహాయుతి నేతలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 'మహా' పతనం

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో శతాధికవసంతాల పార్టీకాంగ్రెస్ ఘోరంగా దెబ్బతిన్నది. మహారాష్ట్ర ఆవిర్భావం నుంచి ఎన్నడూ లేనంతగా బలహీనపడింది. క్రమంగా తగ్గుతూ వస్తున్న సంఖ్యాబలం ఈ ఎన్నికల్లో పాతిక సీట్లకు లోపే పరిమితం అయింది. సుమారు 34 ఏళ్లుగా పార్టీ ఏనాడూ సొంత మెజార్టీతోప్రభుత్వాన్ని ఏర్పాటుచేయలేకపోయింది. 1990లో శరద్‌పవార్ నేతృత్వంలో 49 శాతం ఓట్లతో 141స్థానాలు సాధించింది. ఆ తర్వాత ఏ ఎన్నికల్లోను మూడంకెల సీట్లు సాధించలేదు. శరద్‌పవార్ పార్టీనుంచి బయటకు వెళ్లి సొంతకుంపటి పెట్టుకోవడంతో 1995లో హస్తం పార్టీ 80 సీట్లకే పరిమితం అయి రెండోసారి అధికారానికి దూరం అయింది. హస్తం గుర్తుకు అండగా నిలిచిన మరాఠా ఓట్లను ఎన్సీపీతోకలిసి పంచుకోవాల్సిన దుస్థితి వచ్చింది. వెనువెంటనే విలాస్‌రావ్‌దేశ్‌ముఖ్ సారథ్యంలో పార్టీ బలం పుంజుకోలేకపోయినా ఎన్సీపీ పొత్తుతో అధికారంలోకి వచ్చింది. 2004నుంచి 2009 వరకూ విలాస్‌రావ్ సీఎంగా కొనసాగారు. చివరిలో 2008 ముంబయి దాడుల అనంతరపరిణామాలతో పదవి కోల్పోగా అశోక్‌చవాన్ నేతృత్వంలో 2009లో ఎన్నికలకు వచ్చారు. కొంతమెరుగయి 82 సీట్లు సాధించింది. అవినీతి ఆరోపణల వెల్లువ, మోడీ హవాతోమహారాష్ట్రలో కాంగ్రెస్ తీవ్రంగా దెబ్బతిన్నది.

# రైల్వే పార్సిల్ కార్యాలయాల్లో నగదు చెల్లింపులకు స్వస్తి!

## డిజిటల్ పద్ధతికి శ్రీకారం



**గుంతకల్లు రైల్వే,నవంబరు 23,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలోని రైల్వేలో గల 35ప్రధాన పార్సిల్ కార్యాలయాల్లో క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. రైల్వే జోన్‌వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులను సులభతరం చేయడానికి రైల్వే వినియోగదారుల వాణిజ్య,వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరిచేందుకు దక్షిణ మధ్య రైల్వే మరిన్ని మార్గాల్లో నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి డిజిటల్ చెల్లింపులను పెంచడానికి జోన్లలోని ఆరు డివిజన్‌లలోని రైల్వే స్టేషన్లలోని 35 ప్రధాన పార్సిల్ కార్యాలయాల్లో క్యూఆర్ కోడ్ ద్వారా చార్జీల చెల్లింపు విధానాన్ని ప్రవేశ పెట్టింది. సికింద్రాబాద్ డివిజన్‌లోని సికింద్రాబాద్, హైదరాబాద్, వరంగల్, బీదర్, కాజీపేట, లింగంపల్లిలతో పాటు హైదరాబాద్ డివిజన్‌లో కాచిగూడ,నిజామాబాద్,విజయవాడ డివిజన్‌లో విజయవాడ, రాజమండ్రి, ఏలూరు, సామర్లకోట, గుడివాడ, తెనాలి, గూడూరు, కాకినాడ టౌన్, కాకినాడ పోర్టు, మచిలీపట్నం, నర్సాపూర్‌లలో,గుంతకల్లు డివిజన్‌లో కడప, అనంతపురం, రాయచూర్, ధర్మవరం, తిరుపతి, గుంతకల్లు, రేణిగుంట, డోన్, చిత్తూరు, గుంటూరు డివిజన్‌లో గుంటూరు, నంద్యాల, నాందేడ్ డివిజన్‌లో నాందేడ్, పర్భాని, ఔరంగాబాద్,అదిలాబాద్, పూర్ణ తదితర పార్సిల్ కార్యాలయాలు/స్టేషన్లలో క్యూఆర్‌కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయడం ద్వారా యూ.పి.ఐ ద్వారా చెల్లింపు చేసే సదుపాయం కల్పించడానికి పార్సిల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పి.ఎం.ఎస్)లో ఐ.టి అప్లికేషన్‌ను తగిన విధంగా మార్పు చేసి ప్రారంభించబడింది. దీని ప్రకారం క్యూఆర్‌కోడ్ డిస్నే పరికరాలు పార్సిల్ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయ బడ్డాయి. పి.ఎం.ఎస్ విధానంతో అనుసంధానించబడ్డాయి. సంబంధిత లావాదేవీ యొక్క నిర్దిష్ట క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా చెల్లింపులు చేయవచ్చు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వినియోగదారుల ప్రయోజనం కోసం మరొక డిజిటల్ చెల్లింపు ఎంపికను రూపకల్పన చేసి ప్రవేశపెట్టినందుకు కమర్షియల్ టెక్నికల్ ప్రయత్నాలను యంత్రాంగాన్ని ప్రయత్నాలను అభినందించారు. ఈ సదుపాయం పార్సిల్ బుకింగ్ లావాదేవీని పూర్తి చేయడానికి తీసుకునే మొత్తం సమయాన్ని ఆదాచేస్తోందని నగదు చెల్లింపులకు సంబంధించిన సమస్యలను నివారిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇది వినియోగదారులకు అవాంతరాలు లేని, సురక్షితమైన, మెరుగైన సదుపాయమైన చెల్లింపు విధానం అని ఆయన అన్నారు.

## కేదార్‌నాథ్ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి గెలుపు

**డెహ్రాడూన్, నవంబరు 23:** ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి విజయం సాధించింది. ఆ అసెంబ్లీ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి ఆశా నౌటియాల్ గెలుపొందారు. 5622 ఓట్ల తేడాతో ఆమె విజయం సాధించారు. ఆశాకు 23814 ఓట్లు పోలయ్యాయి. సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి మనోజ్ రావత్‌కు 18192 ఓట్లు పడ్డాయి. జ్యోతిర్లింగ క్షేత్రం కేదార్‌నాథ్‌లో బిజెపి అభ్యర్థి గెలవడం పట్ల సిఎం పుష్కర్‌సింగ్ థామీ సంతోషం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులపై కేదార్‌నాథ్ ప్రజలు విశ్వాసం చూపినట్లు సిఎం తన ట్వీట్‌లో వెల్లడించారు. పవిత్ర భూమి కేదార్‌నాథ్ గురించి తప్పుడు ప్రచారం చేసే వారికి ఇది గట్టి కౌంటర్ అని ఆయన పేర్కొన్నారు. కేదార్‌నాథ్ అసెంబ్లీ సీటు నుంచి ఇప్పటి వరకు అయిదుసార్లు మహిళలు ఎమ్మెల్యేగా గెలిచారు. 2002 విధాన సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా ఆశానౌటియాల్ విజయం సాధించారు. ఆ తర్వాత 2007లో కూడా ఆమే విక్టరీ కొట్టారు. ఇక 2012లో కాంగ్రెస్ అభ్యర్థి శైలారాణి రావత్ ఆ స్థానం నుంచి గెలుపొందారు. అయితే 2022లో శైలారాణి బిజెపి సీటుపై పోటీ చేసి విజయం సాధించారు. ఆమె మృతి చెందడంతో శైలారాణి స్థానం ఆశానౌటియాల్ పోటీ చేసి గెలుపొందారు. దీంతో అయిదోసారి ఆ స్థానం నుంచి మహిళా అభ్యర్థే విజయం సాధించారు.

# సత్యసాయి సేవలు మానవాళికి స్ఫూర్తిదాయకం :మంత్రి సత్య కుమార్ యాదవ్



**పుట్టపర్తి టౌన్ నవంబర్ 23 ప్రభాతవార్త** సత్యసాయి బాబా సేవలు విశ్వ మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సత్య సాయి బాబా తన ఆధ్యాత్మిక ప్రసంగాల ద్వారా ప్రపంచంలో అనేకమంది భక్తులను సంపాదించుకున్నారని, సత్య సాయి స్ఫూర్తితో సేవే మార్గంగా ప్రపంచవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నడుస్తున్నాయన్నారు. తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, కొన్ని సంవత్సరాల క్రితం భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో ప్రశాంతి నిలానికి వచ్చి సత్యసాయి ఆశీస్సులు పొందానన్నారు. సత్య సాయి బాబా తన 24వ ఏటని ప్రశాంతి నిలయాన్ని స్థాపించి 70 ఏళ్ల పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని అందులో భాగంగా విద్య, వైద్యము, త్రాగునీరు ప్రజలకు అందించారన్నారు. సత్యసాయి సేవలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రేమే లక్ష్యం సేవే మార్గంగా సత్య సాయి బాబా చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సత్య సాయి సెంటర్ ట్రస్ట్ చేపట్టిన కలప తరువు ప్రాజెక్టులో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్, వయనాడ్‌లో కాంగ్రెస్ గెలుపు విమర్శకులకు గుణపాఠం

## - తిరుపతిలో నేతల సంబరాలు

**తిరుపతి,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రానున్నరోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతుపలికి ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం కల్పించేదిశగా ఆలోచన చేస్తున్నారని, తాజాగా జార్ఖండ్ రాష్ట్రంలో, వయనాడ్‌లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం నిదర్శనమని తిరుపతిలో ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులేదని విమర్శించే రాజకీయపార్టీల విమర్శకులకు ఈ ఎన్నికల ఫలితాలు గుణపాఠం అన్నారు. వయనాడ్‌లో ప్రజలు రాజీవ్‌గాంధీ కుటుంబానికి మద్దతుగా నిలవడం, గత ఎన్నికల్లో రాహుల్‌గాంధీని గెలిపించడం, ఇప్పుడు ప్రియాంకగాంధీని గెలిపించి కాంగ్రెస్‌కు ప్రజలు విజయం చేకూర్చిపెట్టారని తిరుపతి సిటీ అధ్యక్షుడు గౌడపేరచిట్టిబాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతో తిరుపతిలో ఆ పార్టీ నేతలు గౌడపేర చిట్టిబాబు, నెల్లూరుజిల్లా అధ్యక్షుడు మాంగాటి గోపాల్‌రెడ్డి, ఎస్సీ విభాగం అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, పిసిసి ప్రధాన కార్యదర్శులు వెంకటనరసింహులు, లోకేష్‌రెడ్డి, సుప్రజ. తలారి గోపి తదితరులు తిరుపతిలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద బాణా సంచాల పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. భవిష్యత్ కాంగ్రెస్‌పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చే తీర్పును, ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు.



# మండవల్లిలో దారుణం - తల్లి, కుమారుడి దారుణ హత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 23, ప్రభాతవార్త:** మండవల్లి మండలం గన్నవరం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. తల్లి, కుమారుడిని గుర్తు తెలియని దుండగులు కిరాతకంగా హత్య చేసి పరారయ్యారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. మృతులు మండవల్లి మండలంలోని గన్నవరానికి చెందిన రొయ్యూరు భ్రమరాంబ (60), సురేష్ (21)లు శనివారం వేకువజామున తమ నివాసం వద్ద విగత జీవులుగా పడి ఉండటాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై రామచంద్రరావు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఏలూరు డిఎస్పి శ్రావణ్‌కుమార్ , సిఐ రవికుమార్‌లు క్లూస్ టీం సహాయంతో పరిశీలన అనంతరం వారు మాట్లాడారు. గురువారం అర్థరాత్రి మెడపై కత్తితో కోసి దుండగులు అతి కిరాతకంగా హత్య చేసినట్లు గుర్తించామన్నారు. మృతుల కుటుంబ నేపథ్యంలో ఆస్తి తగాదాలే హత్యకు కారణమని అనుమానిస్తున్నట్లు డిఎస్పి శ్రావణ్ కుమార్ తెలిపారు. పంచనామా అనంతరం మృతదేహాలను కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జంట హత్యలతో గన్నవరం గ్రామం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. పోలీసులు, పోలీస్ జాగిలాలు ఊరంతా కలయతిరిగి క్లూస్ సేకరించినట్లు తెలిపారు.

# రాష్ట్రం నుంచి శబరిమలకు మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 23,ప్రభాతవార్త** శబరిమల వెళ్ళే అయ్యప్ప స్వాముల వారి భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్ నుంచి మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. శ్రీకాకుళం-కొల్లాం-శ్రీకాకుళం ప్రత్యేక రైళ్లు : శ్రీకాకుళం నుంచి కొల్లాం వెళ్ళే నెంబర్ 08553ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ డిసెంబరు 1 నుంచి 2025జనవరి 26వరకు ప్రతి ఆదివారం ఉదయం 6గంటలకు శ్రీకాకుళం నుంచి బయలుదేరి సోమవారం మధ్యాహ్నం 2.30గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి శ్రీకాకుళం వెళ్లే నెంబర్ 08554ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ డిసెంబరు 27నుంచి 2025జనవరి 27వరకు సోమవారాల్లో తెల్లవారుజామున 2.30గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి సోమవారం సాయంత్రం 4.30గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో పొందూరు, చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, పెందుర్తి,దువ్వాడ, అనకాపల్లి, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పొదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, ఎట్టుమనూర్, కొట్టయాం, చెంగనస్సేరి, తిరువళ్ళ, చెంగనూరు, మవెళికర, కణ్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖ-కొల్లాం-విశాఖ ప్రత్యేక రైళ్లు : విశాఖపట్నం నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబరు 4 నుంచి 2025ఫిబ్రవరి 26వరకు ప్రతి బుధవారం ఉదయం 8.20గంటలకు విశాఖ పట్నం నుంచి బయలుదేరి గురువారం మధ్యా హ్నం 12.55గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి విశాఖ పట్నం వెళ్లే నెంబర్ 08540ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ డిసెంబరు 5నుంచి ఫిబ్రవరి 27వరకు కొల్లాం నుంచి గురువారాల్లో రాత్రి 7.35గంటలకు బయలుదేరి విశాఖపట్నంకు శుక్రవారం రాత్రి 11.20గంటలకు చేరు కుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు దువ్వాడ, సామర్లకోట,రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, తెనాలి,ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ,ఎర్నాకులం, కొట్టయాం, చెంగనసేరి, తిరువళ్ల, చెంగనూరు, మావేళికర, కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి.

# దుర్గమ్మ సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 23, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను శనివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌వివిఎన్ భట్టి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- వేదోక్తంగా కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శనివారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**- 29న శ్రీ మల్లేశ్వరునికి అన్నాభిషేకం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

**- దుర్గమ్మవారికి నృత్య నీరాజనం:** దుర్గమ్మ వారికి శనివారం విజయవాడలోని నందకుమార్ డ్యాన్స్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన నాట్యాచార్యులు కె చైతన్య శిష్యబృందం లాలస,
లలన, హేతిక, నాగభవాని, రిషిక, సుదీక్ష, దీక్ష, లిఖిత, తనిష్క, ధన్యశ్రీ, జాను లు మూషికవాహన, అంబాపరాకు, సౌభాగ్యలక్ష్మి, కృష్ణకృష్ణ, అయిగిరి నందిని, రామ రామ, గరుడ గమన, పరమపురుష, అయ్యప్ప కీర్తనలు, అన్నమాచార్య కీర్తన ఇటి ముద్దులాడే వంటీ కిర్తనలకు నృత్యరీతులను అద్భుతంగా పలికించిభక్తుల మన్ననలందుకున్నారు.



నిత్యాన్నదాన పథకానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదానానికి రు.1,00,116ల విరాళాన్ని ఏలూరుకు
చెందిన ఏ వేంకటపతిరావు దంపతులు విరాళంగా శనివారం అందించారు.
అలాగే తమిళనాడు లోని తిరుచ్చికి చెందిన రాధ కన్నన్ దంపతులు రు.1లక్ష విరాళంగా అందించారు.
వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మవారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# జనసేన ఎంపిలతో పవన్ కల్యాణ్ భేటీ

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్డీఏ విధానాలకు అనుగుణంగా పార్లమెంటులో వ్యవహరిస్తూ, రాష్ట్రాభివృద్ధికి నిధులు తీసుకుని రావాలన్నారు.ఈ నెల 25వ తేదీ నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో చర్చించాల్సిన విషయాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టుల ప్రస్తావన తదితర అంశాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంపీలు బాలశౌరి గారు, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ గారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మన మీద పెట్టుకున్న నమ్మకాలకు అనుగుణంగా పార్లమెంటులో మన వాణి విన్పించాలన్నారు. రాష్ట్రాభ్యున్నతి కోసం సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న కృషి.వివిధ సంక్షేమ పథకాలకు నిధులు రాబట్టడం వంటి అంశాలపై పవన్ జనసేన ఎంపీలకు వివరించారు. పవన్‌ను కలుసుకున్న స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మిషన్ ఛైర్మన్ శ్రీ కె. పట్టాభిరామ్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మిషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారితో క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు.తనకు అన్ని విధాలుగా సహకారం అందివ్వాలని కోరారు.నిజాయితీకి నిర్వచనం లాంటి పట్టాబి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మిషన్ ఛైర్మన్‌గా తన బాధ్యతలను అందరు మెచ్చుకునే దిశలో కృషి చేయాలన్నారు.

రాష్ట్రాన్ని పరిపూర్ణ ప్రజారోగ్యకేంద్రంగా కలిసికట్టుగా అందరం కృషి చెద్దామని పవన్ కల్యాణ్ అన్నారు.పవన్‌ను పట్టాబి ఘనంగా సత్కరించారు.



పవన్ కల్యాణ్‌తో పట్టాబి

# గంజాయిని తరలిస్తున్న నలుగురు అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 23, ప్రభాతవార్త:** దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్ద దేవరపల్లి ఎస్సై వి.సుబ్రహ్మణ్యంకు అందిన ముందస్తు సమాచారం మేరకు శనివారం ఉదయం ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారిపై స్థానిక డైమండ్ జంక్షన్ వద్ద తన సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే రెండు మోటార్ సైకిళ్ళపై కొవ్వూరు వైపు నుండి నల్లజర్ల వెళుతున్న నలుగురి వ్యక్తుల వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆ నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సిఐ బి.నాగేశ్వర నాయక్ ఎస్సై వి.సుబ్రహ్మణ్యం దేవరపల్లి సిఐ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. కేరళ రాష్ట్రానికి చెందిన యువకులు అమల్ కృష్ణ (25), మహ్మద్ సాహుల్ (20), సాహుల్ మొన్ పాడేరు, ఒరిస్సా నుండి కోయంబత్తూర్‌కు గంజాయిని తరలిస్తున్నట్లు తెలిపారు.

# సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు,

## రూ.861 కోట్లతో పనులు ప్రారంభించాం: మంత్రి జనార్ధన్‌రెడ్డి

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రోడ్లకు సరికొత్త రూపు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, ఇందు కోసం దశల వారీగా రోడ్ల పనులు పూర్తి చేసేందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు.. మంగళగిరి నియోజకవర్గంలోని నిడమర్రు గ్రామంలో గత ప్రభుత్వంలో నిలిచిపోయిన మంగళగిరి నిడమర్రు విదీతీ రోడ్డుకు సంబంధించిన పనులను నేడు మంత్రి పున: ప్రారంభించారు. అదే సమయంలో అక్కడి రోడ్ల పనులను పరిశీలించిన మంత్రి, అక్కడ పనుల తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు...ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, మా యువనేత, సహచర మంత్రి వర్యులు నారా లోకేష్ గారి నియోజకవర్గమైన మంగళగిరి నుంచే విదీతీ రోడ్ల పనులు తిరిగి ప్రారంభం కావడం సంతోషకరంగా ఉందన్నారు.. గత 5 ఏళ్ల పాలనలో జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు.. దీంతో నేడు ఆయా వ్యవస్థలను సరిదిద్ది, పాలనను గాడిలో పెట్టాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం విదీతీ రోడ్లకు సంబంధించిన నిధులను కూడా పక్కదారి పట్టించడంతో ఆయా రోడ్ల పనులు ఎక్కడికక్కడ అర్ధాంతరంగా నిలిచిపోయే దుస్థితికి వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.. దీంతో దిక్కుతోచని స్థితిలో కాంట్రాక్టర్లు కూడా విదీతీ రోడ్ల పనులను పక్కన పెట్టాల్సిన పరిస్థితి గత ప్రభుత్వంలో దాపురించిందన్నారు..దీంతో నూతనంగా అధికారం చేపట్టిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రోడ్ల నిర్మాణంపై దృష్టిపెట్టడంతో, గ్రామగ్రామాన నేడు రోడ్ల పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. ముఖ్యంగా గత 5 ఏళ్లుగా రాష్ట్రంలో ప్రజలు గుంతలు, గతుకులు రోడ్లతో పడ్డ కష్టాలు నేపథ్యంలో నేడు తొలి దశలో రోడ్ల మరమ్మతులు ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా ఈ ప్రభుత్వం రూ. 861 కోట్లతో ఇప్పటికే పనులు కూడా ప్రారంభించడం జరిగిందన్నారు.. అదే సమయంలో వివిధ కారణాలతో గతంలో నిలిచిపోయిన పలు రోడ్లను కూడా పట్టాలెక్కించేందుకు ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని, ఇందులో భాగంగా గతంలో నిలిచిపోయిన విదీతీ రోడ్లను తిరిగి ప్రారంభించేందుకు ఆయా పనులు చేస్తోన్న కాంట్రాక్టర్లతో స్వయంగా తానే చర్చలు జరపడం జరిగిందన్నారు.. కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో, వారికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసా ఇవ్వడం కారణంగానే నేడు ఆయా కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు వచ్చారన్నారు.. నేడు జిల్లాలో రూ. 120 కోట్లతో రోడ్ల పనులు సాగుతున్నాయని, మంగళగిరి నియోజకవర్గంలో 51.06 కోట్లతో పనులు సాగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రితో పాటు తామంతా రోడ్ల పనులకు సంబంధించి వారం వారం సమీక్షలు నిర్వహిస్తూ, పనులను పర్యవేక్షిస్తున్నామన్నారు.



# రేపు డా.పి.వి.జి .రాజు శత జయంతి ఉత్సవాలు

## ట్రావన్ కోర్ మహారాణి, కవయిత్రి డా.గౌరీ లక్ష్మీబాయికి డా.పి.వి.జి రాజు ఆధ్యాత్మిక పురస్కార ప్రదానం: పరిషత్ అధ్యక్షుడు డా. గజల్ శ్రీనివాస్

**విశాఖపట్నం, నవంబర్ 23:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో డా.పి.వి.జి .రాజు శత జయంతి ఉత్సవాలు ఘనంగా మాన్సాస్ ట్రస్ట్ తో సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ , మాన్సాస్ కార్యదర్శి డా.కె.వి.లక్ష్మీపతి రాజు లు తెలిపారు. సోమవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం గల డా.వై.ఎస్.ఆర్.మూర్తి ఆడిటోరియం లో ఉదయం 9 గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రావన్ కోర్ మహారాణి, కవయిత్రి , పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. అశ్వతి తిరుణల్ గౌరీ లక్ష్మీ బాయి , డా.పి.వి.జి రాజు ఆధ్యాత్మిక పురస్కార ప్రదానం చేయనున్నట్లు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వారాణసి, శ్రీ కాశీ విశ్వనాథ్ దేవాలయ ట్రస్టీ డా. బ్రిజ్ భూషణ్ ఓఝా, గౌరవ అతిధులుగా పూర్వ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు పూర్వ న్యాయ మూర్తులు జస్టిస్.డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు,
సభాధ్యక్షులుగా ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ లు పాల్గొంటారని ఆంధ్ర సారస్వత పరిషత్ మూడవ ప్రపంచ తెలుగు మహా సభల ముఖ్య సంచాలకులు పి.రామచంద్రరాజు, పరిషత్ కార్యదర్శి రెడ్డప్ప ధవేజి తెలిపారు.

# రాహుల్ కి రాజ్యాంగమంటే అర్థం కూడా తెలియదు

## - మోడీ నాయకత్వాన్ని మహారాష్ట్ర ప్రజలు విశ్వసించారు :మంత్రి సత్య కుమార్ యాదవ్

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి** రాజ్యాంగం అనే పదానికి రాహుల్ గాంధీకి అర్థం కూడా తెలియదని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని మహారాష్ట్ర ప్రజలు విశ్వసించారని ఆయన పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి లోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు బిజెపి మూల సిద్ధాంతమైన అంత్యోదయకు పట్టం కట్టారన్నారు. విశ్వ నాయకుడిగా ఎదిగిన నరేంద్ర మోదీ నాయకత్వం పట్ల అక్కడి ప్రజలు విశ్వాసం ప్రకటించారన్నారు. మహారాష్ట్రలో వరుసగా మూడోసారి విజయం సాధించడం సంచలనమేనన్నారు. గత లోక్ సభ ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు తొలగిస్తారని చేసిన అసత్య ప్రచారం ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో కొంత ప్రభావం చూపిందన్నారు. రాజ్యాంగం అంటే ఏమిటో అర్థం కూడా తెలియని వ్యక్తి రాహుల్ అని, ప్రియాంబుల్ కూడా ఏనాడు చదవలేదన్నారు. రాజ్యాంగాన్ని అవమానించినందుకు రాహుల్ గాంధీ జాతికి క్షమాపణ చెప్పాలన్నారు. దేశంలోని అనేక పెద్ద రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవు తోందన్నారు. ఐదేళ్ల క్రితం 151 సీట్లతో గెలిచిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గత ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితమైందని, ప్రజలు పార్టీ పట్ల నమ్మకాన్ని ప్రదర్శించడంతో అనేక రాష్ట్రాలలో బిజెపి వరుసగా గెలుస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో అవినీతికి పాల్పడడంలో సిద్ధహస్తుడనుకున్న జగన్మోహన్ రెడ్డి అమెరికా లాంటి దేశంలో కూడా అవినీతికి పాల్పడవచ్చని రుజువు చేశాడన్నారు. కేంద్రంలో ఉన్న మంత్రి గడ్కరి వల్ల శ్రీ సత్య సాయి జిల్లాలో జాతీయస్థాయి రహదారుల నిర్మాణం జరుగు తోందని, జిల్లాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయన్నారు. ఈ ప్రాంతాన్ని ఒక ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో పెద్ద సంఖ్యలో భూములు అందుబాటులో ఉన్నాయని, అన్ని రకాల రవాణా సౌకర్యాలు సైతం ఇక్కడ ఉన్నాయన్నారు. పుట్టపర్తి ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు.

# జగన్‌కు అదాని ముడుపుల వ్యవహారంలో సంచలన విషయాలు చెప్పిన బాలినేని

**ఒంగోలు, ప్రభాతవార్త** పెను సంచలనంగా మారిన అదాని ముడుపుల వ్యవహారం అమెరికాలో కేసులు నమోదు కావడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఇష్యూ అటు తిరిగి ఇటు తిరిగి ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మెడకు చుట్టుకుంటున్న వైనం తెలిసిందే. ఈ మొత్తం ఏపిసోడ్ ఇంధన రంగానికి చెందడంతో పాటు సౌర విద్యుత్ కొనుగోలు, ఒప్పందం చుట్టూనే ఉంది. తాజా పరిణామాల నేపథ్యంలో అప్పట్లో జగన్ ప్రభుత్వంలో విద్యుత్ శాఖ మంత్రిగా వ్యవహరించిన బాలినేని శ్రీనివాసరెడ్డి స్పందించారు. పలు ఆసక్తికర అంశాలను బయటపెట్టారు. ఇవ్వన్నీ ఇప్పుడు బాండుల మాదిరి మారాయన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. సెకీతో ఒప్పందం వెనుక జరిగిన కథ తనకు తెలియదని, అప్పట్లో ఇంధన శాఖ కార్యదర్శి శ్రీకాంత్ అర్ధరాత్రి ఒంటిగంట వేళ తనను నిద్రలేపి సంతకం చేయాలని చెప్పారన్నారు. అంత పెద్ద ఒప్పందం గురించి తనతో చర్చించకుండా సంతకం చేయమన్నారంటే ఏదో మతలబు ఉందనే తాను సంతకం చేయలేదని అన్నారు. ఒప్పందం వివరాలు పూర్తిగా తెలియకుండా సంతకం ఎలా చేస్తారని తన పీఎస్ అంతకముందే అప్రమత్తం చేశారని చెప్పారు. కాసేపటి తరువాత ఇంధన కార్యదర్శి ఎన్.శ్రీకాంత్ తన అదనపు పీఎస్‌కు ఫోన్ చేసి సంతకం పెట్టకుంటే దస్త్రాన్ని కేబినెట్ సమావేశానికి పంపాలని చెప్పారని, ఆ తరువాత ఆ రోజు ఆ ఒప్పందాన్ని కేబినెట్ ముందు పెట్టి ఆమోదించుకున్నారని బాలినేని తెలిపారు. సెకి ఒప్పందంపై అంత గూడుపుఠాని ఉందని తనకు తెలియదని వ్యాఖ్యానించారు. శ్రీకాంత్ చెప్పినట్లే కేబినెట్ ముందుకు ఆ ఒప్పంద పత్రాలను తీసుకెళ్లారని, మంత్రి మండలిలో దానిని ఆమోదింపచేసుకున్నారని వివరించారు. ఒప్పందంపై ఎక్కడా తాను ఒక్క సంతకం కూడా చేయలేదన్న బాలినేని అంతా ఒక పెద్ద మంత్రి నడిపించారని ఆయన పేర్కొన్నారు. అడపా దడపా శ్రీకాంత్ వచ్చి సెకీతో ఒప్పందం అని చర్చించే వారని, పూర్తి వివరాలు ఎప్పుడు తనకు చెప్పలేదన్నారు. అలాంటి ఒప్పందం గురించి ప్రభుత్వ పెద్దలు తనకెందుకు చెప్తారని బాలినేని పెదవి విరిచారు. గత ప్రభుత్వం 25 సంవత్సరాల పాటు 1.05, 825 కోట్ల విలువైన 7వేల మెగా వాట్ల విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రానికి వచ్చే లాభ నష్టాలు బేరీజు వేయకుండానే స్వలాభం కోసం ఈ ఒప్పందం చేసుకున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. సెకీతో ఒప్పందానికి ముందు జగన్ సర్కారు ఎవరితోనూ ఏమి చర్చించలేదని, ఎలాంటి కసరత్తు చేయలేదని దీనిని బట్టి స్పష్టమవుతుంది. జగన్ కోసం జగన్ వల్ల జగన్ చేత అన్నట్టుగా పూర్తిగా ఆయన కనుసన్నల్లో మంత్రి మండలిలో నెంబరు 2 గా వ్యవహరించిన పెద్దమంత్రి మార్గదర్శకత్వంలో ఒప్పందం జరిగినట్లు సమాచారం. సెకీతో కరెంటు కొనుగోలు ఒప్పందంపై 2021నవంబర్ 7న అప్పటి ఇంధన కార్యదర్శి శ్రీకాంత్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. సెకీతో ఒప్పందంతో అప్పటికే వెల్లువెత్తుతున్న తీవ్ర విమర్శలపై వివరణ ఇస్తూ ఒప్పందాన్ని సమర్థిస్తూ మాట్లాడారు. సెకీ నుండి విద్యుత్ తీసుకోవాలన్న నిర్ణయం ప్రభుత్వానిదేనన్న ఆయన సర్కారు ఆదేశాలే అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎన్‌టీపీసీ నుంచి యూనిట్ కరెంటు రూ. 1.99పైసలు కొనేందుకు గుజరాత్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న విషయం తనకు తెలియదన్నారు. సెకీ ప్రతిపాదించిన ధర ఆధారంగా నిర్ణయం తీసుకున్నామన్నారు.

# 15 రాష్ట్రాల ఉప ఎన్నికల్లో ఎన్డీయేదే హవా

## బెంగాల్‌లో టిఎంసి అభ్యర్థుల గెలుపు - పంజాబ్‌లో మెజార్టీ ఆప్‌దే

**న్యూఢిల్లీ,నవంబరు 23:** మహారాష్ట్ర,ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు 15 రాష్ట్రాల్లో 48 అసెంబ్లీ స్థానాలు, రెండు లోక్‌సభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్డీయే మెజార్టీస్థానాలు దక్కించుకుంది. అస్సాం, బీహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో మెజార్టీస్థానాలు ఎన్డీయే గెలుచుకోగా బెంగాఇల్‌లోమాత్రం ఆరుస్థానాలను టిఎంసి సాధించింది. అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల తీరునుచూస్తే అస్సాంలో ఐదు స్థానాలకు ఐదింటినీ ఎన్డీయేక ఐవసంచేసుకుంది. సమగరిలో పోటీ ఇచ్చినాకాంగ్రెస్ ఓటమి తప్పలేదు. బీహార్‌లో నాలుగుస్థానాలను ఎన్డీయే గెలుచు కుంది. రెండుస్థానాల్లో బిజెపి అభ్యర్థులు, హిందూస్థానీ ఆవామి మోర్చా, జెడియులు ఒక్కో స్థానం గెలిచాయి. ప్రశాంత్‌కిశోర్‌తరపున అభ్యర్థులను పోటీకి దించినా ఒక్కరు కూడా విజయం సాధించలేదు. ఇక ఛత్తీస్‌ఘర్‌లో ఒకస్థానానికి జరిగిన ఉపఎన్నికల్లో బిజెపి అభ్యర్థి సునీల్ కుమార్‌సోనీ విజయం సాధించారు. గుజరాత్‌లో వావ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన పోలింగ్‌లో బిజెపి అభ్యర్థిఠాకూర్ స్వరూప్‌జీ సర్దార్జీ గెలిచారు. కర్ణాటకలో మొత్తం కాంగ్రెస్‌కైవసం చేసుకుంది. చెన్నపట్నలో జెడిఎస్‌నేత కేంద్రమంత్రి కుమారస్వామి తనయుడు నిఖిల్ ఓటమి చవిచూసారు.

24-11P]g7exHMNWJQE1111111.qxd:24-11P]g7exHMNWJQE.qxd 01/01/01 10:25 AM Page 1




శనివారం ఫారెస్టు సెక్షన్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

# అనంతగిరిని పర్యాటకంగా అభివృద్ధి పరుస్తాం

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్,నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ ఊటీగా పేరొందిన అనంతగిరిని అన్ని విధాలుగా పర్యాటకంగా అభివృద్ధి పరుస్తామని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం అనంతగిరి అటవీ ప్రాంతంలో, అనంతగిరి అర్బన్ ఫారెస్ట్ పార్క్ శంకుస్థాపన, భూమి పూజ చేసి, రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ అనంత పద్మనాభ స్వామి ఈ ప్రాంతవాసులకు ప్రసాదించిన ప్రకృతీ సంపద అని కొనియాడారు. ప్రకృతీ సంపదకు భంగం వాటిల్లకుండా ఎకో టూరిజంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతగిరిని రూ.300 కోట్లతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి రెండు విదేశీ కంపెనీలు ఇచ్చిన ప్రెజెంటేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాను చూశామని, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతగిరిలో అన్ని వసతులతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంతో ఈ ప్రాంతంలోని వారికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అనంతగిరి గుట్టపై మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలని భావించిందని, దానివల్ల ఇక్కడ పర్యావరణానికి ఇబ్బందులు కలుగుతాయనే ఉద్యేశంతో మెడికల్ కాలేజీని వికారాబాద్ పట్టణ సమీపంలో మేకల గండిలో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (చార్మినార్ సర్కిల్) ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అటవీశాఖ అధికారులు అరుణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


శనివారం షాద్‌నగర్‌లోని ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న ఎంపి డికె అరుణ

# మత కల్లోలాలు సృష్టించేందుకు కుట్ర

## మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ షాద్‌నగర్ ఘటనపై ఆందోళన

**షాద్‌నగర్, నవంబరు 23 ప్రభాతవార్త :** హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాలపై తరచూ దాడులు జరుగుతున్నాయని, కొందరు దుండగులు విగ్రహాలను ధ్వంసం చేసి వికృతానందం పొందుతున్నారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట వివేకానంద కాలనీలో గల పురాతన శివాలయంలో శివలింగం అపహరణ, ఇతర విగ్రహాల ధ్వంసం ఘటనపై ఎంపీ తీవ్రంగా స్పందించారు. ఆలయాన్ని పరిశీలించిన ఎంపీ స్థానికులను ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలపై కుట్రపూరితంగా దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. జానంపేటదేవాలయంలో మాయమైన శివలింగం ఏమైంది, ఈకుట్ర ఎవరు చేశారు అనే కోణంలో పోలీసులు ఇంకా దర్యాప్తు చేయకపోవడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తంచేశారు. ఎంపీ డీకే అరుణ వెంట బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, చెట్ల వెంకటేష్, ఎంకనోళ్ల వెంకటేష్, కాసోజు శివ, ఆకుల ప్రదీప్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వం

**బాపట్ల,నవంబర్23,ప్రభాతవార్త:** రైతు పక్షపాతిగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కేంద్ర గ్రామీణాధికారి,కమ్యూనికేషన్ శాఖ సహాయక మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.శనివారం గుంటూరులో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన



మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా గ్రామపంచాయితీ ఖాతాలలో జమ చేయటం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం పంచాయితీ నిధులను దారి మళ్లించి గ్రామాల అభివృద్ధి కుంటిపడేలా చేసిందన్నారు.అన్ని గ్రామాల అబివృద్ధి పనులకు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు.రైతుల వద్ద ఉన్న పత్తిని కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేసి పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.తేమ శాతం వలన ధాన్యం రైతులకు ఇబ్బందులు లేకుండా సాధ్యమైనంత వరకు కోనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెన్రీక్రిస్టినా బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖార్ జైన్,జడ్పిసిఈవో జ్యోతి బసు,ఉమ్మడి గుంటూరు జిల్లా వివిధ శాఖల అధికారులు,శాసనసభ్యులు,మంత్రులు పాల్గొన్నారు.

# గొప్ప స్వాతంత్ర్య ఉద్యమ గిరిజన నాయకుడు శ్రీబిర్సా

**కర్లపాలెం,నవంబర్23,ప్రభాతవార్త:** భారతదేశం కోసం పోరాటం చేసిన మహనీయులలో శ్రీబిర్సా ఒకరని కర్లపాలెం ఎంపిడివో ఏ శ్రీనివాసరావు అన్నారు.శనివారం కర్లపాలెం ప్రాథమిక పాఠశాలలో బిర్సా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు అధ్యక్షత వహించగా ఎంపిడివో శ్రీనివాసరావు ఎంఈవో మనోరంజని ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్సా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల్లో ఆయన ఒకరని గొప్ప గిరిజన నాయకుడిని కొనియాడారు.ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ పాఠశాల విద్య ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈకార్యక్రమం నిర్వహించామని తెలిపారు.

# శాసనమండలి ఎన్నికల ఓటర్ల జాబిత ప్రచురణ

**బాపట్ల,నవంబర్23,ప్రభాతవార్త:** శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ ప్రచురణ చేశారు.శనివారం స్థానిక కలక్టరేట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు పరిధిలో బాపట్ల జిల్లాకు చెందిన 12మండలాల నుండి 20,387ఓట్లు నమోదు అయ్యాయన్నారు.అందులో 12833పురుష ఓట్లు ఉండగా,7500మంది మహిళా ఓటర్లు ఇతరులు మరో4గురు ఉన్నట్లు తెలిపారు.ఇప్పటి వరకు నమోదు చేసిన ఓటర్లంతా లిస్ట్‌లో పేర్లను తెలుసుకోవచ్చునని అన్నారు.ప్రతి ఒక్కరూ శాసనమండలి ఎన్నికలకు నమోదు చేసుకున్న ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

## ఉద్యోగుల ఆరోగ్యంపట్ల ప్రభుత్వం ప్రత్యేకదృష్టి: మంత్రి సీతక్క

**ములుగు, నవంబరు 23 ప్రభాతవార్త :** సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం, ఉద్యోగుల ఆరోగ్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైద రాబాద్ సంయుక్తంగా జిల్లాలోని అంగ న్వాడీ టీచర్లు ఆయాలు, మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ సుంకవెల్లి చిన్నబాబు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ అక్కేశ్వర్ రావు గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యధిక స్థాయి లో క్షేత్ర స్థాయి ఉద్యోగులు ఉన్న మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖకు మంత్రిగా భాద్యతలు నిర్వర్తించడం నాకు ఎంతో సంతోషకరమన్నారు. ఎన్నో ఏండ్ల నాటి నుండి పని చేస్తున్న వారికి ప్రభుత్వం తరపున సరైన గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో వారికి రిటైర్మెంట్ మరియు ఇతర ప్రయోజనాలు అందించే ఉద్దేశ్యంతో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని త్వరలోనే అవి అమల్లోకి వస్తాయని అన్నారు. ఏ నిర్ణయాలు తీసుకున్నా ఉద్యోగుల ఆరోగ్యాన్ని మించిన అంశం మరేదీ లేదనే ఉద్దేశం తో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ఈ


శనివారం ఉచిత కేనర్ నిర్ధారణ పరీక్షా శిబిరంలో మాట్లాడుతున్న మంత్రి సీత్క

ముందస్తు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని రాష్ట్రం లో మొట్ట మొదటి సారిగా ములుగు జిల్లాలోనే ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాన్సర్ ఏ రూపంలో వస్తుందో మనకు తెలియదని, దాన్ని ముందస్తు పరీక్షలు చేసుకొని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితులనుండి బయటపడవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ అంగన్వాడీ టీచర్ ఆయాలకు ఈ పరీక్షలు ఉచితంగా అందించాలని ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టినారనీ, జిల్లాలో అన్ని మండలాల వారు లబ్ది పొందేలా ఈ కార్యక్రమం 2 రోజులపాటు నిర్వహిం చాలని నిర్ణయించడం జరిగిందని, రేపు ఐటిడిఏ గిరిజన భవన్, ఏటూర్ నాగారం లో ఆ సమీప మండలాల అంగన్వాడీ టీచర్లు,ఆయాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ సుంకవెల్లి చిన్నబాబు మాట్లాడుతూ సమాజంలో మా వంతు భాద్యతగా ఈ ప్రమాదం నుండి మహిళలను కాపాడాలనే దృఢ సంకల్పంతో ఈ ఫౌండేషన్ కార్యకలాపాలను నిర్వహిస్తుందని అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వర్ రావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఎంతో కృషి చేస్తున్న మా అంగన్వాడీ టీచర్లు ఆయాలను ప్రత్యేకంగా గుర్తించి వారి ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న గౌరవ మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి కె .శిరీష స్వాగతోపన్యాసం చేస్తూ మా అంగన్వాడీ టీచర్లు ఆయాల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తో మాతృ హృదయంతో స్పందించి ఇంతగొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రివర్యులు సీతక్క గారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం తాడ్వాయి సిడిపిఓ మల్లీశ్వరి, ఐసిఐసి బ్యాంక్ మేనేజర్ దమ్మ శ్రీకాంత్, బీ హైసియా అధ్యక్షులు ప్రశాంత్ నందెల్లా, నిర్మాణ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మయూర్, అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట అర్బన్ సిఐ పి రమేష్‌ను అభినందించిన పల్నాడు ఎస్పీ కంచి శ్రీనివాసరావు

**చిలకలూరిపేట,నవంబర్23,ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణ సిఐ పి రమేష్‌ను పల్నాడు జిల్లా ఎస్‌పి అభినందించారు. శనివారం ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న వరుస దొంగతనాలు, బైక్ దొంగతనాలు గురించి ప్రత్యేక బృందాలను ఆయా డిఎస్‌పిల ఆధ్వర్యంలో నియమించడం జరిగిందన్నారు. చిలకలూరిపేట పట్టణ పోలీసులు ఎంతో చాకచక్యంగా షేక్ సుభాని అనే వ్యక్తిని అరెస్ట్ చేయడం ద్వారా జిల్లాలో జరుగుతున్న దొంగతనాలకు సంబందించి మరి కొంతమంది దొంగలను అరెస్ట్ చేసి షుమారు 40లక్షల విలువైన బంగారం, వెండి, బైక్‌లను స్వాధినం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ సిఐ పి రమేష్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# అలరించిన హరినామ సంకీర్తనలు

**తెనాలి టౌన్, నవంబరు 23 (ప్రభాతవార్త) :** కార్తీక మాస ప్రాధాన్యత క్రమంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ నిర్వహణలో స్థానిక నెహ్రూరోడ్డులోని అభయాంజనేయస్వామి ఆలయంలో శనివారం రాత్రి హరినామ సంకీర్తన బృందం సంకీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంగీతనా గురువు పెరవలి వంశీకృష్ణ




ఆధ్వర్యంలో శిష్య బృందం ఆలపించిన సంకీర్తనలు అలరించాయి. ఈ విశేషమైన రెండు సంకీర్తన కార్యక్రమంలో రాజేశ్వరి, అందేబాల చంద్రమౌళి, తన్మయి, మాదల నాగల అర్చన, కొత్త మాస పుష్పలత, శర్వాణి, విష్ణుప్రియ, తదితర భక్తులు పాల్గొన్నారు.

# టిశాట్‌ను సందర్శించిన మహేష్ కుమార్ గౌడ్

## ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం ఉంటుందని హామీ

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనమండలి (ఎమ్మెల్సీ) సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ శనివారం టిసాట్ (తెలంగాణ శాటిలైట్ స్కిల్ అండ్ అకడమిక్స్)ను సందర్శించారు. టి సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు మహేష్ కుమార్‌గౌడ్ టిసాట్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ సీఈవోని అభినంధించారు. తొలిసారి టి సాట్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షులు కార్యాలయంలోని వివిధ విభాగాలను సీఈవోతో కలిసి పరిశీలించారు. టిసాట్ పనితీరుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా టిసాట్ నిలవాలని పీసీసీ ప్రెసిడెంట్ ఆకాంక్షించారు. ప్రభుత్వ పరంగా అవసరమై సహకారాన్ని అందించేందుకు సహకరి స్తానని మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. అనంతరం మహేష్‌కుమార్ గౌడ్‌ను సీఈవో వేణుగోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు.



# కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు, సిఎంకు సంబంధంలేదు

## నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 23,ప్రభాతవార్త:** కొండారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు సిఎం రేవంత్‌రెడ్డికి ఎలాంటి సంబంధంలేదని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి ఒక ప్రకటనలో తెలిపారు. నేను స్వయంగా కొండారెడ్డిపల్లికి వెళ్లి రాత్రి అక్కడ బసచేసి విషయాలు గ్రామస్తులతో చర్చించానని ఆయన తెలిపారు. మాజీ సర్పంచ్ ఇంటికి రోడ్ లేకుండా చేసారని ఆరోపణలు చేయడం పూర్తిగా అవాస్తవం అని ఆయన అన్నారు. గ్రామస్తుల కోరికమేరకు ప్రభుత్వ స్థలంలో పశువుల ఆసుపత్రి నిర్మించారని ఆయన తెలిపారు.

ఆయన ఇంటికి దారి కూడా వదిలేశారని అయినా కూడా వివాదం లేపుతున్నారని కెటిఆర్ అదే ఆరోపణలు చేదయం విడ్డూరం అని ఆయన అన్నారు. కొండారెడ్డి పల్లి సర్పంచ్ ఇంటికి దారిలేదని కెటిఆర్ నిరూపిస్తే నేను ఏ శిక్షకైనా సిద్ధం అని సవాల్ విసిరారు. నేను ఆయన ఇంటికి దారి ఉందని చూపితే కెటిఆర్ శిక్షకు సిద్ధమా అని ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్ధికోసం అబద్దాలు ప్రచారం చేస్తు న్నారని ఆరోపించారు.

వాస్తవాలు తెలుసుకో కుం డా ఆరోపణలు చేస్తున్న కెటిఆర్‌కు ప్రజలు బుద్ధి చెబుతారుఅని ఆయన హెచ్చరించారు.రాజకీయ లబ్ధి కోసం అసత్యప్రచారాలు చేయడం కెటిఆర్ మానుకోవాలని హితవు చెప్పారు.

# ఇంటింటికి మరుగుదొడ్డి తప్పని సరిగా ఉండాలి : ఈవో పిఆర్‌డి భార్గవ్

**కొల్లిపర, నవంబరు 23 (ప్రభాతవార్త) :** ఇంటింటికి మరుగుదొడి తప్పని సరిగా ఉండాలని లేని పక్షంలో వెంటనే దరఖాస్తు చేసుకుంటే



మంజూరు చేస్తామని ఈవోపిఆర్‌డి భార్గవ్ అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్లిపర గ్రామ పంచాయితీ కార్యాలయంలో మరుగుదొడ్ల నిర్మాణంపై అధికారులు, లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12వేలు ఇస్తామని తెలియజేశారు. బహిరంగ మల విసర్జన చేయడం చట్టరీత్యా నేరమన్నారు. సమావేశంలో మండల కో ఆర్డినేటర్ మర్రిరెడ్డి వెంకటరెడ్డి, కార్యదర్శి అలంకనంద, సచివాలయ సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధూళిపాళ్ళ గ్రామంలో తెదేపా సభ్యత్వ నమోదు

**సత్తెనపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని ధూళిపాళ్ళ గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు శనివారం సభ్యత్వ నమోదును గుంటూరు నగర మాజీ మేయర్, యువ నాయకులు కన్నా నాగరాజు నిర్వహించారు. మండల, గ్రామ పార్టీ నాయకులతో కలిసి ఆయన సభ్యత్వాలను చేయించారు. రూ.100లతో పార్టీ సభ్యత్వం తీసుకొని రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబసభ్యులకు విద్య, వైద్య సహాయాన్ని పొందవచ్చని ఈ సందర్భంగా కన్నా నాగరాజు తెలియజేశారు.

# చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

## -వర్సిటీలో న్యాయ సలహా కేంద్రం ఏర్పాటు హర్షనీయం

## -రెక్టార్ ఆచార్య రత్న షీలామణి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 23,ప్రభాతవార్త :** చట్టంలో స్త్రీపురుషులు సమానమే అన్నప్పటికీ భారతదేశంలో ఇప్పటికీ మహిళని ద్వితీయశ్రేణి పౌరునిగా గుర్తిస్తున్నారని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రెకా ్టర్ ఆచార్య కె.రత్నషీలా మణి అన్నారు.శనివారం ఎఎన్‌యులోని పిజి డిపార్ట్‌మెంట్ ఆఫ్ లీగల్ స్టడిస్ అండ్ రీసెర్చ్,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్కూల్‌ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ విభాగాలు సంయుక్తంగా లీగల్ ఎయిడ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా, ముఖ్యఅతిధజగా రెక్టార్ రత్నషీలా మణి హాజరై ప్రసంగించారు.న్యాయవిద్యను అభ్యసిసు ్తన్న వారిలో అధికశాతం మంది బాధితులు,అణగారిన వర్గాల ప్రజలు ఉండడం బాధాకరమన్నారు..భారతదేశం ఖర్మసిద్ధాంతాన్ని ఆచరిస్తుండడంతో ప్రజలు తమ హక్కులను గుర్తించడంలో వెనుకబడ్డారన్నారు.రాజ్యాంగం కల్పించిన ఉచిత న్యాయసహాయం ప్రతి పౌరుడికి అందుబాటులో ఉందన్న విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ న్యాయపోరాటం చేయడం ద్వారి తమ హకు ్కలను కాపాడుకోవాలని ఆమె పేర్కొన్నారు.గౌరవాతధిగా హాజరైన వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ ఈ విశ్వవిద్యాలయం అంతట జీవవైవిద్య చట్టాలు క్రియాశీలకంగా పనిచేస్తున్నాయని,వ్యక్తుల హక్కులను కాపాడేందుకు వర్సిటీ యంత్రాంగం శాయశక్తుల కృషిచేస్తుందన్నారు.వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ కామర్స్ అండ్ లా ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్ మాట్లాడుతూ న్యాయసలహాలు ఈ రోజున అంగడి సరుకుల్లా గా మారిపోయాయన్నారు. గుంటూరు ఫా ్యమిలీ కోర్టు,12వ అదనపు జిల్లా,సెషన్స్ జడ్జి జి.చక్రపాణి మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,వేదింపుల గురించి సంబంధిత చట్టంలోని సెక్షన్ 3నుంచి 5ఎ కింద అనేక నిబంధనలు ఉన్నాయని పేర్కొన్నారు.జిల్లా న్యాయ సేవా సాధికారత సంస ్థ కార్యదర్శి ,సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి లీలావతి మాట్లాడుతూ తరతరాలు కేసులతో సమయాన్ని, ధనాన్ని వృదా చేసుకోవడం కంటే రాజీ పెట్టుకోవడం ద్వారా ఇరుపార్టీలు ఆనంతం పొందవచ్చని పేర్కొన్నారు.న్యాయ విభాగాది ్పతి ఆచార్య లక్కిరాజు జయశ్రీ మాట్లాడుతూ ఈ విభాగంలో నాలుగు దశాబ్ధాలుగా కొనసాగిన న్యాయసేవా కేంద్రం మధ్యలో కొన్ని కారణాల వల్ల నిలిచిపోవడంతో తిరిగి పునరుద్ధరణ చేయడం ద్వారా అనేకమంది ఉద్యోగులకు విద్యార్థులకు ఈ కేంద్రం పలు విధాలుగా సహాయపడుతుందని వివరించారు. అనంతరం న్యాయమూర్తులను వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమలో న్యాయవిభాగపు అధ్యాపకులు డాక్టర్‌నూతక్కి సతీష్,డాక్టర్ పివి రమణ,డాక్టర్ వైఎస్‌వి కిషోర్ కుమార్,డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్ జి.సతీష్‌కుమార్, డాక్టర్‌జ్యోతి సంపూర్ణ, చెన్నారావు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం హర్షణీయం : బిజెపి కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి

చిలకలూరిపేట,నవంబర్23,ప్రభాతవార్త: మహారాష్ట్రలో జరిగిన ఎన్నికలలో ఎన్డీఏ కూటమి 225 సీట్లతో అత్యంత భారీ మెజారిటీతో గెలవడం హర్షణీయమని చిలకలూరిపేట నియోజకవర్గ బిజెపి కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న రోజులలో దేశంలో ప్రతి రాష్ట్రంలోభారతీయ జనతా పార్టీదే గెలుపు అని ఆశాభావాన్ని జయరామిరెడ్డి వ్యక్తం చేశారు.

# డబ్బు ప్రభావంతో మహారాష్ట్రలో బిజెపి గెలుపు

## ప్రియాంక చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్,నవంబరు 23,ప్రభాతవార్త:** మహారాష్ట్రలో డబ్బు ప్రభావంతో బీజేపీ గెలిచిందని ఇది మోడీ అమిత్‌షా గెలుపు కాదని అదానీ అంబానీ గెలుపని మాజీ ఎంపి హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో వయనాడ్ లో ప్రియాంకా గాంధీ అత్యధిక మెజార్టీ తో గెలిచిన సందర్భంగా ఆమె చిత్రపటానికి వి. హనుమంతరావు క్షీరాభిషేకం చేసి విజయోత్సవం నిర్వహించారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రియాంకా గాంధీ వయనాడ్ ఉపఎన్నికల్లో నాలుగు లక్షల మెజారిటీ తో గెలిచి ఇందిరా గాంధీ మనుమరాలుగా చరిత్ర సృష్టించింది అన్నారు. అక్కా, తమ్ముడు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస పార్టీనుంచి 16మంది ఎమ్మెల్యేలు గెలిచిన ప్పటికి ప్రియాంక విజయంతో యావత్ భారత దేశంలో ప్రియాంక



గాంధీ తిరిగితే కాంగ్రెస్ అధికా రంలోకి వస్తదనే నమ్మకం ప్రజలలో కలిగింది. ప్రజలు కాంగ్రెస్‌ను ప్రియాంకను ఆదరిస్తున్నారు. ప్రియాంక గాంధీ వయానాడ్ లో అత్యధిక, రికార్డ్ స్థాయి మెజారిటీ తో విజయం సాధించడం పట్ల వి.హెచ్ హర్షం వ్యక్తం చేసినారు.మొదటిసారి చట్ట సభలలో అడుగుపెడుతున్న ప్రియాంక గాంధీకి శుభాకాంక్షలు వి.హనుమంతరావు తెలిపారు. ప్రియాంక గాంధీకి మంచి రాజకీయ భవి ష్యత్ ఉన్న నేత అని ఆమె మరిన్ని ఉన్నత పద వులు పొందాలని వి హెచ్ అన్నారు.

మహారాష్ట్ర ఎన్నికల్లో మోడీ అమిత్‌షాలు గెలవలేదని ఆదాని, అంబానీలు వారి డబ్బులు గెలిచాయని అన్నారు.

# నీలోఫర్‌లో పసికందు అపహారణ

**హైదరాబాద్ (గన్‌ఫౌండ్రి),నవంబరు 23ప్రభాతవార్త:** వైద్యంకోసం పసికందుతో నీలోఫర్ ఆసుపత్రి వస్తే ఓగుర్తు తెలియని మహిళ వైద్యం చేయిస్తానని నమ్మించి తీసుకుని ఉడాయించిన సంఘటన శనివారం నాంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధితురాలి కథనం ప్రకారం జహీరాబాద్ ప్రాంతానికి చెందిన హసినా బేగం, గఫార్ దంపతులకు నెల రోజుల క్రితం పసికందుకు జన్మనించారు. పసికందు ఆరోగ్య పరిస్దితి నిలకడగా లేకపోవడంతో అక్కడి వైద్యులు చికిత్సనిమిత్తం నీలోఫర్ తీసుకువెళ్లమని సూచించారు. ఈమేరకు శనివారం బాబును నీలోఫర్‌ఆసుపత్రిలో చూపించేందుకుగాను లైన్‌లో నిల్చుంది. గుర్తుతెలియని మహిళ వారి దగ్గరకు వచ్చి తనకు వైద్యులు పరిచయమని తాను బాబుకు వైద్యసేవలు చేయించుకుని తీసుకుని వస్తానని హాసినాబేగంతోపాటు,తల్లిని నమ్మించింది. ఆ గుర్తు తెలియని మహిళా మాయమాటలు నమ్మి వారు పసికందును ఇచ్చారు.మీరు ఇక్కడనే ఉండండి అని చెప్పి పసికందును తీసుకుని అక్కడ నుంచి వెళ్లిపోయింది.ఎంత సేపటికి ఆ మహిళా రాకపోవడంతో వారు నాంపల్లి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని జరిగిన విషయమై ఫిర్యాదు చేశారు. పోలీసులు కిడ్నాప్‌కు గురైనట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.కాగా బాధితురాలి హాసినా బేగం ఆసుపత్రి సెక్యూర్టీ వైఫల్యం మూలంగానే తమ బాబు అదృశ్యమైనట్లు వాపోయారు.పోలీసులు ఆసుపత్రిలోని సిసి కెమోరాల పుటేజ్‌లతోపాటు బయట పెట్టిన సిసి పుటేజ్‌లను పరిశీలిస్తున్నారు.

24-11pg10.qxd:24-11pg10.qxd 01/01/01 8:19 AM Page 1





## చైనా టూర్‌లో భారత్ జోడీ అదుర్స్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ తర్వాత పాల్గొంటున్న తొలి టోర్నమెంట్‌లో భారత్ స్టార్స్ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ అదరగొడుతోంది. చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-750 బాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఈ జంట దూసుకెళుతోంది. ప్రపంచ మూడో ర్యాంక్ ద్వయం డెన్మార్క్‌కు చెందిన కిమ్ అస్ట్రుప్-అండెర్స్ ర్కారప్ రస్ముసేన్‌తో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జోడీ 21-16, 21-19తో గెలిచింది. 47 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ తొలి గేమ్‌లో స్పష్టమైన అధిప్యం కనపరిచింది. ఒక్కసారి కూడా స్కోరును సమం కానివ్వలేదు. రెండో గేమ్‌లో మాత్రం గట్టిపోటీనే ఎదురైంది. డెన్మార్క్ జంట తీవ్రంగా పోరాడటంతో పలు మార్లు స్కోరు సమమైంది. చివర్లో స్కోరు 19-19 వద్ద సమంగా ఉన్నప్పుడు భారత్ జోడీ వరుసగా 2పాయింట్లు నెగ్గి విజయాన్ని ఖరారు చేసుకుంది.అలాగే పురుషుల సింగిల్స్ విభాగంలో భారతన నవంబర్ వన్ లక్ష్య సేన్‌కు నిరాశ ఎదురైంది ప్రపంచ 3వ ర్యాంకర్ డెన్మార్క్‌కు చెందిన అండెర్స్ అంటోన్సన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 15-21తో ఓడిపోయాడు. 53 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో లక్ష్యసేన్ తొలి గేమ్‌లో మూడుసార్లు ఆధిక్యంలోకి వెళ్లి దానిని వృధా చేసుకున్నాడు. రెండో గేమ్‌లో మాత్రం అంటోన్సన్‌దే పై చేయిగా నిలిచింది.

## ముస్తాక్ ట్రోఫీలో హైదరాబాద్ గెలుపు

### 179 పరుగుల భారీ తేడాతో మేఘాలయ ఓటమి

**ఢిల్లీ:** దేశవాళీ టోర్నీ సయ్యద్ ముస్తాక్ ట్రోఫీలో హైదరాబాద్ జట్టు మేఘాలయను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో భారీగా 179 పరుగుల తేడాతో హైదరాబాద్ జట్టు గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ తిలక్ వర్మ మరో అరుదైన ఘనత సాధించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీతో ప్రత్యర్థి మేఘాలయపై రెచ్చిపోయాడు. ఇటీవలె దక్షిణాఫ్రికా రెండు సెంచరీలు బాదిన అతడు మరో శతకం చేశాడు. దీంతో టీ20ల్లో వరుసగా మూడు సెంచరీలు సాధించిన తొలి బ్యాటర్‌గా తిలక్ రికార్డు సృష్టించాడు. హైదరాబాద్ కెప్టెన్‌గా బరిలోకి దిగిన అతడు ప్రత్యర్థి జట్టు మేఘాలయపై 67 బంతుల్లోనే 14 ఫోర్లు, 10 సిక్స్‌లతో 151 పరుగులు సాధించాడు.

ఈ ట్రోఫీలో అత్యధిక వ్యక్తిగత స్కోరర్ శ్రేయస్ అయ్యర్ 147 పరుగులను తిలక్ అధిగమించాడు. టీ20 ల్లో 150+ స్కోరు చేసిన తొలి భారత్ బ్యాటర్‌గాను నిలిచాడు. తిలక్ వర్మ రాణించడంతో హైదరాబాద్ జట్టు 4 వికెట్లు నష్టానికి 248 పరుగులు చేసింది. మరో ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ 55 పరుగులతో హాఫ్ సెంచరీ సాధించాడు. రాహుల్ బుద్ధి 30 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. అనంతరం లక్ష్య ఛేదనలో మేఘాలయ 69 పరుగులకే కుప్పకూలింది. అనికేత్‌రెడ్డి 4/11, తన్మయ్ త్యాగరాజన్ 3/15 దెబ్బకు కుదేలైంది. దీంతో హైదరాబాద్ 179 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది.









## ఐసిసి టోర్నమెంట్‌కు నో

### పాక్ పర్యటనకు భారత్ వ్యతిరేకత

### ఇతర దేశాల్లో ఆటకై గతంలోనూ పలు టీమ్స్ నిరాకరణ

**ఢిల్లీ:** పాకిస్థాన్‌లో నిర్వహించే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్ పాల్గొనే విషయమై ప్రపంచ దేశాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. అయితే పాక్‌లో పర్యటించేందుకు భారత్ ఇప్పటికే నో చెప్పింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిర్వహించే వివిధ టోర్నమెంట్లలో ఆయా దేశాల్లో పర్యటించేందుకు గతంలోనూ పలు క్రికెట్ జట్లు నో చెప్పాయి. ఐసీసీ టోర్నమెంట్ల నిర్వహణ బాధ్యతలు సభ్య దేశాలకు ర్యాండమ్‌గా వస్తాయి. ఇలా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే ఈ ట్రోఫీ కోసం ఇండియన్ క్రికెట్ టీమ్‌ను పంపేందుకు భారత్ ప్రభుత్వం నిరాకరించింది. ఇక వివిధ సందర్భాల్లో ఇలా మరో దేశంలో ఐసీసీ టోర్నమెంట్ ఆడేందుకు గతంలో కూడా చాలా దేశాల జట్లు నిరాకరించాయి. ఐసీసీ వన్డే వరల్డ్ కప్-1996కు భారత్, పాకిస్థాన్, శ్రీలంక ఆతిథ్యమిచ్చాయి. ఇందులో నాలుగు గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లకు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. ఆస్ట్రేలియా, వెస్టిండీస్, జింబాబ్వే, కెన్యాతో మ్యాచ్‌లు జరగాలి. కానీ టోర్నమెంట్‌కు 14 రోజులు ముందు జనవరి 31న కొలంబోలోని సెంట్రల్ బ్యాంక్‌లో బంబు పేలుడు జరిగింది. భద్రతాకారణాల దృష్ట్యా ఆస్ట్రేలియా, వెస్టిండీస్ జట్లు శ్రీలంక వెళ్లేందుకు నిరాకరించాయి. అలాగే తమకు మ్యాచ్ పాయింట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశాయి. అయితే దీన్ని శ్రీలంక బోర్డు వ్యతిరేకించింది. దీనిపై ఓటింగ్ నిర్వహించగా, ఇందులో ఒకసారి ఐసీసీ, మరోసారి శ్రీలంక నిర్ణయా లకు మద్దతులభించింది. చివరకు రద్దయిన ఈ రెండు జట్ల మ్యాచ్‌లకు మొత్తం 4 పాయింట్లు సాధించిన లంక పాకిస్థాన్‌లోని లాహోర్‌లో ఆస్ట్రేలియాను ఓడించి ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. అలాగే ఐసీసీ వరల్డ్ కప్-2003లో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. ఈ సారి టోర్నీకి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, కెన్యా సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చాయి. అయితే అప్పట్లో జింబాబ్వేలో రాజకీయ హింస చెలరేగింది. దీంతో హారారేలో ఆడేందుకు ఇంగ్లాండ్ టీమ్ నిరాకరించింది. మ్యాచ్ క్యానిల్స్ అవ్వడంతో నష్టపోయిన జింబాబ్వేకు పూర్తి పాయింట్లు ఇచ్చారు. దీంతో గ్రూప్ దశలో ఆ జట్లు మొత్తం 14 పాయింట్లు సాధించి సూపర్ సిక్స్‌కు అర్హత సాధించింది. మరో వైపు ఇంగ్లండ్ జట్లు 12 పాయింట్లు మాత్రమే సాధించి టోర్నీ నుండి ఎలిమినేట్ అయింది.

ఇదే టోర్నమెంట్‌లో భద్రతా కారణాలతో న్యూజిలాండ్ కూడా నైరోబిలో కెన్యాతో మ్యాచ్ ఆడేందుకు నో చెప్పింది. దీంతో ఈ మ్యాచ్‌లో కూడా కెన్యాకు పాయింట్లు దక్కాయి. అయినప్పటకీ న్యూజిలాండ్ సూపర్ సిక్స్‌కు అర్హత సాధించింది. ఇక ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2009కు ఇంగ్లండ్ ఆతిథ్యమిచ్చింది. అయితే జింబాబ్వే క్రికెటర్లకు బ్రిటన్ ప్రభుత్వం వీసాలు ఇచ్చేందుకు ఆంక్షలు పెట్టింది. దీంతో ఈ టోర్నీలో ఆడేందుకు జింబాబ్వే నిరాకరించింది.ఫలితంగా ఐర్లాండ్, నెదర్లాండ్స్ తర్వాత మూడవ అసోసియేట్‌దేశంగాఉన్న స్కాట్లాండ్ ఈ టోర్నమెంట్‌కి అర్హత సాధించింది.



## టేబుల్ టెన్నిస్‌లో స్నేహిత్‌కు కాంస్యం

**ఢిల్లీ:** అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యుటీటీ) జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ, స్టార్ ప్లేయర్ సురావజ్జుల స్నేహిత్ కాంస్య పతకంతో మెరిశాడు. మోకాలి గాయం నుండి కోలుకుని మెడల్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. గాయం తరువాత బరిలోకి దిగిన తొలి టోర్నీలోనే అతడు సత్తా చాటాడు. హర్యానాలోని పంచకులతో జరిగిన ఈ టోర్నీ పురుషుల సింగిల్స్ సెమీ ఫైనల్లో స్నేహిత్ 4-11 11-5, 11-7, 8-11, 10-12, 5-12తో పయాన్ జైన్ చేతిలో ఓడి చివరకు కాంస్యం ఖాతాలో వేసుకున్నాడు. తొలి గేమ్‌ను ప్రత్యర్థికి చేజార్చుకున్న స్నేహిత్ వరుసగా రెండు, మూడు గేముల్లో గెలిచి పోటీలోకి వచ్చాడు. అ తర్వాత వరుసగా మూడు గేములు చేజార్చుకుని ఫైనల్‌కు వెళ్లే అవకాశాన్ని కోల్పోయాడు.

## గవాస్కర్ ట్రోఫీలో 218 పరుగుల ఆధిక్యంలో టీమిండియా

**ఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో భారత్ పట్టు బిగిస్తోంది. రెండో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాపై భారత్ 216 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.. తొలి రోజు కెప్టెన్ జస్ప్రిత్ బుమ్రా నిప్పులు చెలరేగడంతో ఆసిస్‌ను ఆలౌట్ ప్రమాదంలో నెట్టిన టీమిండియా రెండో రోజు సంపూర్ణ ఆధిపత్యం చలాయించింది. ఆస్ట్రేలియా బ్యాటర్లు తడబడిన చోట ఓపెనర్లు యశస్వీ జైస్వాల్ 90 పరుగులతో నాటౌట్‌గాను, కేఎల్ రాహుల్ 62 పరుగులతో నాటౌట్‌తో కుమ్మేశారు. ప్రపంచ స్థాయి పేస్ దళాన్ని అలవోకగా ఎదుర్కొన్న ఈ జోడీ అజేయ అర్థ శతకాలతో కంగారూ బౌలర్లను కంగారెత్తించింది. బంతి మరీ బౌన్స్ కాకపోవడంతో నింపాదిగా ఆడుతూ టీమిండియా ఆధిక్యానిన 200 దాటించారు. రెండో రోజు ఆట ముగిసే సరకి భారత్ జట్టు వికెట్ కోల్పోకుండా 172 పరుగులు చేసింది.

దాంతో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమిండియా బోణీ కొట్టే దిశగా సాగుతోంది. ఓవర్ నైట్ స్కోరుతో రెండో రోజు న్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా జస్ప్రిత్ 5/30, హర్షిత్ రానా 3/48ల ధాటికి తొలి సెషన్‌లోనే కుప్పకూలింది. దాంతో టమిండియాకు పరుగుల ఆధిక్యం లభించింది. అయితే ఆస్ట్రేలియా పేసర్లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా ఏ పొరపాటు చేయకుండా ఆడారు. ఓపెనర్ యశస్వీ, రాహుల్ స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు వీళ్లు అదిరే ఆరంభానిచ్చారు. మొదటి రోజులా పిచ్ అనూహ్యంగా బౌన్స్ కాలేదు. దాంతో నఆస్ట్రేలియా పేస్ దళం ఏ మాత్రం ప్రబావం చూపలేకపోయింఇ. కాసేపు ఓపికగా డిఫెన్స్ ఆడిన ఈ ఇద్దరూ ఆ తర్వాత బ్యాట్ ఝుళిపించారు యశస్వీ దూకుడు కనపరిచినా రాహుల్ మాత్రం తొందర పడ లేదు. కంగారూ కెప్టెన్ కమిన్స్ హ్యూహాలను దెబ్బకొడుతూ ఈ ఇద్దరు చకచక సింగిల్స్, డబుల్స్ తీశారు. లియాన్‌ను సైతం సమర్థవంతంగా ఎదుర్కొన్న రాహుల్, యశస్వీల జోడీని విడదీసేందుకు కమిన్స్ ఎన్ని ఎత్తులు వేసిన ఫలించ లేదు. వీరిద్దరూ అర్ద శతకాలు బాదడంతో రెండో రోజు ఆట పూర్తియ్యే సరిగి టీమిండియా 218 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.







## వాణిజ్యం

## అదానీకి తెలిసే జరిగాయని అమెరికా కోర్టులో వాదనలు

**వాషింగ్టన్, నవంబరు 23:** అదానీ లంచాల కుంభకోణంలో తవ్వేకొద్ది కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలో అదానీ కంపెనీలో టోటల్ ఎనర్జీ పెట్టుబడుల వ్యవహారంపై కూడా పెద్ద చర్చ కొనసాగుతోంది. గౌతమ్ అదానీసాగర్ అదానీలు భారత దేశం లోని అతిపెద్ద సోలార్‌పార్క్‌లో కొంతభాగాన్ని ఫ్రాన్స్‌కు చెందిన టోటల్ ఎనర్జీస్‌కు విక్రయించిన సంగతి తెలిసిందే. పెట్టుబడుల్లో భాగంగా అదానీకి చెందిన రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థలో ఫ్రాన్స్ సంస్థ పెట్టుబడులు పెట్టే సమయానికి అదానీకి అమెరికాలో అనుమానాస్పద లంచాల గురించి దర్యాప్తు జరుగుతున్న సంగతి తెలుసని ప్రాసిక్యూటర్లు వెల్లడించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ చూసిన చట్టపరమైన పత్రాల్లో ఉన్నట్లు వెల్లడించింది. సదరు విదేశీసంస్థ ఖవ్డా సోలార్ వాటాను కొనుగోలు చేసినప్పుడు ఆరోపించిన లంచం, మోసం స్కీమ్‌పై యూఎస్ అధికారులు అదానీలను విచారిస్తున్నారని తమకు తెలుసా అనే దానిపై వివరణ కోసం శుక్రవారం చేసిన అభ్యర్థనకు టోటల్ ఎనర్జీస్ వెంటనే స్పందించలేదు. సోలార్ ప్రాజెక్ట్ విజయవంతం కావడానికి 2024 మధ్యకాలంలో భారతీయ అధికారులకు వాగ్దానంచేసి, ఆ తర్వాత అక్రమచెల్లింపులు చేశారని, భారతీయ వ్యాపారవేత్త గౌతమ్‌అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీతో పాటు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌కి చెందిన మాజీ సీఈవో సహా 8మందిపై యుఎస్ ప్రాసిక్యూటర్లు అభియోగాలుమోపారు. సెప్టెంబర్ 2024లో ఖవ్డా సోలార్ పార్క్‌లో 1.15 గిగావాట్ల సోలార్ ఇన్‌స్టాలేషన్‌లలో 50 వాటా కోసం అదానీ గ్రీన్ ఎనర్జీతో జాయింట్ వెంచర్‌లో టోటల్ ఎనర్జీస్ 444మిలియన్ డాలర్లు చెల్లించింది. వాస్తవానికి ఇది లంచం ఆరోపణలకు కేంద్రంగాఉన్న ప్రాజెక్ట్.అయితే ప్రస్తుతం కొనసాగుతున్న క్రిమినల్‌కేసులో ఫ్రెంచ్ ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీ పేరులేదు. అయితే ఈ మొత్తం వ్యవహారంపై అదానీ గ్రూప్ ఆరోపణలను పూర్తి నిరాధారమైనవిగా పేర్కొంది. నేరారోపణల ప్రకారం ఎఫ్‌బిఐ ప్రత్యేక ఏజెంట్లు అదానీ గ్రీన్ ఎనర్జీ ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ సాగర్‌అదానీకి సెర్చ్‌వారెంట్, గ్రాండ్ జ్యూరీ సబ్ పోనాతో మార్చి 2023లో సేవలందించారు.



## సిల్వర్ ఇటిఎఫ్‌లకు డిమాండ్

**కోల్‌కతా, నవంబరు 23:** ఇటీవల కొత్తగా ఈటీఎస్‌ల పెట్టుబడులు ఆకట్టుకుంటున్నాయి. దీంతో యేడాది కాలంగా ఇటిఎఫ్ నిర్వహణలోని ఆస్తులు (ఏయూఎం) విలువ నాలుగు రెట్లు ఎగిసింది. వెరసి గత నెల వెండి ఇటిఎఫ్‌ల ఏయూఎం రూ. 12,331 కోట్లను తాకింది. 2023 అక్టోబర్‌లో ఈ విలువ కేవలం రూ.2,845 కోట్లుగా నమోదైంది. ఇన్వెస్టర్లు సిల్వర్‌ను దేశీయంగా పెరుగుదలతో పాటు, రాజకీయ, భౌగోళిక అనిశ్చితులకు హెడ్జింగ్‌గా భావించడం ఇందుకు జతకలిసినట్లు రేటింగ్ సంస్థ పేర్కొంది. ఈ వివరాల ప్రకారం, సిల్వర్ ఇటిఎఫ్‌లకు 2022లో తెరతీశారు. వీటి అందుబాబు, పారదర్శకతల కారణంగా రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి వీటికి డిమాండ్ పెరుగుతోంది. దీంతో సిల్వర్ ఇటిఎఫ్ ఫోలియోల సంఖ్య 215 శాతం జంప్ చేసి 4:47 లక్షలకు చేరింది. 2023 అక్టోబర్‌లో ఇది 1.42 లక్షలు మాత్రమే. ఈ కాలంలో నికర పెట్టుబడులు 24శాతం ఎగశాయి. రూ.643 కోట్లను చేరాయి. మరోపక్క మార్కెట్లో 2023 ఏప్రిల్‌లో 8 వెండి ఇటిఎఫ్‌లు నమోదుకాగా, 2024 ఆగస్టు 12కు పెరిగిన ఇక్రా అనలిటిక్స్ మార్కెట్ డేటా హెడ్, సీనియర్ వీపీ అశ్వినీ కుమార్ వెల్లడించారు. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, రాజకీయ, భౌగోళిక అనిశ్చితులు కొనసాగుతుండడంతో సిల్వర్ ఇటిఎఫ్‌లకు డిమాండ్ కొనసాగుతున్నట్లు కుమార్ అంచనావేశారు. సులభంగా స్టోర్ చేయగలగడం, తగినంత లిక్విడిటీ, చౌక వ్యయాలు వంటి అంశాలు సిల్వర్ ఇటిఎఫ్‌లకు ఆకర్షణను పెంచుతున్నాయి. ఫిజికల్ కొనుగోళ్లకు జీఎస్టీ వర్తించే సంగతి తెలిసిందే. స్టాక్ ఎక్స్‌చేంజీలలో లిస్ట్ కావడంతో పెట్టుబడులకు లిక్విడిటీ కూడా ఉంటుంది. యూనిట్ల రూపంలో సులభంగా లావాదేవీలు చేపట్టవచ్చని కుమార్ తెలియజేశారు. ఇతరత్రా పెట్టుబడులు ఉత్తమ రిటర్నులను కూడా అందజేస్తాయి. నెలరోజుల్లో 7.6శాతం, 3నెలల్లో 16 శాతం, 6 నెలలు పరిగణిస్తే 20.25 శాతం సగటున రాబడినిచ్చాయి. ఏడాది కాలాన్ని తీసుకుంటే 32.5 శాతం రిటర్నులు అందించాయి. ఇదేకాలంలో గోల్డ్‌ఇటిఎఫ్ రాబడులతో తరచుగా ఇవి అధికం కావడం విశేషం.



## స్టాక్ మార్కెట్‌పై మహారాష్ట్ర ఎన్నికల ప్రభావం..

**ముంబై, నవంబరు 23:** మహా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపిస్తాయా లేదా, చూపిస్తే వచ్చే సోమవారం స్టాక్‌మార్కెట్ తీరు ఎలా ఉంటుంది. గతంలో ఎలా ఉందనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. స్టాక్ మార్కెట్‌పై మహారాష్ట్ర ఎన్నికల ప్రభావం తగ్గుతుందా, పెరగనుందా.. ఈ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్‌లో చాలా సర్వేలు బీజేపీ నేతృత్వంలోని కూటమి గెలుస్తుందని చెప్పాయి. ఈ క్రమంలో వెలువడిన ఫలితాలలో బీజేపీకూటమి మెజారిటీ 145 స్థానాల కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఆధిక్యంలో ఉంది. అయితే ఈ ఎన్నికల ఫలితాల ప్రభావం వచ్చే సోమవారం స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపుతుందా.. చూపితే ఎలా ఉంటుందనే వివరాలను ఇక్కడ తెలుసుకుందాం. దీనికి ముందు పలు ఎగ్జిట్ పోల్స్‌లో సర్వేలు బీజేపీ కూటమి గెలుస్తుందని చెప్పడంతో శుక్రవారం స్టాక్‌మార్కెట్లు పుంజు కున్నాయి. స్టాక్ మార్కెట్లు 7వారాల క్షీణత తర్వాత అద్భుతమైన పునరాగమనం చేశాయి. దీనికి ముందు అదానీ లంచం కేసు కూడా స్టాక్‌మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ నేతృత్వంలోని మహాకూటమి విజయం సాధిస్తే స్టాక్‌మార్కెట్లు ఇంకా పుంజుకుంటాయని పలువురు నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేశారు. కానీ మరికొంతమంది మాత్రం తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీలో హంగ్ ఏర్పడే అవకాశం ఉంటే స్టాక్ మార్కెట్లు ఒడిదొడుకులకు లోను కావచ్చని నిపుణులు చెబుతున్నారు. బీజేపీ విజయం మార్కెట్ సెంటిమెంట్‌ను మెరుగుపరుస్తుందని అంటున్నారు. మరి కొంత మంది మాత్రం స్టాక్ మార్కెట్ ప్రభావాన్ని అతిగా అంచనా వేయవద్దని హెచ్చరిస్తున్నారు. అయితే గతంలో ఎన్నికల సమయంలో స్టాక్ మార్కెట్లు ఎలా ప్రభావితం అయ్యాయనే విశేషాలను కూడా ఇప్పుడు చుద్దాం. గతంలో స్టాక్ మార్కెట్ తీరు మహారాష్ట్ర ఎన్నికల సమయంలో స్టాక్ మార్కెట్ పనితీరు గతంలో ఎలా ఉందంటే, 2004 -2009 సమయంలో నిఫ్టీ 165.43 స్థాయికి చేరుకుంది. (2009 -2014)లో 53, (2014-2019)లో 45.31, (2019 -2024)లో 119.85 పెరిగింది. ఇదే సమయంలో సెన్సెక్స్ 197.04, 59.75, 45.44, 93.62 వృద్ధి చెందింది. ఇది ఆర్థిక వృద్ధి, సంక్షోభాల నుంచి కోలుకోవడం, కోవిడ్19 వంటి సవాళ్ల సమయంలో హెచ్చుతగ్గులకు లోనైంది.



## వచ్చే యేడాది నుంచే టెలికం కొత్త రూల్స్

**న్యూఢిల్లీ, నవంబరు 23:** ప్రభుత్వం టెలికాం నిబంధనలను ఎప్పటికప్పుడు మారుస్తుంది. టెలికాం చట్టంలో కొన్ని కొత్త నిబంధనలు చోటు చేసుకున్నాయి. రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, బీఎస్ఎన్ఎల్ సహా దేశంలోని అన్ని టెలికాం సర్వీస్ ప్రొవైడర్లను ప్రభావితం చేసే ఒక ప్రధాన నియమమార్పు జనవరి 1, 2025 నుండి అమలులోకి రాబోతోంది. రైట్‌ఆఫ్ వే పర్మిట్ రూల్ జనవరి1 నుంచి అమలులోకి వస్తుంది. అన్ని రాష్ట్రాలు దీనిని అనుసరించాలని ఆదేశించింది. ఆప్టికల్ ఫైబర్ లైన్లు, టెలికాం టవర్ల సంస్థాపనను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డాట్) సెక్రటరీ నీరజ్ మిట్టల్ ఒక లేఖలో, రో పాలసీలలో రాబోయే మార్పుల గురించి సంబంధిత అధికారులకు తెలియ జేయాలని రాష్ట్రాలను కోరారు. కొత్తఆర్‌ఒడబ్ల్యూ నియమాలు దేశంలో టెలికాం మౌలిక సదుపాయాల నిర్మాణాన్ని పెంచుతాయని, భారతదేశం అంతటా 5జి టెక్నాలజీని వేగంగా రోల్ అవుట్ చేయడానికి కూడా దోహద పడుతుందని మిట్టల్ చెప్పారు. నవంబర్ 30లోగా సమాధానం ఇవ్వాలి. ఇది ఆప్టికల్ ఫైబర్, టెలికాం టవర్లను ఏర్పాటు చేయడంలో వేగవంతం చేయనుంది. టెలికాం ఆపరేటర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్లు కూడా దీని నుండి చాలా సహాయం పొందబోతున్నారు. ఈ విషయమై అన్ని రాష్ట్రాల కార్యదర్శులకు డీఓటీ సెక్రటరీ నీరజ్ మిట్టల్ లేఖ రాశారు. నవంబరు 30 లోగా ప్రతి ఒక్కరూ భరోసా కల్పించాలని. జనవరి 1 నుంచి రో పోర్టల్ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయని తెలిపారు.కొత్త రూల్ జనవరి 2025 నుండి అమలులోకి రావాలని, ప్రస్తుతం ఉన్న రో రూల్ ఇక్కడితో ఆగాలని లేఖలో పేర్కొన్నారు. అంటే ఇప్పుడు కొత్త రూల్ అమల్లోకి రానుంది. కొత్త రూల్ వచ్చిన తర్వాత, రాష్ట్రాలకు మరింత అధికారం ఇవ్వనుంది. తద్వారా ఈ విషయంపై అధికారానికి స్పష్టత ఇవ్వవచ్చు. రో రూల్ అంటే ఏమిటి? ఆర్‌ఒడబ్ల్యూ నియమం అనేది ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తిపై మొబైల్ టవర్లు, ఇతర టెలికాం స్థాపన కోసం ప్రమాణాలను తప్పనిసరి చేసే సూచనల సమితి. ప్రజా భద్రత, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తుంది. అందుకే ఈ నియమాన్ని ఆస్తి యజమానులు, టెలికాం ప్రొవైడర్లు ఇద్దరూ తప్పనిసరిగా అనుసరించాలి. ప్రాపర్టీ యజమానులు, టెలికాం ప్రొవైడర్లు రో నియమాలను మాత్రమే అనుసరిస్తారు. ఎందుకంటే దీని కింద ప్రజల భద్రత, పారదర్శకతకు చాలా ప్రాముఖ్యతఇస్తుంది. జనవరి1, 2025 నుండి కొత్త నియమం రాబోతోంది.



**వాషింగ్టన్, నవంబరు 23:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయంలో ఎలాన్ మస్క్ (ఎలోన్ మస్క్) కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఈ కారణంగానే ఆయన సంపద కూడా భారీగా పెరుగుతోంది. తాజాగా 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో కనిపిస్తున్నాయి. ఎన్నికల రోజు నుంచి టెస్లా స్టాక్ 40 శాతం పెరగ్గా, శుక్రవారం ఒక్కరోజే 3.8 శాతం పెరిగింది. దీనితో మస్క్ సంపద

## ప్రపంచ కుబేరుడిగా 'మస్క్'

320 బిలియన్ డాలర్ల మార్కును దాటేశారు. ప్రస్తుతం ఆయన 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో ప్రపంచ కుబేరుడిగా చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌తో సన్నిహిత సంబంధాల కారణంగానే మస్క్ సంపద భారీగా పెరిగినట్లు నిపుణులు వెల్లడిస్తున్నారు. అదేక్రమంలో ట్రంప్ తన కార్యవర్గంలో మసక్కు కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఇది కూడా ఓ కారణంగా చూస్తున్నారు. ఇక, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు మస్క్ మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనతో కలిసి ప్రచారం చేయడంతో పాటు పెద్ద మొత్తంలో విరాళాలు కూడా ఉన్నాయి. ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించాక మసక్కు ఆయన కార్యవర్గంలో కీలక బాధ్యతలు అప్పగించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డోజ్) సంయుక్త సారథులుగా మస్క్, వివేక్ రామస్వామిలను నియమించారు.



**వాషింగ్టన్, నవంబరు 23:** అమెరికలో ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం విదితమే. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత క్రిప్టో కరెన్సీ బిట్ కాయిన్ విలువ క్రమక్రమంగా పెరుగుతోంది. ఫస్ట్ టైం 99వేల డాలర్లు దాటి రికార్డు సృష్టించింది. త్వరలోనే బిట్‌కాయిన్ విలువ లక్ష డాలర్లకు చేరుకునే అవకాశాలున్నాయని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. కాగా క్రిప్టో కరెన్సీల విషయంలో

## బిట్‌కాయిన్ ఆల్‌టైమ్ రికార్డు

ట్రంప్ వైఖరి పాజిటివ్‌గా ఉండొచ్చనే అంచనాలే ఈ కాయిన్ వాల్యూ పెరగడానికి కారణమని విశ్లేషిస్తున్నారు. గత రెండు వారాల్లో బిట్ కాయిన్ విలువ 40శాతం పెరిగింది. 2022లో 17వేల డాలర్లుగా ఉన్న క్రిప్టో కరెన్సీ వాల్యూ ఆ తర్వాత రెండేళ్లలో లక్ష డాలర్ల రికార్డుకు చేరువవ్వడం విశేషం. మరోవైపు మును పెన్నడూ లేని విధంగా బిట్‌కాయిన్ వాల్యూ పెరగడంతో సెంట్రల్ బ్యాంకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. క్రిప్టో కరెన్సీ విలువ ఇలానే పెరిగితే పలు దేశాల ఆర్థిక వ్యవస్థలు దెబ్బతినే ప్రమాదముందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14